

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 246 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, డిసెంబర్, 8 , 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## విచ్చలవిడిగా ఏరులై పారుతున్న..

# కల్తీ కల్లు...?



2 లో..

- ఎక్సైజ్ శాఖ అటువైపు ఊసే లేదు..? - విచ్చలవిడిగా కల్తీతో కుటుంబాల్లో కల్లోలం..! - పేద మధ్యతరగతి వాళ్ళు టార్గెట్ చేస్తున్న వైనం..? - యువత వ్యసనానికి అలవాటు..?



## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు.. కేసీఆర్‌ను ఆహ్వానించిన పొన్నం

హైదరాబాద్,డిసెంబర్,7, తెలంగాణ పత్రిక : తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో కలిశారు. ఎల్లుండి సచివాలయం ప్రాంగణంలో జరగనున్న తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించారు. తన ఫాంహౌస్‌కు వచ్చిన మంత్రిని కేసీఆర్ మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకి కూడా మంత్రి ఆహ్వానం అందించనున్నారు. సచివాలయంలో ఈ నెల 9న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనుంది. ఈ విగ్రహావిష్కరణకు మాజీ సీఎం కేసీఆర్ ను, కేంద్రమంత్రులను ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇదివరకే చెప్పారు.మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వంశీధర్ రావు తదితరులు సాదర స్వాగతం పలికారు.

# తెలంగాణను అగ్రభాగాన నిలుపుతా



- పోరాటమే ఊపిరిగా ముందుకు సాగుతా
- ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ ఆసక్తికర పోస్ట్

హైదరాబాద్,డిసెంబర్,7, తెలంగాణ పత్రిక : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయాక,కాంగ్రెస్ గెలవడం.. ఆపై రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించడం ఏడాది పూర్తి చేసుకుంది. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. ఈ సందర్భంగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి నవంబర్ 14వ తేదీ నుంచి మొదలు సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9వ తేదీ వరకు.. ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఈ ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా జరుపుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'పోరాటాలను, ఉద్యమాలను, త్యాగాలను.. ఆత్మబలిదానాలను, ఆకాంక్షలను, ఆశయాలను... అన్నింటినీ కలిపి వీలునామాగా రాసి... డిసెంబర్ 7, 2023 నాడు.. తెలంగాణ నా చేతుల్లో పెట్టింది. తెలంగాణ వారసత్వాన్ని సగర్వంగా... సమున్నతం గా ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను అప్పగించింది. ఆక్షణం నుంచి... జన సేవకుడిగా... ప్రజా సంక్షేమ శ్రామికుడిగా... మదిలో, విధిలో, నిర్ణయాల జడిలో... సకల జనహితమే పరమావధిగా... జాతి ఆత్మగౌరవమే ప్రాధాన్యతగా... సహచరుల సహకారంతో... జనహితుల ప్రోత్సాహంతో... విమర్శలను సహిస్తూ... విద్వేషాలను ఎదురిస్తూ... స్వేచ్ఛకు రెక్కలు తొడిగి... ప్రజాస్వామ్యానికి రెడ్ కార్పెట్ పరిచి... అవనిపై అగ్ర భాగాన ? తెలంగాణను నిలిపేందుకు... గొప్ప లక్ష్యాల వైపు నడుస్తూ...నాలుగు కోట్ల ఆశయాలను నడిపిస్తూ... నిరంతరం జ్వలించే.. ఈ మట్టి చైతన్యమే స్ఫూర్తిగా... విరామం ఎరుగక... విశ్రాంతి కోరక...ముందుకు సాగిపోతున్నాను. ఏడాది ప్రజాపాలనలో ఎంతో సంతృప్తి... సమస్త ప్రజల ఆకాంక్షలు సంపూర్ణంగా నెరవేర్చడమే నా సంప్రాప్తి' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు

## తెలంగాణలో మరోసారి భూకంపం..





హైదరాబాద్,డిసెంబర్,7, తెలంగాణ పత్రిక : తెలంగాణలో మరోసారి భూకంపం వచ్చింది. నేడు మధ్యాహ్నం 12.15 నిమిషాలకు మహబూబ్‌నగర్ జిల్లా కౌకుంట్ల మండల పరిధిలోని దాసరిపల్లి కేంద్రంగా పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించినట్లు అధికారులు తెలిపారు. భూమి లోపల సుమారు 10 కిలో మీటర్ల లో తున భూకంపం వచ్చినట్లుగా అధికారులు వెల్లడించారు. రిక్టార్ స్కేలుపై భూకంప తీవ్రత 3.0గా నమోదైనట్టు తెలిపారు. ఒక్కసారిగా భూప్రకం పనలతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లలో నుంచి వెంటనే బయటకు పరుగులు తీశారు. ఏం జరుగుతుందో తెలియక జనాలు ఆందోళన చెందారు. అయితే, సరిగ్గా మూడు రోజుల క్రితం డిసెంబర్ 04న రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భూకంపం సంభవిం చిన విషయం తెలిసిందే.

## పనిలేక ప్రజల్ని రెచ్చగొడుతున్న ప్రతిపక్షాలు..

### పేదవారికి విద్యా, వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### వరంగల్ కమ్యూనిటీహాల్ ప్రారంభోత్సవంలో మంత్రిశ్రీధర్ బాబు



హనుమకొండ,డిసెంబర్,,తెలంగాణ పత్రిక : పని పాట లేని ప్రతిపక్షాలు అక్కడక్కడా ప్రజల్ని రెచ్చగొడుతున్నాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ఆరోపించారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని సదుపాయా లు కల్పిస్తున్నామని, అయితే నూటికి ఒక్కరికి మిస్ అయితే దానిని రాద్ధాంతం చేస్తున్నారని, తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ప్రజల్ని తప్పుద్రోవ పట్టిస్తూన్నాయని ఆరోపించారు. శనివారం వరంగల్ నగరంలో రూ.50లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజాపాలన ఏర్పడి సరిగ్గా ఏడాది పూర్తైన సందర్భంగా ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మం జూరు చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గం 3500 చొప్పున ఇళ్ళు మంజూరు చేశామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలులోకి తెచ్చామన్నారు.

### తెలంగాణ మలిదశ ఉద్యమంలో

# నల్లగొండ జిల్లా పాత్ర కీలకం



### మా అడ్డాకు వచ్చి అడ్డగోలుగా మాట్లాడొద్దు
### నడ్డాను హెచ్చరించిన సీయం రేవంత్ హెచ్చరిక

హైదరాబాద్,డిసెంబర్,7, తెలంగాణ పత్రిక : తెలంగాణ మలిదశ ఉద్యమంలో నల్లగొండ జిల్లా పాత్ర మరువలేనిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. గంధంవారిగూడెంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించారు. ఉద్యమ సమయంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతాచారిది నల్లగొండ జిల్లానే అని అన్నారు. నల్లగొండ జిల్లాలో అడుగుపె ట్టినప్పుడల్లా సాయుధ రైతాంగ పోరాటం గుర్తొస్తుం దని తెలిపారు. నల్లగొండకు కృష్ణా జలాలు వస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారు. కానీ పాలించిన పదేళ్లు నల్లగొండ జిల్లాను బీఆర్ఎస్ నేతలు నిర్లక్ష్యం చేశారని అన్నారు. గతంలో ప్రారం భించిన ప్రాజెక్టులన్నీ కేసీఆర్) హయాంలో నిలిచి పోయాయని తెలిపారు. ఉమ్మడి పాలనలో కంటే.. కేసీఆర్ పాలనలోనే నల్లగొండకు అధిక నష్టం జరిగిందని గుర్తుచేశారు. తాను హామీ ఇస్తున్నా.. నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులు అన్నీ పూర్తి చేసేందుకు ఎంతైనా ఖర్చు చేస్తా అని భరోసా ఇచ్చారు. గతంలో వరి పంట వేస్తే ఉరి వేసుకున్నట్లే అని కే సీఆర్ అన్నారు. కానీ తాము వరి పంటకు బోనస్ ఇచ్చి మరీ కొనుగోలు చేస్తున్నామని అన్నారు. తాము ఓడిపోయినా కూడా ఏనాడూ ఇంట్లో కూర్చోలే దని.. సంవత్సర కాలంగా కేసీఆర్ ఇంట్లో కూర్చోవడం కరెక్ట్ కాదని అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం ఖాళీగా ఉండటం మంచిది కాదని తెలిపారు.

## ఢిల్లీలో పట్టపగలు దారుణం..





### మార్నింగ్ వాక్ వెళ్లిన వ్యాపారిపై కాల్పులు, హత్య

న్యూఢిల్లీ,డిసెంబర్ 07: ఢిల్లీ లోని షహదారా ప్రాంతంలో శనివారం ఉదయం బుల్లెట్ల కాల్పులు చోటుచేసుకున్నాయి. షాహదారా విశ్వాస్ నగర్‌లో మార్నింగ్ వాక్‌కు వెళ్లిన ఓ 52 ఏళ్ల వ్యాపారిని బైక్‌పై వెళ్తున్న దుండగులు కాల్చిచంపారు. దాదాపు 9 రౌండ్ల బుల్లెట్లు పేల్చారు. ఆ క్రమంలో అప్రమత్తమైన పలు వురు ఆ వ్యక్తిని వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే అతను చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## సిరియాలో పెట్రేగిపోతున్న తిరుగుబాటుదారులు



న్యూఢిల్లీ,డిసెంబర్ 07: ప్రతిపక్ష తిరుగుబాటుదారులు శనివారం సిరియాలోని దారాపైని యంత్రణ సాధించారు. సిరియా అధ్యక్షుడు బషర్ అల్-అస్సాద్ కు వ్యతిరేకంగా పురోగతిని సాధించారు. ముఖ్యమైన కేంద్రాలు తిరుగుబాటుదారుల వశమైపోతుండడంతో అస్సాద్ ప్రభుత్వం ఈ సా యాన్ని కోరింది. కాగా వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం కొంత మంది అరబ్ అధికారులుకొన్ని రోజులలోనే మిలిటెంట్ ల చేతికి చిక్కిన నాలుగో నగరం దారా. దీంతో బషర్ అల్-అస్సాద్ కు వ్యతిరేకంగా ముప్పు పెరిగింది. తాజా దాడుల్లో 200 మందికిపైగా చనిపోయారు, 280000 మంది నిరాశ్రయులయ్యారు. సిరియా ప్రతిపక్ష తిరుగుబాటుదారులు రాజధాని డామస్కస్ కు చేరువవుతూ వస్తున్నారు.

# కేబినెట్ విస్తరణ టగ్ అఫ్ వార్..

## కీలక శాఖలపై 'మహాయుతి' కసరత్తు



ముంబయి,డిసెంబర్ 07: మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అందరి దృష్టి కేబినెట్ విస్తరణపై పడింది. అయితే డజన్‌కు కీలక శాఖల కేటాయింపు మహాయుతి కూటమికి టగ్ అఫ్ వార్‌గా మారింది. మహారాష్ట్ర అసెంబ్లీ శీతాకాల సమావేశాలలోగా కేబినెట్ కూర్పు పూర్తి చేయాలని కూటమి నాయకత్వం భావిస్తోంది. మహాయుతి కూటమి ముఖ్య నేతలు ఈ వారం చివరిలోగా కేబినెట్ విస్తరణపై ఓనిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది.అసెంబ్లీ సెషన్ డిసెంబర్ 16 నంచి 21 వరకు కొనసాగనుం ది. ఈ లోగా కొత్త మంత్రి వర్గం కొలువుదీరేలా సీఎం ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలు షిండే, పవార్‌లు కసరత్తు చేస్తున్నారు. డిసెంబర్ 11 లేదా 12న కేబినెట్ విస్తరణ చేపట్టాలని కూటమి భావిస్తున్నట్లు తెలిసింది. సీఎం పదవి కేవలం టెక్నికల్ ఒప్పందం మాత్రమే. ముగ్గురం కలిసే నిర్ణయాలు తీసుకుంటామని ప్రమాణ స్వీకారం సందర్భంగా ఫడ్నవీస్ వ్యాఖ్యనించారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో కేబినెట్ విస్తరణపై ఫోకస్ చేసినట్లు ఆయన తెలిపారు.

## మావోయిస్టులకు మరో షాక్..!

### భారీగా డంప్ స్వాధీనం చేసుకున్న జవాన్లు



నారాయణపూర్, డిసెంబర్ 07: మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఛత్తీస్‌గడ్ రాష్ట్రం నారాయణపూర్‌లో తాజాగా జవాన్లు కూంబింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా మావోయిస్టుల భారీ డంపును జవాన్లు గుర్తించారు. సోన్‌పూర్-కోహ్కమెటా అటవీ ప్రాంతంలో మావోయిస్టుల డంప్‌ను జవాన్లు స్వాధీనం చేసుకున్నారు. అందులో వంట గ్యాస్ సిలిండర్‌లు, వంట సరుకులు, సబ్బులు, వెల్డింగ్ గ్యాస్ సిలిండర్‌లు, ఫోల్డబుల్ చైర్, వెపన్ మేకింగ్ మెషిన్, ఇతర సామాగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు శనివారం అధికారులు ఫోటోలు విడుదల చేశారు.

# విచ్చలవిడిగా ఏరులై పారుతున్న కల్తీ కల్లు...?

**- జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో తతంగం..? - పట్టించుకోని ఎక్సైజ్ శాఖ..? - తనిఖీల పేరుతో కాలయాపన..? - కల్తీ బాబులకు మూడు పువ్వులు ఆరు కాయలు**



మొదటి పేజీ తరువాయి

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07 కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఉగ్రవాయి మైసమ్మ పరిధిలో నీ కల్లు దుకాణంలో విచ్చలవిడిగా కల్తీ కల్లు, ఏరులై పారుతుంది. పట్టించుకునే నాధులే లేక కల్తీ మందు బాబులకు మూడు పువ్వులు ఆరు కాయలు గా చలామనవుతున్నారు. వీరికి రాజకీయ అండదండలు ఉన్నాయా లేక అధికారుల అండదండలతో రోజురోజుకు పేట్రేగిపోతున్న వైనం**

**కల్తీ కల్లు ఇలా తయారు..?**

వాస్తవంగా ఈ పరిధిలో ఉన్న దుకాణాలలో గీత కార్మికులు నికార్సేన కళ్ళు ప్రతిరోజు 30 నుండి 40 లీటర్లు మాత్రమే అని సమాచారం. అయితే తదుపరి కల్తీ బాబులు ఈ యొక్క సహజమైన కళ్ళు లో అన్ఫజోలం, డైజీ ఫామ్,యూరియా, నిద్ర మాత్రలకు వాడే రెస్టిల్ 0-5, 0-10,ఈస్ట్, పేస్ట్ డబ్బాలు లాంటి వ్యర్థ పదార్థాలతో ఏర్పాటు చేసిన ద్రవపదార్థాన్ని కల్లుగా మార్చి రోజుకు ఈ యొక్క పరిధిలో ఉన్న దుకాణాలలో సుమారు 3 లీటర్ల నుండి 5వేల లీటర్ల వరకు కల్తీకలు తయారుచేసి అమ్ముతున్న వైనం?

**ప్రభుత్వ ఆదాయానికి గండి**

ఈపరిధిలో ఎక్సైజ్ శాఖ హుసే లేక మందు బాబులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా రోజురోజుకు పేట్రేగిపోదు కల్తీ మయంగా మభ్యపెట్టిప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ,యువతను చెడు దారి పట్టిస్తూ, ప్రజలకు నాణ్యమైన కళ్ళు అమ్మ లేక, ముస్తేదారులు వారికి నచ్చిన వారిని పెట్టుకొని ఇష్టం వచ్చినట్టు దుకాణాలను నడిపిస్తూ ప్రభుత్వానికి సంబంధం లేని విధంగా, ఎక్సైజ్ శాఖకళ్ళు కప్పి, ప్రజల ప్రాణాలతో చలాట మాట్లాడుతున్న వైనం.

**రోడ్డుకు ఇరువైపులా..!**

కల్తీ విచ్చలవిడిగా రాష్ట్ర రహదారి కామారెడ్డి నుండి కరీంనగర్ జిల్లా రెండుజిల్లాలను కలిపే రోడ్డు రహదారిపై విచ్చలవిడిగా ఏరులై పారుతు ంది. జిల్లా కేంద్రానికి కూతవీడు దూరంలో ఈ తతంగం జరుగుతున్న పట్టించుకున్న వైనం లేకపోలేదు. ఎక్సైజ్ శాఖ అటువైపు ఊసే లేదు,

**రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలలో కల్లోలం..?**

కల్తీ కళ్ళుసేవించి డ్రైవింగ్ చేస్తూ రాష్ట్ర రోడ్డుపై అనేక రోడ్డు యాక్సిడెంట్లు జరుగుతున్న సందర్భాలు అనేకం అయినా ఈ యొక్క కల్తీకి అడ్డుకట్ట వేయలేని వైనం, ఇలా కల్తీకల్లు సేవించి వాహనాలు నడిపి ఇటు మందుబాబులు అటు రోడ్డుపై ప్రయాణించే ప్రజలు చాలా సందర్భాలలో రోడ్డు ప్రమాదాలకు గురైన సందర్భాలు లేకపోలేదు..?

**ఎక్సైజ్ శాఖ ఏం చేస్తోంది..?**

కాలయాపన చేస్తున్న ఎక్సైజ్ శాఖ ఆ దుకాణాలపై అతి ప్రేమ ఎందుకు, మిగతా షాపులపై సవతి ప్రేమ చూపిస్తూ, ఆ యొక్క గ్రామాల పరిధిలో ఉన్న ముస్తేదారులతో కుమ్మక్కయ్యారా..? అని అనుమానాలు ప్రజలను రేకెత్తిస్తున్నాయి. దీనికి సమాధానంగా ఇప్పుడైనా ఎక్కడైనా ఏ షాప్ లో నైనా తనిఖీలు చేసిన సందర్భంగా లేవు? చేసిన నామమాత్రం గానీ తనిఖీల పేరుతో కాలయాపన?

**ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకున్న సందర్భాలు..?**

కల్తీ కల్లు ఏరులై పారుతున్నప్పటికీ జిల్లా కేంద్రానికి కూతవీడు దూరంలో ఉన్న ఎక్సైజ్ శాఖ అధికారులు కానీ ప్రొహిబిషన్ అధికారులు ఎవరు కూడా కన్నెత్తి చూడని వైనం..? సామాన్య మధ్యతరగతి పేద కుటుంబాలు రోడ్డు పాలవుతూ ఆరోగ్యం దెబ్బతిని కుటుంబాలలో, గొడవలకు అనేక కారణాలను రేకిస్తున్న కల్తీకల్లు పై చర్యలు ఎక్కడ? ఇప్పటివరకు ఎక్సైజ్ శాఖ ఆ పరిధిలో ఉన్న దుకాణాలపై కేసులు చేసిన దాఖలాలు లేవు ఎందుకని నికార్సైన కళ్ళు అమ్ముతున్నారని ప్రజలను మభ్యపెడుతున్న ముస్తేదారులు?

**సమయపాలనకు అడ్డు అదుపు లేదు..?**

సమయపాలన విషయానికి వస్తే ఇష్టం వచ్చిన సమయానికి తీయడం వారికినచ్చిన అర్ధరాత్రి సమయంలో కూడా కళ్ళు దుకాణాలు ఏదేచ్ఛగా నడిపిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వానిబంధనలను తుంగలో తొక్కి, ఇష్టానుసారంగా సమయపాలన లేకుండా పట్టించుకున్న దాఖలాలు లేవు...

**యువత పెడదారి పడుతుంది..?**

యుక్త వయసు రాగానే నేటి సమాజంలో యువత వ్యసనాలకు అలవాటు పడి మద్యంపై లేదా కల్లును తోటి మిత్రులతో యువకులు సేవించడం వలన వ్యసనానికి అలవాటు పడి ఇటు చదువులు సరిగ్గా చదవక, విద్య ఉపాధి అవకాశాలకు దూరమంటూ కుటుంబాలలో తల్లిదండ్రులకు భారంగా మారి, రోజురోజుకు చెడిపోతున్న యువత,

**జిల్లా పాలన అధికారి స్పందించే నా..?**

ఇప్పటికైనా యువతని చెడుదారి పట్టనీయకుండా ప్రభుత్వ పాలన అధికారితక్షణమే చర్యలు తీసుకొని కల్తీ దుకాణాలను తనిఖీ చేయించి శాంపిలను సేకరించి తక్షణమే దుకాణాలను సీజ్ చేయవలసిందిగా మేధావి వర్గం భావిస్తోంది.



# రేవంత్ రెడ్డి ఏడాది పాలన..! సుదీర్ఘ ఇన్నింగ్స్‌కు పునాది..!

**- సాదాసీదాగా వచ్చే విజయం ఎప్పటికీ కిక్కివ్వదు..!**
**- కష్టపడి, ఇష్టపడి చేసిన శ్రమతో సాధించిన విజయం రేవంత్ రెడ్డి స్వంతం..!**
**- విజయాన్ని ఆస్వాదిస్తున్నప్పుడు కలిగే ఆనందం, అనుభూతి ఆయన చిరకాల స్వప్నం..!**
**- ఇలాంటి విజయాలను రాజకీయాల్లో అందుకున్న నేత రేవంత్ రెడ్డి..!**

**గజ్వేల్ ప్రతినిధి, డిసెంబర్ 07, (తెలంగాణ పత్రిక):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది పూర్తి అయింది. ఖచ్చితంగా గత ఏడాది డిసెంబర్ ఏడవ తేదీన ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తన లక్ష్యం ముఖ్యమంత్రి కావడమేనని నిర్మోహమాటంగా చెప్పే రేవంత్ రెడ్డి తన లక్ష్యాన్ని గత ఏడాది డిసెంబర్ ఏడో తేదీకి అందుకున్నారు. కానీ అక్కడే ఆయన మరో లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. దానికి తగ్గట్లుగానే పాలన సాగిస్తున్నారు. ఈ ఏడాదిలో ఆయన ఏం చేశారు, ఏం చేయాలనుకున్నారు అన్నది పక్కన పెడితే కొన్ని పాఠాలు మాత్రం ఆయన నేర్చుకున్నారని భావించవచ్చు. జీవితంలో ఎప్పుడు అయితే నేర్చుకోవడం ఆపేస్తారో అప్పుడే ఎదుగుదల ఆగిపోతుంది. కానీ రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో అనుభవం లేకుండా తీసుకున్న నిర్ణయాల వల్ల వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు కొత్త విషయాలను తెలుసుకోవడానికి ఆయన ఏ మాత్రం వెనుకడుగు వేయడం లేదు. నిరంతరం నేర్చుకుంటూ తప్పులు దిద్దుకుంటూ ఆయన పాలన సాగిస్తున్నారు. అదే రేవంత్ రెడ్డిని అసలైన రాజకీయ నేతను, తెలివైన వ్యూహకర్తను ప్రత్యర్థుల ముందు నిలబెడుతోంది.

**-అహమే లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

చపాతీ ఎలా చేయాలో క్లాసులో నేర్పుతారు కానీ నిజంగా ఆ చపాతీని చేయడానికి ప్రాక్టికల్స్ శిక్షణ ఉండాల్సిందే. క్లాస్ రూమ్‌లో నేర్చుకుని నేరుగా వంట గదిలోకి వెళ్లిపోతే చపాతి కాస్త ప్రోగా అవ్వొచ్చు. అందుకే ప్రాక్టికల్స్ శిక్షణ చాలా అవసరం. రాజకీయం ఎలా వచ్చినా, ఎందుకు అలా జరిగినా రేవంత్ రెడ్డి మాత్రం పాలనలో సరైన అనుభవం లేకుండానే నేరుగా ముఖ్యమంత్రి అయ్యారు. తనపై అనేక ఆరోపణలు వచ్చినప్పుడు రేవంత్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానాన్ని ఒకేమాటలో విశదీకరించే ప్రయత్నం చేసేవారు. అదేమిటంటే తాను ఇప్పటి వరకూ ఒక్కటంటే ఒక్క సారి కూడా అధికార పార్టీలో లేనని, అలాంటిది తాను ఎలా అక్రమాలు చేస్తానని ఆయన ప్రశ్నిస్తారు. ఇందులో వంద శాతం నిజం ఉంది. రేవంత్ రెడ్డి ఎప్పుడూ అధికార పార్టీలో లేరు. మొదట ఆయన బీఆర్ఎస్ లో ఉన్నారు. అప్పుడు ఆ పార్టీ అధికారంలోకి రాలేదు. అక్కడ తనను గుర్తించడానికి నిరాకరించే పరిస్థితులు ఉండటంతో సొంతంగా రాజకీయం చేసుకున్నారు. జడ్పీటీసీగా, ఎమ్మెల్సీగా స్వతంత్ర అభ్యర్థిగానే గెలిచారు. అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ లోకి రావాలని బంపర్ ఆఫర్లు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీ అయిన టీడీపీలోనే చేరారు. టీడీపీ నుంచి ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ లో చేరారు. అంటే రేవంత్ రెడ్డి తన రాజకీయ జీవితంలో ప్రజాప్రతినిధిగా ఉన్నారు కానీ, అధికారాన్ని మాత్రం అనుభవించలేదు. అంటే నెగెటివ్ కోణంలో అయితే రేవంత్ రెడ్డికి కనీస పాలానానుభవం లేదు. ఆయన ఎమ్మెల్యే, ఎంపీ అయ్యారు. మంత్రిగా కూడా ఎప్పుడూ బాధ్యతలు నిర్వర్తించలేదు. కానీ నేరుగా ముఖ్యమంత్రి అయిపోయారు. ఆయనకు ఆ సామర్థ్యం రాజకీయంగా ఉంది కాబట్టే ఆ పదవి వచ్చింది. మరి పాలనలో ఆయనకు ఆ సామర్థ్యం ఉందా అన్న అనుమానాలు చాలా మందిలో ఉండేవి. వాటిని రేవంత్ రెడ్డి ఏడాదిలో పటా పంచలు చేశారు. తాను రాజకీయంలోనే కాదు, పాలనలనూ కేసీఆర్ తో సమ ఉజ్జీ అయిన నేతను అని నిరూపించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే కేసీఆర్ లో ఉన్నది. రేవంత్ రెడ్డిలో లేనిది ఒక్కటే అదే అహం. వేరే వాళ్లు చెబితే మేము వినేది ఏమిటి అనే అహం మాత్రం రేవంత్ రెడ్డిలో లేదు. అదే ఆయనను రాను రాను రాటుదేలుస్తుందని భావించవచ్చు.



**-అనుభవం లేకపోవడం సమస్యే కానీ నేర్చుకునే తత్వం**

మూడు రోజుల కిందట ప్రెస్ మీట్ పెట్టిన రేవంత్ రెడ్డి రైతు బంధు పథకాన్ని కొనసాగిస్తున్నామని జనవరిలో రైతు ఖాతాల్లో నగదుజమ చేస్తానని ప్రకటించారు. అంతకు ముందు రైతుబంధు పథకంపై పునరాలోచనలో ఉన్నారు. ఎందుకంటే రెండు లక్షల వరకూ రుణమాఫీ చేశారు. సన్నవడ్లు పండించే రైతులకు ఐదు వందల రూపాయలు బోనస్ ఇస్తున్నారు. దీని వల్ల ఒక్కో రైతుకు పెద్ద ఎత్తున మేలు జరుగుతోంది. అందుకే ఇంకా రైతు బంధు ఎందుకు అనుకున్నారు. కానీ బీఆర్ఎస్ ఆ రైతు బంధు వేదికగానే రాజకీయం చేస్తోంది. ప్రజల్లో పాత పథకాలు ఆగిపోతే అసంతృప్తి ఉంటుందన్న ఫీడ్ బ్యాక్ రావడంతో ఆయన ఆలస్యం చేయలేదు. తన ఇంట్లోనే ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇక్కడే ఆయన భేషజాలకు పోలేదు. ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న నిర్ణయాలు దూకుడుగా ఉంటున్నాయని, ఆయనకు నష్టం చేస్తున్నాయన్న అభిప్రాయాలు వినిపించినప్పుడు తన విచక్షణ మేరకు పునరాలోచించడం చేస్తున్నారు. ఈ పరిణితి రేవంత్ రెడ్డిని రోజు రోజుకు బలోపేతం చేస్తోంది. అధికారం వచ్చిందని ఆయన నియంత స్వామ్యంతో ఉండటం లేదు. అందరికీ స్వేచ్ఛ ఇస్తున్నారు. ఆ స్వేచ్ఛ దుర్వినియోగం చేస్తే వ్యవస్థలు ఎలా పని చేస్తాయో చూపిస్తున్నారు. గతంలో ప్రజాస్వామ్యం లేదు, ఇప్పుడు ఉంది అని అందరూ కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే హీరోలు. వాళ్లే పాలకులు. ఈ సూత్రాన్ని అధికారంలో ఉన్న వారు మర్చిపోతే ఇవాళ కాకపోతే రేపు కిందకు లాగేస్తారు ఓటర్లు. ఈ విషయం రేవంత్ రెడ్డి ఎప్పుడు మనసులో పెట్టుకునే పరిపాలన చేస్తున్నారని ఆయన తీసుకుంటున్న నిర్ణయాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. హైడ్రా విషయంలో ఆయన ఎక్కడా వెనక్కి తగ్గలేదు కానీ వ్యూహాత్మకంగానే కూల్చివేతలు ఆపేశారు. మూసి కూడా అంతే, నిజానికి ఈ రెండు విషయాల్లో రేవంత్ రెడ్డి తాను అనుకున్నట్లుగా అయిపోతుందని అనుకున్నారు. అందుకే దూకుడుగా ముందడుగు వేశారు. అదే పాలనానుభవం లేకపోవడం. కానీ వెంటనే తెలుసుకున్నారు. అక్కడే ఆయన రాజకీయ నాయకుడిగా ఎంతో దూరం ప్రయాణించబోతున్నారని ఎవరికైనా అర్థమవుతుంది.

**- ప్రజలకు ఏది కావాలో అంచనా వేయడంలో సఫలం**

రేవంత్ రెడ్డికి పాలనానుభవం లేదు కానీ ప్రజా సమస్యలను గుర్తించడం, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో మాత్రం కావాల్సినంత ఎక్స్ పీరియన్స్ ఉంది. అంతే కాదు పాలనలో తన మార్క్ అంటే ఏమిటో, ముఖ్యమంత్రిగా తాను చేసిన పనులు చరిత్రలో నిలిచిపోవాలంటే ఏం చేయాలో కూడా క్లారిటీ ఉంది. అందుకే రుణమాఫీతో పాటు ఉచిత బస్సు వంటి పథకాలను ముందూ వెనుకా చూడకుండా అమలు చేశారు. ఏ పథకంలో అయినా వంద శాతం సంతృప్తి అసాధ్యం. రుణమాఫీలో కూడా అంతే. ఎవరికిరాలేదో వాళ్లను ముందు పెట్టి రాజకీయాలు చేస్తాయి విపక్షాలు. కానీ వచ్చినవాళ్లను ముందుపెట్టి అదే రాజకీయం చేయలేదు అధికారపార్టీ. అయితే భేషజాలకు పోకుండా వారికీ రుణమాఫీ చేస్తున్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రజలు కోరుకున్నది వివక్ష లేని తెలంగాణ. గత పదేళ్ల కాలంలో ప్రజలు తీవ్రమైన వివక్ష ఎదుర్కొన్నారని ఉమ్మడి రాష్ట్రం కంటే ఘోరంగా పరిస్థితి మారిందన్న భావనకు వచ్చారు. దానికి ప్రధాన కారణం సీఎం కేసీఆర్ ఓ దొరలా గడీకే పరిమితం కావడం. దాన్ని రేవంత్ రెడ్డి మార్చేశారు. ఈ రోజున ముఖ్యమంత్రిని ఎవరైనా సులభంగా కలవొచ్చు. ఆయన వస్తున్నాడని, జన జీవితాన్ని స్తంభింపచేయరు. ఇలా రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ పాలనలో లోపాలను సరిదిద్దుతూ ఆ మార్పును ప్రజల ముందు ఉంచేలా చూసుకుంటూ పాలన సాగిస్తున్నారు.

**- సీనియర్ల రాజకీయాలతో సమన్వయం**

కాంగ్రెస్ లో ఉండే మరో టాస్క్ పార్టీని ఏకతాటిపై నడిపించుకోవడం. రేవంత్ రెడ్డి దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో లేరు. కేసీఆర్ ను రాజకీయంగా పదవీచ్యుతుడిని చేయడానికి రాజకీయ పునరేకీకరణ కోసం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటికే కాంగ్రెస్ లో ఉన్న నేతల వల్ల అది కాలేదు. కానీ అందరి శక్తి, యుక్తులకు తన బలాన్ని ఉపయోగించి రేవంత్ రెడ్డి ఆ లక్ష్యం సాధించారు. ఇప్పుడు సీనియర్ల ఆశలు కూడా అలాగే ఉంటాయి. అందర్నీ ఏకతాటిపై నడిపించేలా రేవంత్ రెడ్డి తన శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు. రేవంత్ అధికారం చేపట్టిన మొదట్లో అందరూ వైఎస్ మోడల్ అమలు చేసి పార్టీపై పట్టు సాధించుకోవాలని సలహాలిచ్చారు. కానీ ఆయన రేవంత్ మోడల్ అమలు చేస్తున్నారు. తాను ముఖ్యమంత్రిని అయినా, తీసుకోవాల్సిన నిర్ణయాలు తీసుకుంటున్నా. సీనియర్లకు ఏ మాత్రం గౌరవం తగ్గనీయడం లేదు. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్క సహా అందరూ రేవంత్ విషయంలో సాఫ్ట్ గానే ఉంటున్నారు. తమకు చాన్స్ వచ్చినప్పుడు వారు విశ్వరూపం చూపిస్తారేమో కానీ అలాంటి పరిస్థితి తన వైపు నుంచి రాకుండా అందర్నీ గౌరవిస్తున్నారు సిఎం రేవంత్ రెడ్డి. కాంగ్రెస్‌లోఇలా కలుపుకుని వెళ్లడం క్లిష్టమైన విషయం. కానీ దాన్ని రేవంత్ రెడ్డి చాలా తెలివిగా చేసి చూపిస్తున్నారు.

**- సుదీర్ఘ ఇన్నింగ్స్‌కు మొదటి ఏడాది గట్టి పునాది**

తప్పులు అందరూ చేస్తారు. తప్పు చేయకపోతే అనుభవం రాదు. రేవంత్ రెడ్డి ఏడాది పాలనలోనూ అలాంటి తప్పులు జరిగి ఉంటాయి. కానీ ఎప్పటికప్పుడు ఆయన కరెక్ట్ చేసుకుంటున్నారు. ఎక్కడా బేషజాలకు పోవడం లేదు. తాను చేసింది కరెక్ట్ అని నమ్మితే ఎవరి మాటలు వినడం లేదు. తన పని తాను చేసుకుంటూ పోతున్నారు. వంద శాతం పర్ఫెక్ట్ గా ఎవరూ ఏ పనీ చేయలేరు. కానీ ఎంత సాధ్యమయితే అంత పర్ఫెక్ట్ గా చేయాలి. ఈ విషయంలో రేవంత్ రెడ్డికి ఏడాది పాలనలో వందకు వంద మార్కులు పడతాయి.

రాజకీయ ప్రత్యర్థుల్ని ధీటుగా ఎదుర్కొనే విషయంలో ఆయన భాషపై కొంత మంది విమర్శలు చేస్తూ ఉంటారు. అయితే రాజకీయం గురించి ఆయనకు నేర్పాల్సిన పని లేదు. ఆయనే పయనమే రాజకీయంగా ఓ పాఠం. మొత్తంగా రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో ఓ బ్యాట్స్‌మెన్‌గా హిట్టింగ్ చేయడమే కాదు, నిలకడగా ఆడటం కూడా వచ్చు అని నిరూపించారు. ఇక మనం చూడాల్సింది నాటౌట్ లాంగ్ ఇన్నింగ్సే. ఆల్ ది బెస్ట్ సీఎం రేవంత్ రెడ్డి.

# అట్రాసిటి కేసులకు 41 సిఆర్పిసి వర్తింపచెయ్యవద్దు

**- జాతీయ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కు డిబిఎఫ్ విన్నపం**

**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్07(తెలంగాణ పత్రిక):**ఎస్సీ,ఎస్టీల ప్రత్యేక రక్షణ చట్టమైన ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1989,సవరణల చట్టం (2015)కేసులలో 41 సిఆర్పిసి ని వర్తింప చేయవద్దని, ఎస్సీ ఎస్టీ ల పై అత్యాచారాలకు, దాడులకు పాల్పడుతున్న నిందితులకు అట్రాసిటి కేసులలో పోలీసులు స్టేషన్ బెయిల్ ఇవ్వవదవద్దని జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్యకు దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) విన్నవించినది.శనివారం జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్యను డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన బృందం కలిసి వినతిపత్రం సమర్పించారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు పై చర్చించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఎస్సీ,ఎస్టీ లపై దాడులు పెరిగిపోతున్నాయని, తెలుగు రాష్ట్రాలలో పర్యటించాలని కొరగా ఫిబ్రవరి రెండవ వారంలో పర్యటిస్తానని హామి ఇచ్చారన్నారు.41 సిఆర్పిసి పేరుతో ఎస్సీ,ఎస్టీ లపై దాడి చేస్తున్న నిందితులకు స్టేషను బెయిల్ ఇవ్వకుండా చర్యలు చేపడుతామని హామి ఇచ్చినట్లు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సాధించుకొవడం జరిగిందని, ఎస్సీ,ఎస్టీ లకు ప్రత్యేక రక్షణ చట్టంగా కొనసాగుతుంది.కాని ఎస్సీ ఎస్టీ ల ప్రత్యేక రక్షణ చట్టానికి సైతం సిఆర్పిసి ని వర్తింప చేస్తుండటంతో అట్రాసిటి చట్టం స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు.ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని పాటించే పోలీసులకు 41 సిఆర్పిసి ఒక సాకుగా మారిందన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులో నిందితులకు 41 సిఆర్పిసి పేరుతో స్టేషను బెయిల్ ఇస్తుండటంతో ఎస్సీ,ఎస్టీ లపై మరిన్ని దాడులు పెరుగుతున్నాయి. గతంలో అట్రాసిటి చట్టం అంటె భయంతో ఎస్సీ ఎస్టీ లపై దాడులు చెయడానికి వెనుకంజ వేసేవారన్నారు.కోర్టులు సైతం ముందస్తు బెయిల్ ఇవ్వని ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరొధక చట్టం కేసులలో నిందితులకు నేడు స్టేషను బెయిల్ ఇస్తుండటంతో నిందితులకు భయం లేకుండా పోయిందని, మరిన్ని దాడులు పెరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా 41 సిఆర్పిసి పోలీసులకు వరంగా మారిందని, నిందితులకు స్టేషను బెయిల్ ఇస్తూ వేల రూపాయలను సొమ్ము దోచేసుకుంటున్నారన్నారు. గృహ హింస కేసులో 7 సంవత్సారాల శిక్ష పడె కేసులకు సుప్రిం కోర్టు అరెస్ట్ చేయకుండా స్టెషన్ బెయిల్ ఇవ్వ వచ్చన్న ఆదేశాలను ఎస్సీ,ఎస్టీ లకు ప్రత్యేక రక్షణ చట్టమైన ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కేసులలో 41 సిఆర్పిసి ని వర్తింప చెస్తూ నిందితులకు స్టేషను బెయిల్ ఇవ్వడం ఎస్సీ,ఎస్టీ ల ప్రత్యేక చట్టం స్ఫూర్తిని నీరు గార్చడమేనన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులలో నిందితులకు స్టేషను బెయిల్ ఇవ్వకుండా సుప్రిం కోర్టులో పిటిషన్ వేయాలని



కొరుతున్నామన్నారు.దేశ వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ లపై రోజు రోజుకు పెరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటి ని వేసి అత్యాచారాలను అరికట్టాలని,నిందితులకు శిక్షలు పడె విధంగా పకడ్బందిగా చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. దాడులకు గురవుతున్న బాధితులకు న్యాయం చేసె విధంగా చట్ట ప్రకారం తక్షణ,సహయం, నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని ,సక్రమంగా.ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు చేయాలని అయా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని జాతీయ కేంద్ర సామాజిక న్యాయ మంత్రి ,జాతీయ ఎస్సీ, ఎస్టి కమిషన్ ను కొరామని శంకర్ తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతె జాతీయ స్థాయిలో ఉద్యమం చేపడుతామని శంకర్ హెచ్చరించారు.

## స్వగ్రామంలో సీఎం కప్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి 8 మహబూబ్నగర్ జిల్లా** రాజాపూర్,మండలం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా నేడు రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడా గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సీఎం కప్ టోర్నమెంట్ ను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడల్లో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ముందుకు రాణించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహిస్తుందని అన్నారు. పిల్లలందరూ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని మంచి ప్రతిభను కనబరచి మీ పాఠశాలకి,గ్రామానికి, మంచి పేరును తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు క్రీడలు ప్రోత్సహించడం వల్ల వారిలో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని అన్నారు. రెండు రోజుల క్రితం గ్రామంలో 3 కోట్ల 50 లక్షలతో సబ్ స్టేషన్ కి శంకుస్థాపన చేశానన్నారు. మన గ్రామానికి మరిన్ని నిధులను తీసుకొచ్చి గ్రామాన్ని మరియు పాఠశాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు. మా నాన్న కర్ణాటక రాష్ట్రానికి బాక్సింగ్ ఛాంపియన్, అలాగే జావెలిన్ త్రోలో ఆ రోజుల్లోనే గోల్డ్ మెడలిస్ట్ అని గుర్తు చేశారు. పాఠశాలలో విద్యార్థులు క్రీడలతో పాటు విద్యాభ్యాసం సక్రమంగా అభ్యసించి మంచి ఫలితాలను సాధించాలని కోరారు.

తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# ఆర్థికం.. మందగమనం!

భారత ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు కొట్టచ్చినట్లు కనబడుతున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక వేగంగా వృద్ధి చెందుతో న్నామని బిజెపి పాలక వర్గాల ప్రచారానికి.. వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. దేశంలోని పట్టణ ప్రజల్లో వినియమం తగ్గడం, కార్పొరేట్ల ఆదాయాల్లోనూ పతనం చోటు చేసుకుంటుంది. అధిక వడ్డీ రేట్లు, హెచ్చు పన్నులకు తోడు కుటుంబ రుణ భారాలు పెరిగిపోతూ.. వ్యక్తిగత రుణాలు చెల్లించలేని పరిస్థితులు పెరుగుతు న్నాయి. వెరసీ ఈ ప్రభావం కార్పొరేట్ కంపెనీల అమ్మకాలపై పడుతోంది. దీంతో ఇటీవల సెప్టెంబర్ త్రైమాసికంలో అనేక కంపెనీ లఆదాయాలు భారీగాపడిపోయాయి.మరోవైపుదలాల్ స్ట్రీట్ అమ్మకా ల ఒత్తిడితో బెంబెలెత్తుతోంది. స్టాక్ మార్కెట్లలో పండుగ వాతావార ణం ఆవిరై మదుపర్లుభారీ నష్టాలనుఎదుర్కొంటున్నారు.ఈ పరిణా మాలన్నీ మాంద్యానికి సంకేతాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మధ్యతరగతి కొన లేరు..: ఆదాయాలు తగ్గడంతో పట్టణ వినిమయం భారీగా పడిపోతోంది. ముఖ్యంగా అధిక వడ్డీ రేట్లు, హెచ్చు ద్రవ్యోల్బణంతో చిన్న మొత్తాల రుణాలు పొందిన వారు తిరిగి సకాలంలో చెల్లించలేకపోతున్నారు. ఉద్యోగులు, కార్మికుల వేతనాల్లోనూ పెంపుదల అంతంత మాత్రమే ఉంటుంది. సెప్టెంబర్ త్రైమాసికంలో విత్తయేతర కార్పొరేట్ కంపెనీలు తమ సిబ్బంది వేతన వ్యయాలను 0.8 శాతమే పెంచాయి. ఇంతక్రితం జూన్ త్రైమాసికంలో 1.2 శాతం పెంపుదల ఉంది. దీని ప్రభావాలు ఇప్పుడు అన్ని రంగాలపై కనబడు తోందని నెస్లే ఇండియా సిఇఒ సురేష్ నారాయణన్ పేర్కొన్నారు. ప్రీమియం వినియోగం బలంగానే ఉన్నప్పటికీ.. మధ్యస్థ విభాగంలో ఒత్తిడి నెలకొందన్నారు. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో తమ అమ్మకాల్లో కేవలం 1.4 శాతం పెరుగుదలమాత్రమే ఉందన్నారు.గత రెండేళ్లలో ఇదే అత్యల్ప వృద్ధి రేటు అన్నారు.పండగ సీజన్లో స్పోర్ట్సయుటిలిటీ వెహికల్ (ఎస్‌యు వి) విభాగంలో అమ్మకాలు పడిపోయి 7లక్షల కార్లు నిల్వ ఉండిపోయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మైక్రోఫైనాన్స్ రుణాల జారీలోనూ పతనం పెరిగింది. ఈ పరిణామాలు మధ్యతరగతి ప్రజల్లో ఆదాయాల పతనాన్ని, మందగమనాన్ని స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచంలోనే వేగంగా పెరుగుతోన్న ఆర్థిక వ్యవస్థగా చెప్పుకుంటున్న భారత్‌లో అన్ని రంగాల కంపెనీల్లో మందగమనం వైరస్ క్రమంగా పుంజుకుంటుంది. బజాజ్ ఆటో, మారుతి సుజుకి, హిందుస్తాన్ యూనిలీవర్, నెస్లే తదితరసహా చిన్న బ్యాంక్‌లు, ఎన్‌బిఎఫ్ సిలు ఆదాయాలను కోల్పోతున్నాయి. ఆర్థిక సంవత్సరం 2023-24లో 8.2 శాతం వృద్ధిని నమోదు చేసిన భారత్ ప్రస్తుత 2024-25 తొలి త్రైమాసికంలో జిడిపి 6.7 శాతానికి పరిమితమ య్యింది. రెండో త్రైమాసికంలో వృద్ధి రేటు అంచనాలను 7.2 శాతం నుంచి 7 శాతానికి తగ్గిస్తూ ఆర్‌బిఐ అంచనా వేసింది. 2024-25లో 7.2 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. భారత వృద్ధి 6.5 శాతానికి పరిమితం కావొచ్చని గోల్డ్‌మాన్ సాచే అంచనా వేసింది. ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులకు ప్రధాన గీటురాయిగా చూసే వాహన అమ్మకాల్లోనూ పతనం చోటు చేసుకుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ అక్టోబర్ 28న వెల్లడించిన రిపోర్ట్ ప్రకారం.. ఎఫ్‌ఎడిఎ గణంకాలను ఉదహరిస్తూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థంలో వాహన అమ్మకాలు 2.3 శాతం తగ్గాయని వెల్లడించింది. రెండో త్రైమాసికంలో పట్టణ అమ్మకాల్లో తగ్గుదలనే ప్రధాన కారణమని పేర్కొంది. మరోవైపు ఎఫ్‌ఎంసిజి అమ్మకాల పెరుగుదల 2.8 శాతానికి క్షీణించాయి. ఈ రంగం గతేడాది ఇదే త్రైమాసికంలో 10.1 శాతం వృద్ధిని సాధించింది. గడిచిన నెల రోజులుగా దలాల్ స్ట్రీట్‌పై బేర్ పంజా కొనసాగుతోంది. అమ్మకాల ఒత్తిడితో రిటైల్ ఇన్వెస్టర్లు భారీ నష్టాలను చవి చూస్తున్నారు. భారత మార్కెట్ నుండి భారీగా ఎఫ్‌ఐఐలు తరలిపోవడమూ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లకు నిదర్శనం. బెర్న్‌స్టెయిన్ ఇండియా స్ట్రాటజీ రిపోర్ట్ ప్రకారం.. "నిఫ్టీ 100లోని కంపెనీలు దాదాపు 48 శాతం తమ అంచనాలను కోల్పోయాయి. ఇది మార్చి 2020 తర్వాత అత్యధికం. ఇప్పుడు మార్కెట్లలో ఉత్సాహం (పార్టీ) ముగుస్తోంది. నిఫ్టీ 50 ఆల్‌టైం గరిష్టాల నుంచి 10 శాతం పతనమయ్యింది. ఇది మొత్తం ఆర్థిక వ్యవస్థతో ఏమి జరుగుతుందో అర్థం చేసుకోవడానికి ఓ కారణం. భారత్‌లోని హెచ్చు ద్రవ్యోల్బణం, తక్కువ వేతనాల పెరుగుదల మార్కెట్లపైనా ప్రతిబింబిస్తు ంది. గతంలో ఏడాదికి 30 శాతం రాబడిని అందుకున్న ఇన్వెస్టర్లు వచ్చే ఏడాది ఒక్క అంకె స్థాయిలోనే రాబడి పొందే అవకాశం ఉంది." అని బెర్న్‌స్టెయిన్ రిపోర్ట్ పేర్కొంది. రెండంకెల్లో షేర్ల పతనం: ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న బలహీనతల నేపథ్యంలో దలాల్ స్ట్రీట్‌లో దిగ్గజ కంపెనీల షేర్లు బేర్‌మంటున్నాయి. నిఫ్టీ50లో ఆల్‌టైం గరిష్టాలను చవి చూసిన స్టాక్స్ నేల చూపులు చూస్తున్నాయి. కొన్ని స్టాక్స్ అథోపాతాలానికి పడిపోతు న్నాయి. దీంతో వీటిల్లో పెట్టుబడులు పెట్టిన సగటు రిటైల్ ఇన్వెస్టర్లు తీవ్ర ఆందోళనకు గురైతున్నారు. కొత్త పెట్టుబడులు పడిపోతున్నాయి. నవంబర్ 4 నాటి మార్కెట్ వివరాల ప్రకారం పరిశీలిస్తే అనేక కంపెనీల షేర్లు రెండంకెల స్థాయిలో క్షీణించాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ఈ ఏడాది ఆల్‌టైం గరిష్ట స్థాయి రూ.3,435 వద్ద నమోదు కాగా.. 16 శాతం పతనమై రూ.2,897కు పడిపోయింది. ఆసియన్ పేయింట్స్ స్టాక్ 15 శాతం విలువ కోల్పోయి రూ.2,915 వద్ద నమోదయ్యింది. ఇండుస్‌ఇండ్ బ్యాంక్ ఏకంగా 37 శాతం, మారుతి సుజుకి 19 శాతం, హీరో మోటో కార్ప్ 23 శాతం, టాటా మోటార్స్ 30 శాతం, యాక్సిస్ బ్యాంక్ 15 శాతం, హిందుస్థాన్ యూనిలీవర్ 17 శాతం, కొటాక్ మహీంద్రా బ్యాంక్ 11శాతం, నెస్లే ఇండియా 19 శాతం, టిసిఎస్ 14 శాతం చొప్పున నష్టపోయాయి. గడిచిన రెండున్నరేళ్లలో ఆర్‌బిఐ ఒక్క సారికూడా వడ్డీ రేట్లను తగ్గిం చలేదు

# కొండను తవ్వేస్తున్నారు..! మట్టిని దోపిడి చేస్తున్నారు..!

- కొండ పోచమ్మ ప్రాంగణంలో అక్రమ మట్టి తవ్వకాలు..!
- యదేచ్ఛగా సాగుతున్న మట్టి దందా...!
- లక్షలు దండుకుంటున్న అక్రమార్కులు..!
- నిద్రావస్తలో దేవాదాయ, రెవెన్యూ అధికారులు..!
- చెలరేగిపోతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు..!
- అధికారుల కనుసైగల్లోనే దందా సాగుతుందని గ్రామస్థుల ఆరోపణ..!?



**గజ్వేల్ ప్రతినిధి, డిసెంబర్ 07, (తెలంగాణ పత్రిక):**మట్టి మాఫియా రెచ్చిపోతుంది. కళ్ళు మూసి తెరిచేలోపు గుట్టలు కళ్ళముందే మాయమై పోతున్నాయి. తెల్లవారుజామున వచ్చి చూసేసరికి ఇక్కడ ఓ పేరుగల గుట్ట ఉండేదని చెప్పుకోవడమే తప్ప కనిపించకుండా గుట్ట మాయమై పోతుంది. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం ఆకుపచ్చని కొండలను, గుట్టలను కూడా లెక్క చేయకుండా పిండి చేసి నాశనం చేస్తున్నారు. ఈ వ్యవహారాన్ని చూసిన కొందరు వారిని ప్రశ్నిస్త మావద్ద అన్ని అనుమతులు ఉన్నాయని, సంబంధిత అధికారులు మాకు అన్ని పర్మిషన్లను ఇచ్చారు, మీరెవ్వరు అడగటానికి, భూమి మాదే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు దబాయిస్తున్నారని పేర్కొంటున్నారు. కొండపోచమ్మ ఆలయంపై "తెలంగాణ పత్రిక" అందిస్తున్న ప్రత్యేక కథనం.. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్లో గల ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీకొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి తెలంగాణా రాష్ట్రంతో పాటు



ఇతర రాష్ట్రాల నుండి ప్రజలు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని, తీరొక్క మొక్కులు మొక్కి, కోరిన కోర్కెలు తీరడంతో మొక్కులు సమర్పించి గుడి ప్రాంగణం చుట్టూ ఉన్న ఎత్తైన కొండలు, గుట్టల చుట్టూ తిరుగుతూ పర్యావరణ పచ్చదనాన్ని ఆస్వాదించి వెళుతుంటారు. ఇక్కడి భూముల విలువలు అమాంతంగా పెరిగిపోవడంతో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల కన్ను గుట్టలపైన పడింది. ఈ గుట్టలను ఎలాగైనా చదును చేసి, ఫ్లాట్లను చేసి అమ్మి సొమ్ము చేసుకోవాలనే దురుద్దేశంతో రాత్రి పగలు అనే తేడా లేకుండా గుట్టలను చదును చేసే పనిలో నిమగ్నమయ్యారు. దానికి తోడు అధికారులు కూడా వారికి వత్తాసు పలుకుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఎవరైనా అడ్డు చెపితే మా వద్ద దీనికి సంబంధించిన పట్టా పాస్ బుక్కులు ఉన్నాయని చెబుతూ దబాయిస్తున్నారని పేర్కొంటున్నారు. ఇంత జరుగుతున్నా దేవాదాయ, రెవెన్యూ అధికారులుకు తెలియడంలేదా, లేక తెలిసినా తెలియనట్టు వ్యవరిస్తున్నారా అంటూ గ్రామస్థులు వాపోతున్నారు. సంబందిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపట్ల గ్రామ ప్రజలు అధికారులకు ఏమైనా ముడుపులు ముట్ట చెప్పారా, లేక సెట్ చేస్తామన్నారా, అనే విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు ముడుపులు తీసుకోకపోతే గత నాలుగు రోజుల నుండి గుట్టను చదును చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఎందుకు చర్యలు



తీసుకోవడం లేదని పలువురు గ్రామ ప్రజలు, భక్తులు మండిపడుతున్నారు.

**- భూమి కోసమా.!? అందులో ఉన్న ఆభరణాల కోసమా.!?**

ఇక్కడ ఉన్న గుట్టను తవ్వేది భూమి కోసం కాదని, పూర్వ కాలంలో కొండపోచమ్మ ఆలయం గుట్టలో బావి ఉండేదని, ఆ బావిలోపల నిజాంనవాబుల కాలంలో బంగారు ఆభరణాలు, వజ్ర వైడుర్యాలు దాచి పెట్టారని పూర్వీకులు చెబుతుండేవారని, వాటిని ఎలాగైనా దక్కించుకోవాలని వాటిపై కన్నేసి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాటికోసమే గుట్టలని కూడా చూడకుండా నిధిని స్వాహా చేసేందుకు సిద్దమైనారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు కూడా వారికి వత్తాసు పలకడం ఏంటని పలువురు గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామంలో ఎద్దైనా జరగరాని ముప్పు సంభవిస్తే భాద్యత వహించేది ఎవరని గ్రామ ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వారి వద్ద ముడుపులు తీసుకున్నారో లేదో తమకు తెలియదు కానీ, అధికారులు నిద్ర మత్తు వీడి రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి కొండపోచమ్మ గుట్టను కాపాడాలని ముక్తకంఠంగా కోరుతున్నారు. కొండపోచమ్మ ఆలయగుట్టపై జరుగుతున్న విషయంపై స్థానిక తహసిల్దార్ కృష్ణమూర్తిని వివరణ కోరగా వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని గుడి ప్రాంగణంలో ఉన్న గుట్టలను తొలగించే హక్కులు ఎవరికి లేవని అది పట్టా భూములైన, ఇతరత్రా భూములైన సరే ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అంటూనే పట్టా పాస్ బుక్కులు కలిగిన రైతుల విషయంలో జోక్యం చేసుకోమని తెలపడం గమనార్హం.

# 2014,పిబ్రవరి 28,కటాఫ్ తేదీని తొలగించి, బీడీ కార్మికులకు,ఎలాంటి షరతులు లేకుండా 4016,రూ,క జీవన భృతి ఇవ్వాలి

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7:**కామారెడ్డి జిల్లా కేంద్రం లో బిఎల్ టీయూ జిల్లా కార్యాలయం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట అద్యకులు, యస్, సిద్దిరాములు, రాష్ట,ఉపాద్యక్షులు,నాగారపు యెల్లయ్య, శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్, ఎఐఎఫ్ టీయూ రాష్ట్ర అధ్యక్షురాలు, యస్, అనూసుయ, జిల్లా అధ్యక్షురాలు, టీ,వెంకట్ లక్ష్మి, తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికుల కు ప్యాకర్ల్, బట్టి, చటన్,టేకేదార్లకు,2014,పిబ్రవరి 28,న కటాఫ్ తేదీని తొలగించి, ఎలాంటి షరతులు లేకుండా 4016,రూ,జీవన భృతి ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ, డిసెంబరు 11,బుధవారం కామారెడ్డి సీఎస్ఐ,చార్చి నుండి, కామారెడ్డి కలెక్టరు కార్యాలయం వరకు బారీ ర్యాలి, కలెక్టరు కార్యాలయం ముందు దర్నా ఉంటుందని, దీనికి కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామల,అన్ని బీడీ కంపెనీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన రెండు ఎన్నికలలో బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ ఎలాంటి షరతులు లేకుండా 2016,రూ,జీవన భృతి నుండి 4016,రూ,వరకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం బీడీ కార్మికుల ఓట్ల తో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సంవత్సరం గడిచిన నేటికి బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. డిసెంబరు 9,నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో బీడీ కార్మికులకు తగిన బడ్జెట్ కేటాయించి , అందరికీ జీవన భృతి ఇవ్వాలని లేనిచో ఈ ప్రభుత్వం కు బీడీ కార్మికులు తగిన బుద్ధి చెప్పుతారన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బిఎల్ టీయూ, జిల్లా నాయకురాలు, కే,గంగ మణి, గంగాధర్, శ్రామిక శక్తి తెలంగాణ బీడీ కార్మిక సంఘం, కళావతి తదితరులు పాల్గొన్నారు.




# రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

- యువత మత్తుపదార్థాలకు బానిస కావద్దు
- ఆర్గనైజర్ తోట కమలాకర్ రెడ్డి

**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్07(తెలంగాణ పత్రిక):**యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చని యాంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ ఆర్గనైజర్ తోట కమలాకర్ రెడ్డి అన్నారు. దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో యాంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ ఆర్గనైజర్ తోట కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ వాల్ పోస్టర్లు శనివారం ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆర్గనైజర్ మాట్లాడుతూ పట్టణంలో ఉండే డ్రగ్స్ మహమ్మారి నేడు పచ్చని పల్లెల్లోకి చేరిందన్నారు.గొప్ప భవిష్యత్తు ఉన్న యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దన్నారు.డ్రగ్స్ నిర్మూలన పోలీస్,ఎక్సైజ్ శాఖల బాధ్యతనే అనుకోకుండా దేశ పౌరులుగా మన బాధ్యత ఎంతో ఉందన్నారు.డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలనే ఉద్దేశంతో రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ కార్యక్రమాన్ని ఈనెల 13 నుండి 22వ తేదీ వరకు మిరుదొడ్డి




మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ధర్మారం గ్రామంలో మొదట నిర్వహించే కార్యక్రమంలో యువత భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతంచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజు, లింగం, కుమార్, పరుశరాములు, రాజు, యాదగిరి, మైసయ్య, బైరయ్య, ఐలయ్య పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- రాయికల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,వెలమ కులాన్ని కించపరుస్తూ నాన రకాలుగా దూషించడంతో, శనివారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండల వెలమ సంఘం కోశాధికారి దుగ్యాల రమాపతి రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్, చేసిన వ్యాఖ్యలకు రాయికల్ పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని అన్నారు. ఈ సందర్భంగా వెలమ కులాన్ని దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని లేనియెడల వెలమ కులస్తుల నుండి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాయికల్ పట్టణ మండల వెలమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఇందులో సంఘం సభ్యులు జకీలేటి హరీష్ రావు, సంతోష్ రావు ,రవీందర్ రావు,రాజశేఖర్ రావు, సతీష్ రావు, యాచమనేని శ్రీనివాస్ రావు, సాగర్ రావు, లక్ష్మణరావు, రత్నాకర్ రావు, వేణు రావు, జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సిఎం కేసీఆర్ ను ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**గజ్వేల్ ప్రతినిధి, డిసెంబర్ 07, (తెలంగాణ పత్రిక):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 9 వ తేదీన జరిగే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా శనివారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఇదే అంశంపై కేసీఆర్ ను ఆహ్వానించడానికి ఎర్రవెల్లి లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ బృందాన్ని మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వంశీధర్ రావు తదితరులు సాదరంగా స్వాగతం పలికారు. తన నివాసానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు లంచ్ ఆతిథ్యమిచ్చి కేసీఆర్ గౌరవించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సంధర్భంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన ఉద్యమ జ్ఞాపకాలను ఇరువురు నేతలు నెమరు వేసుకున్నారు. ఈ



సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారుడు హర్కర వేణుగోపాల్, డిపార్ట్మెంట్ ఆఫ్ ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం, పండ్లు పంపిణీ




**గజ్వేల్ ప్రతినిధి, డిసెంబర్ 07, (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద శనివారం కీర్తి శేషులు గజ్వేల్ యాదమ్మ నర్సయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు సాయిలు కుటుంబ సభ్యుల సౌజన్యంతో అల్పాహారంతో పాటు అరటి పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ మా మాతృమూర్తి గజ్వేల్ యాదమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం మా కుటుంబ సభ్యుల కోరిక మేరకు ప్రభుత్వ దావఖాన వద్ద సేవా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపుతున్నామని చెప్పారు. మానవసేవే మాధవసేవ అని ప్రతి ఒక్కరూ సేవానిరతి కలిగి ఉండాలని అన్నారు.

# ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలని ఎవరు చూసినా వాళ్ల భరతం పడతాం

### ఎంఎస్పి ఖానాపురం లక్ష్మణ్ మాదిగ



**,తెలంగాణ పత్రిక, డిసెంబరు 7**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంఎస్పిజిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూవివేక్ కేవలం మంత్రి పదవి కోసం మాలలను రెచ్చగొడుతూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ మాదిగలను మందకృష్ణ మాదిగ విమర్శిస్తూ మాదిగల మీద విషం చిమ్ముతున్న వివేక్ మాల సమాజానికి సూటిగా సమాధానం చెప్పునీవు సుప్రీంకోర్టు న్యాయమైన తీర్పును వ్యతిరేకిస్తున్నావంటే బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమానిస్తున్నట్టు ఇది గుర్తుపెట్టుకోగత 40 సంవత్సరాలుగా మీ తండ్రి అయిన కాకా వెంకటస్వామి గారు పెద్దపల్లి పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై జాతీయ కాంగ్రెస్ పార్టీలో క్లియర్గా పాత్ర వహించి కేంద్ర మంత్రిగా సేవలందించిన వెంకటస్వామి మాలలకు మాల ఉపకులకు ఏం న్యాయం చేసిందో చెప్పాలిఇదే పెద్దపల్లి పార్లమెంటు సభ్యులుగా మీరు ఎన్నికై మాలలకు మాల ఉప కులాలకు మీ వ్యాపారంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చి మాల జాతి ఎదుగుదలకు ఉపయోగపడ్డారో చెప్పాలిఇప్పుడు మీ కొడుకైన వంశీకృష్ణ ఎంత మంది మాలలకు మాల ఉప కులాలకు లబ్ధి చేకూరుస్తున్నాడో చెప్పాలిమీ అన్నగారైన గడ్డం వినోద్ గారు గతంలో చెన్నూరు ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రస్తుతం బెల్లంపల్లి ఎమ్మెల్యేగా సేవలందిస్తున్నారు కదా వారు కూడా మాలలకు మాల ఉపకులాలకు ఏం లాభం చేశారో సమాజానికి తెలియజేయాలికేవలం మాదిగల మీద మాల సమాజానికి కోపం వచ్చేలాగా రెచ్చగొడుతూ వర్గీకరణకు మద్దతుగా ఉంటున్న వ్యక్తులను విమర్శిస్తూ మందా కృష్ణ మాదిగరిపై అనుషిత వ్యాఖ్యలు చేస్తున్న మనువాదుల సమూహానికి మేము ఒకటే హెచ్చరిస్తున్నాంమాదిగలు అనేక ఇబ్బందులు ఎదుర్కొని వర్గీకరణ అమలవుతే ఆర్థిక సామాజిక రంగాలలో ఎదుగుతారని గత 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తే ఆ పోరాట ఫలితం సుప్రీంకోర్టు తీర్పిస్తే ఆ తీర్పును తప్పుపడుతూ మాదిగలపై తీవ్రమైన విషం చిమ్ముతున్న వివేక్ ముక్కుసూటిగా సమాధానం చెప్పాలి గత 30 సంవత్సరాలుగా మాదిగలు ఉద్యమం చేస్తుంటే నువ్వు ఎక్కడ పడుకున్నావ్ వర్గీకరణకు అనుకూలంగా అన్ని పార్టీలు తీర్మానాలు ఇస్తే నువ్వు ఎక్కడ దాక్కున్నావు వర్గీకరణ న్యాయమైందని అన్ని పార్టీలు ఆ పార్టీల నాయకులు అండగా నిలబడితే నువ్వు ఎక్కడికి వెళ్లావు ప్రస్తుతం నువ్వు ఉన్న పార్టీ కూడా మీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్య చేవెళ్ల డిక్లరేషన్లు సభలో వర్గీకరణకు పూర్తి మద్దతు ఇచ్చి దానిలో మొదటి అంశముగా వర్గీకరణ న్యాయమైందని చెప్పారు కదా అప్పుడు నువ్వు ఎక్కడికి వెళ్లావు ఇప్పటికైనా మాదిగల మీద విషయం చిమ్ముతూ మందకృష్ణ మాదిగ గారి పై అనుచిత వాక్యాలు చేస్తేఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నాం చెన్నూరులో మీ జాతి జనాభా ఎంతో సమాజానికి చెప్పు మాదిగలు తలుచుకుంటే నువ్వు చెన్నూరులో గెలిచేవాడివా మాదిగలందరూ కాంగ్రెస్ పార్టీకి వర్గీకరణకు అండగా ఉంది కాబట్టే నీకు ఓటు వేసి గెలిపిస్తే నువ్వు తీరా ఇప్పుడు ప్లేట్ విరయించడం సబవేనాకాంగ్రెస్ పార్టీకి మాదిగలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వర్గీకరణకు కట్టుబడి ఉన్న తక్షణమే గడ్డం వివేకును కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి లేకపోతే కాంగ్రెస్ పార్టీలో ఉండబడే మాదిగలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తిరుగుబాటు జెండా ఎగురవేస్తారని గుర్తు చేస్తున్నాం ఇక ముందు మాదిగలను విమర్శిస్తూ గౌరవ మంద కృష్ణ మాదిగ పైన లేనిపోని అభండాలు వేస్తేతగిన గుణపాఠం చెప్పక తప్పదుచెన్నూరులో నీవు ఎక్కడికి వెళ్లినా వివేకం నీడలాగా మాదిగలు వెంటపడతారని హెచ్చరిస్తున్నాంఅంబేద్కర్ గారు ఇచ్చిన ఉమ్మడి రిజర్వేషన్స్ పంచుకుందాం అంటే వద్దు అనే నువ్వు మీ తండ్రి కాక ఇచ్చిన ఆస్తిని మీ అన్న వినోద్ నువ్వు పంచుకున్నారో లేదో సమాజానికి చెప్పునీకు మాలల మీద ఏ మాత్రం ప్రేమ అభిమానం ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే పదవికి నువ్వు తక్షణమే రాజీనామా చేసి మాలల కోసం ఉద్యమం చేయాలని డిమాండ్ చేస్తున్నాంఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు కట్కూరు సురేష్ మాదిగ సీనియర్ నాయకులు భగవంతుడు వీర్నపల్లిమండల అధ్యక్షులు వద్దు రాజంమాదిగ మల్యాల ప్రలాద్ మాదిగ మల్లారం చంద్రయ్య మాదిగ అందే బాబు మాదిగ బాలరాజు మాదిగశంకర్ మాదిగ మల్లేష్ మాదిగమల్లేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## రైతుల ఖాతాలలో 13 కోట్ల 677 లక్షల రూపాయలు జమ

### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 7 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 315 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 13 కోట్ల 67 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 3826 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 315 కొనుగోలు కేంద్రాల ద్వారా 14 వేల 191 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 1 వేయి 859 టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 914 మంది రైతుల ఖాతాలలో 13 కోట్ల 67 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 14 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.



## విభిన్న రంగాల్లో ప్రతిభావంతులు దివ్యాంగులు



**కొండపాక, డిసెంబర్ 07, (తెలంగాణ పత్రిక):**పుట్టుకతో అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తే విభిన్న రంగాల్లో ప్రతిభా వంతులుగా రాణిస్తారని కొండపాక మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వము ఉచిత ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వము అందించే ప్రోత్సాహకాలతో విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. భవిత కేంద్రాలలోలతో పాటు మండలానికి ఒక ప్రత్యేక ఉపాధ్యాయున్ని ప్రభుత్వం కేటాయించిందన్నారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధాన చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం విఠల్ నాయక్, ఫిజికల్ డైరెక్టర్ నర్ర భాస్కర్ రెడ్డి, ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు పరమేశ్వర్ రెడ్డి, ఎల్లం స్పెషల్ ఎడ్యుకేటర్ రాకేష్, శ్రీకాంత్, ఐఈఆర్పి రజిత పాల్గొన్నారు.

# ప్రభుత్వం సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### బిజెపి పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07: తెలంగాణ పత్రిక:**శనివారం మెదక్ కలెక్టర్ కార్యాలయం వద్ద దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్. కేంద్ర ప్రభుత్వము 60 శాతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము 40 శాతం నిధులతో నడవాల్సినటువంటి సమగ్ర శిక్షా అభియాన్ కార్యక్రమం కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 60 శాతం నిధులతోనే నడుస్తూదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క వాటా రావడం లేదు రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇవ్వాలని గత బీఆర్ఎస్ పార్టీ అధికారంలోనికి వచ్చినప్పటి నుంచి సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగస్తులు ధర్నా చేస్తున్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ధర్నా చేస్తున్న సందర్భంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తెలంగాణ రాష్ట్ర టి పిసిసి అధ్యక్షుని హోదాలో ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు చేపట్టిన దీక్షా శిబిరానికి స్వయంగా వచ్చి ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీకు రావలసినటువంటి ఇవ్వాల్సినటువంటి సౌకర్యాలను ఇవ్వడం లేదు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన ఒక నెలలో అంటే 30 దినములలో మీ సమస్యను పరిష్కరిస్తాం మిమ్మల్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులుగా గుర్తిస్తాం మీకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇస్తాం అని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయినప్పటికీ గత బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ విధంగా ఈ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను మోసం చేసిందో ఇప్పుడు కూడా అదే రకమైనటువంటి మోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరిచి సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు రావలసినటువంటి బెనిఫిట్స్ ను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి ఇచ్చిన మాట మీద నిలబడాలని బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి అభ్యర్థి పంజా విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ ఎన్ రెడ్డి, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు.





**పోతంగల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 7.**పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామములో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరానికి కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు ప్రారంభించారు. నిజామాబాద్ పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఉచితంగా నిర్వహించినారు. శిబిరానికి గర్భకోశ వ్యాధుల 24 పశువులకు చికిత్సలు,కృత్రిమ గర్భధారణ 6 సాధారణ చికిత్స ఐదు నట్టల నివారణ 25 మొత్తం 60 పశువులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ సి. హెచ్ సురేష్ కుమార్, రైతులకు ఇటువంటి ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చలికాలంలో గేదెలు ఎదకు వస్తాయి కావున సకాలంలో గుర్తించి అందుబాటులో ఉన్న గోపాల మిత్రుని ద్వారా కృత్రిమ గర్భాధారణ చేయించినట్లయితే మంచి మేలు జాతి దూడలు పుడతాయన్నారు. వాటి తల్లులు అధిక పాలనిస్తాయని పశువుల పెంపకం దారులకు తెలియజేశారు. ఈ శిబిరంలో పశు సహాయకులు సుధీర్ గౌడ్ వి ఎల్ ఓ మంజుల గోపాలమిత్ర సూపర్వైజర్ తిరుపతి గోపాలమిత్రులు సాయిలు రాము నాగేష్ రియాజ్ తుకారాం పశువుల పెంపకం దారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పౌరులు తమ సమస్యలు పోలీస్ స్టేషన్లో పరిష్కారం కాకుంటే ఎస్పీ ఆఫీస్ సెంట్రల్ ను సంప్రదించాలి

### - ప్రజల సౌకర్యార్థం ఎస్పీ ఆఫీస్ సెంట్రల్ కాంప్లెంట్స్ సెల్: 8712686142 కు సంప్రదించలి- జిల్లా ఎస్పీ సింధు శర్మ

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7:**కామారెడ్డి జిల్లా పోలీస్ పరిధిలోని కామారెడ్డి , ఎల్లారెడ్డి , బాన్సువాడ డివిజన్ పరిదిలోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్నచో సంబందిత పోలీస్ అధికారులను సంప్రదించగలరు. అట్టి ఫిర్యాదు పై చర్యలు తీసుకోనియెడల సంబందిత సి.ఐ కి అట్టి ఫిర్యాదు గురించి తెలియజేయగలరు. అక్కడ సరియైన చర్యలు తీసుకోనియెడల సంబంధిత డి.ఎస్.పి కి అట్టి ఫిర్యాదు గురించి తెలియచేయగలరు. అక్కడ కూడా తగు చర్యలు తీసుకోనట్లయితే చివరికి జిల్లా పోలీస్ కార్యాలయంలోని సెంట్రల్ కాంప్లెంట్స్ సెల్ నెంబర్ : 8712686142 కు ఫోన్ కాల్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా గాని సంప్రదించగలని ఆమె జిల్లా ప్రజలకు సూచించారు. ఇందుకోసం అన్ని పోలీస్ స్టేషన్స్ ముందు భాగంలో ఒక బోర్డు మీద సంబంధిత పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ పొందపరుచుతూ బోర్డు రూపంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున ఫిర్యాదు దారులకు సంబంధించిన ఏలాంటి ఫిర్యాదును అయిన సంబంధిత పోలీస్ స్టేషన్స్ యందు సంప్రదించగలరు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదతో మాట్లాడి వారి ఫిర్యాదును త్వరితగతిన చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులకు సూచించారు.



# సదరం సర్టిఫికెట్లు రావడం లేదు, వచ్చిన వారికి పెన్షన్ రావడం లేదు

### - వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7**:కామారెడ్డి జిల్లాలో సదరం సర్టిఫికెట్లు రావడం లేదని సదరం సర్టిఫికెట్లు వచ్చిన వారికి పెన్షన్లు రావడం లేదని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కోలా బాలరాజ్ గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని రామారెడ్డి మండలంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పలువురు వికలాంగులు తమ ఆవేదనను తెలిపారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరం కేంద్రాలలో వికలాంగులకు సర్టిఫికెట్లను ఇవ్వడంలేదని, సదరం సర్టిఫికెట్లను అందజేసిన వారికి పెన్షన్లు ఇవ్వడం లేదని అధికారులు వికలాంగుల పట్ల చిన్నచూపు చూస్తున్నారన్నారు. ఈ సమస్యలపై త్వరలోనే జిల్లా అధికారులను కలిసి మాట్లాడుతామని ఆయన ఈ సందర్భంగా తోటి వికలాంగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కు ల పోరాట సమితి కామారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షులు బాలిరెడ్డి, హుస్సేన్ , రామారెడ్డి మండల నాయకులు స్వామి, కిష్టయా, సుజాత, రాజానర్స్, నరేందర్, శివరాజు, సత్తావ్వా తదితరులు పాల్గొన్నారు.



## ములుగు జిల్లా కేంద్రం.లో భారాస నాయకుల అక్రమ అరెస్టులుఅప్రజాసౌమ్యం:భారాస జిల్లా నాయకులు పోరిక గోవింద్ నాయక్

**తెలంగాణ పత్రిక దిశంబర్ 7, (ములుగు జిల్లాప్రతినిధి)** ములుగు జిల్లా కేంద్రంలో భారాస నాయకులైన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,మాజీ సర్పంచులు సాని కొమ్ము శిరీష అది రెడ్డి,ముడుతన పెల్లి మోహన్,మాజీ ఉప సర్పంచ్ కొమురా రెడ్డి మరియు తదితరులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ నిన్న హైదరాబాద్ లో మాజీ మంత్రి హరీష్ రావు ని పోలీసులు ఎలాంటి సరియైన కారణం చెప్పకుండా అక్రమ అరెస్టు చేసి నగరంలోని వివిధ పోలీసు స్టేషన్ లకు తీపుతూ భారాస నాయకులపైన పోలీసుల తీరు ప్రజసౌమ్య పద్ధతికి విరుద్ధంగా ఉందని అంతే కాకుండా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్సీ కవిత తదితర నాయకులను గచ్చిబౌలి స్టేషన్లో నిర్భంధించి తీరు అక్షేపనీయం అని ఇలాంటి చర్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పోలీసు స్టేషన్ కి కంప్లైంట్ చేయడానికి పోతే కంప్లైంట్ చేయడానికి వచ్చిన వ్యకి పైన కేసులు పెట్టడం,స్టేషన్లో ఉన్న వారిని కలవడానికి వెళితే అక్రమంగా నిర్భందించడం జరుగుతుంది అని,రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడడం మంచి పద్ధతి కాదు అని,రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా పాలన కాకుండా ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడిపిస్తుంది అని అన్నారు.




## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు రామర్తి గోపిని సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు.

**నిజమా బాద్ జిల్లా(తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబరు 07:**నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులతో పాటు ఆయన శనివారం సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక సభ్యత్వం చేయించడంలో ప్రముఖ పాత్ర పోషించిన సందర్భంగా గోపిని సీఎం ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నూతన అధ్యక్ష పదవికి పోటీ చేసిన శివచరణ్ రెడ్డి గెలుపులో కూడా గోపి కీలక పాత్ర పోషించారన్నారు.



# ప్రజా పాలన కాదు దగా పాలన



**తుంగతుర్తి :** ప్రతినిధి(తెలంగాణ పత్రిక)డిసెంబర్ 7.తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శనివారం రోజున పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన అని చెప్తూ దగాపాలన చేస్తున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలంగా ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీ పూర్తిగా నెరవేర్చలేదని ప్రజలు హామీల విషయం లో నిలదీయకుండా ఉండేందుకే విజయోత్సవాలు జరుపుతున్నారని ప్రభుత్వం మీద ప్రజలు తీవ్ర అసంత్రపుత్తి తో ఉన్నారని ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటిలలో మొదట మాహిళలకు 2500 ఆర్థికసహాయం సబ్సిడీ గ్యాస్ ఆడపిల్లలకు స్కూటీలు నాలుగువేలు ఆసరాపెన్షన్ పెంచక పోవడం. ఒక కొత్త పెన్షన్ కూడా ఇవ్వకపోవడం. రైతులకిచ్చిన హామీల్లో 2 లక్షలు రుణ మాఫీ అసంపూర్తిగా చేయడం. రైతుభరోసా రైతుబీమా ఇవ్వకపోవడం ప్రకటన లకే పరిమితమైన ఇందిరమ్మ ఇండ్లు నిరద్యోగ భృతి విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇవ్వక పోవడం గురుకులాల్లో విద్యార్థులు ఫుడ్ పాయిషన్ వల్ల అస్వస్తకు గురై ఆసుపత్రులో చేరడం కొంతమంది పిల్లలు చనిపోవడం లాంటి పరిస్థితులను ప్రజలు ప్రశ్నిచకుండా ఉండేందుకు ప్రజలను మభ్య పెట్టేందుకు విజయోత్సవాల పేరుతో కాలయాపన చేస్తుంది సంక్షేమం తో పాటు అభివృద్ధి కుంటుపడింది తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం లో గత ప్రభుత్వం వందపడకల ఆసుపత్రి మంజూరి చేస్తే నిర్మాణ పనులు ఆపివేసినందుకు విజయోత్సవాలు చేసుకుంటున్నారా గత ప్రభుత్వం లో మంజూరి ఇచ్చిన తుంగతుర్తి గ్రామ కేంద్రం లో డబుల్ రోడ్డు తుంగతుర్తి రావుల పెల్లి రోడ్డు పనులు ప్రారంభించనందుకు విజయోత్సవాలు చేస్తున్నారా ఈ విధంగా నియోజకవర్గం మొత్తం వెనుక బాటుకు గురిచేస్తూ అంత్తర్ గత కొట్లాటలతో ప్రజలను వంచిస్తూ మరోసారి అన్నివర్గాలను మోసం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందాలనే రాజకీయ ఎత్తుగడలతో కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలు నిర్వహిస్తుంది తెలంగాణ తల్లి విగ్రహం మార్పు చేయడం తెలంగాణ గీతాన్ని మార్చడం ప్రతి పక్ష బిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద కక్ష సాధింపు చెర్యలు అక్రమ అరెస్టులు ఇవేనా మీ ఏడాది పాలన విజయాలు అందుకే ప్రజల ఇసడింపులను పక్కదారి పట్టించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండాగానిరాములుగోడ్.. తునికి సాయిలు. మండల నాయకులు గుడిపాటి వీరయ్య. కడారి దాసు. ఉప్పుల నాగమల్లు. సుధాకర్. గోపగాని వెంకన్న..

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త.రాజ్య సభ మాజీ ఎంపి జోగినిపల్లి సంతోష్ కుమార్...



**నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 07:** జిల్లాప్రతినిధి. జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలపిన బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు.ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ. సందీప్.



కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 7.కోటగిరి మండల కేంద్రంలోని టూ వీలర్ వాహనాలను ఫోర్ వీలర్ వాహనాలను ఎస్సై సందీప్ తో పాటు పోలీస్ బృందం తనిఖీలు చేపట్టారు. వాహనదారులకు ఎలిమెంట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాదారులు ఆర్ సి ఉన్న వాహనాలను నడపాలని సూచించారు. వాహనం నడిపేవారు లైసెన్సులను కలిగి ఉండాలన్నారు. ఫోర్ వీలర్ వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ను వాడాలన్నారు. టూ వీలర్ పై ముగ్గురు రైడింగ్ చేయరాదని వాహనదారులకు అన్నారు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చినచో తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయన వెంట పోలీస్ బృందం ఉన్నారు.

# గ్రంథాలయాలు నిరుద్యోగులకు విజ్ఞాన భాండాగారాలు

### - జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ వెల్లడి.







**ఎల్లారెడ్డిపేట ,,తెలంగాణ పత్రిక,డిసెంబర్ 7** రాజన్న సిరిసిల్ల జిల్లా,ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు నిరుద్యోగులకు విజ్ఞాన భాండాగారాలుగా ఉంటున్నాయన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చైర్మన్ సత్యనారాయణ గౌడ్ ను సన్మానం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు నిరుద్యోగులు ప్రస్తుతం నడుస్తున్న పోటీ పరీక్షలకు పుస్తకాలు కొని చదవలేని పరిస్థితి ఏర్పడిందన్నారు గ్రంథాలయాలలో రోజు కూర్చుండి అన్ని రకాల పుస్తకాలను చదువుకోవచ్చు అన్నారు చదువుకున్న యువతీ యువకులందరూ గ్రంథాలయాలను వినియోగించుకొని ఉద్యోగాలు సాధించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు సామాన్య ప్రజలు కూడా దినపత్రికలు వీక్లీలు చదువుకొని తమ తెలివితేటలను పెంచుకోవచ్చన్నారు చదవడం అలవాటు పడితే భవిష్యత్తులో మేధావులుగా ఎదగడానికి అవకాశం ఉందన్నారు వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ విజయోత్సవాల సందర్భంగా గ్రంథాలయాన్ని నూతనంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు చదువుపై ఆసక్తి కలిగిన యువతీ యువకులు తమ తమ గ్రామాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసుకుంటే తమ వంతు సహకరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ కార్యదర్శులు లింగం గౌడ్ గిరిధర్ రెడ్డి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గుండాటి రామ్ రెడ్డి. డైరెక్టర్ మిండేటి శ్రీనివాస్ చెట్ పల్లి బాలయ్య పట్టణ అధ్యక్షులుచెన్ని బాబు కొత్తపల్లి దేవయ్య బండారి బాల్ రెడ్డి నంది కిషన్ గుర్రం రాములు సుధాకర్ గౌడ్ వెంకట మూర్తి ఏలూరి రాజయ్య వంగ మల్లారెడ్డి తిరుపతి గౌడ్ రాజు నాయక్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన ఊరురా సంబరాలు









**తుంగతుర్తి : ప్రతినిధి (తెలంగాణ పత్రిక)డిసెంబర్ 7**సూర్యాపేట జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి పర్యవేక్షణలో తుంగతుర్తి మండలం అన్నారం, కరివిరాల,కొత్తగూడెం, గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 లకు గ్యాస్ సిలిండర్ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూలు రైతుకు రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత కరెంటు యువతకు ఉద్యోగాలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్ స్వయం సహాయక సంఘాలకు నిధులు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలు రమేష్,నాగరాజు,మాజీ సర్పంచ్ అనుక్, సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు,పాలకుర్తి శ్రీకాంత్, దప్పు శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు,మద్దిరాల మంజుల,సిరిపాంగి రాధ, మల్లెపాక శిరీష, అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, మూడుగ్రామల ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి





**తుంగతుర్తి : ప్రతినిధి (తెలంగాణ పత్రిక)డిసెంబర్ 7** తుంగతుర్తి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన శాంతియుత రిలీ నిరాహార దీక్ష సమ్మెలో పాల్గొనీ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలుపరచాలి గత ఏడాది సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న సమయంలో స్వయంగా నాటి పిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి గారు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే మీకు తగిన న్యాయం చేసి వెంటనే చర్చలు జరిపి సమస్యల పరిష్కరిస్తానని(13.09.2023) నాడు హామీ ఇచ్చారు ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది గడిచిన ఇప్పటివరకు ఎలాంటి చర్చలు జరపకపోగా తమకు న్యాయం జరగలేదని 6, 7 ,9 తేదీల్లో అన్ని మండల విద్య వనరుల కార్యాలయాల ముందు శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష చేయడం జరిగింది ప్రభుత్వం స్పందించకుంటే పదో తారీకు నుండి జిల్లా కార్యాలయాల ముందు నిరవధిక సమ్మెకు దిగుతామని ఉద్యోగ సంఘాలు తెలిపాయి. రెండో రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి ఎంఆర్సి కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మల్లయ్య ఇతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్



**వలిగొండ మండలం తెలంగాణ పత్రిక డిసెంబరు 7.**యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచినటువంటి తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు కార్యక్రమాలు పది నెలల కాలంలోనే పదేళ్ల తెలంగాణ వెనుకబాటును రూపుమాపిన ప్రజా ప్రభుత్వ ప్రజా పాలన సారథి మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మూడోసారి గెలిచినటువంటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది.. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ గూడూరు నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాన్ని ఆవిష్కరించారు.. అదేవిధంగా ప్రజాపాలన భువనగిరి నియోజకవర్గంలో ఏడాది పూర్తయిన సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ భువనగిరి గడ్డపై 40 ఏళ్ల చరిత్ర తీరగా రాసిన భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.. అదేవిధంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మరియు స్టేట్ ప్రెసిడెంట్ డెలిగేట్ జక్కిడి శివ చరణ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ నాయకులు పల్చం సతీష్ గౌడ్ యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటి గణేష్ రెడ్డి, మండల నాయకులు యాస నవీన్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# అవినీతి ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తుంది

### సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతే



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక):-**అవినీతి ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తుందని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతే అన్నారు. జిల్లా కేంద్రంలో డిసెంబర్ 8న నిర్వహించే అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినోత్సవం పై ఆయన మాట్లాడుతూ, అవినీతి అనేది అనేక శతాబ్దాలుగా సమాజాన్ని పీడిస్తున్న ఒక సామాజిక దురాచారం అని అన్నారు. అవినీతి పెచ్చరిలిందని, ఇది సమాజంపై వినాశకరమైన ప్రభావాన్ని చూపుతుందని, ఆర్థిక అభివృద్ధిని అణచివేస్తుందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు అంకితభావం, ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పాన్ని మరచి లంచాల కోసం తెగ పడుతున్నారని తెలిపారు. లంచం తీసుకుంటూ ఆదాయానికి మించి ఆస్తులు కూడపెడుతున్నారని అన్నారు. అవినీతికి పాల్పడినా ఉద్యోగం ఉంటుందనే ధీమాతో వీరి వైఖరి మారడం లేదని అన్నారు. పట్టుబడిన కొన్ని కేసులు పలు కారణాలతో వీగిపోతున్నాయని, దీనితో అవినీతి పెరిగిపోతుందన్నారు. అధికారులతో పని చేయించుకోవడం ప్రజలు తమ హక్కుగా భావించాలని, ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నాయకులు ఆడెపు సురేందర్, కాగితపు సునీల్, నడిపెల్లి సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం..






**సంగారెడ్డి జిల్లా బ్యూరో డిసెంబర్. 07 తెలంగాణ పత్రిక**ప్రజా పాలన విజయోత్సవ వేడుకలలో భాగంగా ఈ రోజు తేది: 07.12.2024 నాడు జిల్లా పోలీసు కార్యాలయం, సంగారెడ్డి నందు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు పోలీసు శాఖ వినియోగిస్తున్న వివిధ రకాల ఆయుధాల పని తీరును గురించి, ఏ ఆయుధాలను ఎలాంటి పరిస్థితులలో వినియోగించడం జరుగుతుందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మోరర్ రాములు యాదవ్ ఎ.ఆర్.ఎస్ఐ, రమేష్ హెడ్ కానిస్టేబుల్,
శివ కానిస్టేబుల్ మరియు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

# సి యం కప్ పోటీలను ప్రారంభించిన యం పి డి ఓ



**మఠంపల్లి డిశంబర్ 7 (తెలంగాణ పత్రిక ):** మండల పరిధిలో గల బిల్యా నాయక్ తండ గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ గేమ్స్ ను శనివారం ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని, సీఎం కప్ లో రాష్ట్ర స్థాయి వరకు వెళ్లి మఠంపల్లి మండలానికి మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్ హెచ్ఎం రాము , పంచాయతీ కార్యదర్శి వై ప్రవీణ్ కుమార్ , పిడి ఎం నరేష్,గ్రామ పెద్దలు బానోతు రాముడు, భోజ్యా, ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# సహకరించండి..డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చుదాం.!

**- ప్రజాపాలన విజయోత్స వాల్లో సీపీ డాక్టర్ బి.అనురాధ**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ముఖ్య అతిథిగా పాల్గొని ఓపెన్ హౌస్ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో సిద్దిపేట పట్టణం, సిద్దిపేట రూరల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 1500 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జనవరి నుండి నేటి వరకు రికవరీ చేసిన ప్రాపర్టీ కేసులు ప్రజలకు అందించిన సేవల గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ కమిషనర్ స్వయంగా పిల్లలకు ఆయుధాలు, పోలీసు చట్టాలు, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల గురించి వివరించారు. పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, ఏకే 47, ఎస్ఎల్ఆర్, కార్బన్, 9ఎంఎం పిస్తోల్, బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాలు, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, డాగ్ స్క్వాడ్స్, సైబర్ క్రైమ్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా డ్రగ్స్ రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలన్నారు. సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా ఆయుధాల గురించి తదితర అంశాల గురించి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో మరియు జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వీడియో ఆడియో రూపంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ రూమ్ లో ఉన్న సీసీ కెమెరాలను... వాటి వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించడం జరిగింది. పోలీసు చట్టాలు పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థినీ విద్యార్థులకు కమ్యూనికేషన్ విహెచ్ఎఫ్ సెట్ తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నమూనా డయోగ్రామ్ వేసి రాంగ్ రూట్లో వస్తే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి... హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి... జీబ్రాలయం




తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవలశ గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్.మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ అంజయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, విష్ణు ప్రసాద్, రాజేష్, కార్తీక్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది వివిధ స్కూళ్ల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో సంపూర్ణంగా ఆటోలు బంద్



మంగపేట,డిసెంబర్,07(తెలంగాణ పత్రిక)తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేసిన విషయం అందరికి తెలిసిందే రాష్టంలో మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆటో నడుపుకొని కుటుంబాన్ని కొనసాగిస్తున్న పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆటో డ్రైవర్ల జీవితం అర్ధరాయిధం అయింది ఆటో నమ్ముకొని బ్రతుకుదామని అప్పులు ఫైనాన్సులు చేసి ఆటో కొనుక్కుంటే మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆటో డ్రైవర్ల జీవితం అగోమ్యచరంగా మారింది ప్రభుత్వం పై నిరసనగా డిసెంబర్ 7 న తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ పిలుపుమేరకు వారికి మద్దతుగా మండలంలోని మంగపేట కమలాపురం, మల్లూరు, రాజుపేట, తిమ్మంపేట, కోమటిపల్లి, నరసింహసాగర్ శ్రీ చైతన్య ఆటో యూనియన్ సభ్యులు వారికి మద్దతు తెలుపుతూ స్వచ్చందంగా ఆటోలు నిలిపివేసి రాష్ట్ర వ్యాప్త బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించి ఆటోలు బంద్ చేసి విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ లు పాల్గొన్నారు.

## ఈనెల 11న ద్విచక్రవాహనాలకు బహిరంగ వేలం



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 07నిజామాబాద్ జిల్లా కేంద్రంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ నిజామాబాద్ ఆదేశాల మేరకు జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి చంద్రభాన్ నాయక్ సమక్షంలో డిసెంబర్ 11వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ దిలీప్ శనివారం ప్రకటనలో తెలిపారు. వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు కు బహిరంగ వేలం ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నిజామాబాద్, ( బోర్గాం పి)లో ఉంటుందని తెలిపారు. కావున ఆసక్తి గల వారు ఈ ఎండి చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు. వాహనాల వివరాల్లో కావలసినవారు బొర్గాం లోని ఎక్సైజ్ కార్యాలయంలో సందర్శించి తెలుసుకోవాలన్నారు.

# గంభీరావుపేట ఆదర్శ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బంద్ విజయవంతం..

**.. గాంధీ వద్ద రాస్తారోక పెద్దమ్మ స్టేజి వద్ద వంటా వార్పు..**

**..రోడ్డుపైనే భోజనం చేస్తూ నిరసనలు..**

**..ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఆదుకోవాలని విజ్ఞప్తి..**



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 7) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షులు ఇబాదుల్లా ఖాన్ ఉపాధ్యక్షులు గుడికాడి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి బంద్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆటో కార్మికులు రోడ్డుపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వము మా కుటుంబాలను ఆదుకోవాలని ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన మాటకు కట్టుబడి తక్షణమే మా సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని రెక్క ఆడితినే కానీ డొక్కాడని మా కుటుంబాలు అలాంటి మా కుటుంబాలను ఆదుకునేలా



రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాం ఈ నిరసనలు గాంధీ చౌక్ వద్ద దాదాపుగా గంట సేపు రాకపోకలు స్తంభించాయి అనంతరం పోలీసులు నిరసన స్థలం కు చేరుకొని ఆటో యూనియన్ కార్మికులని సముదాయించి పంపియడంతో అక్కడినుండి ఆటో యూనియన్ కార్మికులు పెద్ద ఎత్తున పెద్దమ్మ స్టేజి వద్దకు బయలుదేరి అక్కడ వంటావార్పు కార్యక్రమం నిర్వహించి రోడ్డుపై భోజనాలు చేశారు వారు ప్రభుత్వాన్ని తక్షణమే మా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని లేనిచో రాబోవు రోజులలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వానికి తెలియజేసేలా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇబాదుల్లా ఖాన్ ఉపాధ్యక్షులు గుడికాడి మహేష్ యాదవ్ సభ్యులు వీరబోయిన భాను సుందరగిరి శంకర్ బాల ఉదయ లింగన్నపేట సత్యనారాయణ మల్లారెడ్డిపేట శీను కొత్తపల్లి రాజయ్య ముఖ్యఅతిథిగా జేఏసీ జిల్లా అధ్యక్షులు అల్లే శీను షబ్బీర్ తో పాటు కిషన్ గౌడ్ మరియు మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాల నుండి ఆటో యూనియన్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మహిళలకు ఉచిత బస్సు వల్ల ఉపాధి కోల్పోయాం.ఆటో కార్మికులు

**వెల్దుర్తి మండలం డిసెంబర్ 07 తెలంగాణ పత్రిక**వెల్దుర్తి మండల కేంద్రంలో శనివారం ఆటో కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో తాము ఉపాధి కోల్పోయామని తెలంగాణ రాష్ట్ర ఆటో కార్మికుల జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టి సిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు నెలకు 15వేల రూపాయల జీవనభృతి చెల్లించాలని నూతనంగా తీసుకొచ్చిన ఆర్టిఏ చట్టం రద్దు చేయాలని ఆటో రవాణా రంగ కార్మికులు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని, యాక్సిడెంట్ బీమా 10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింపజేయాలన్నారు. యాభై సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పెన్షన్ విధానాన్ని చేయాలని ప్రైవేట్ ఫైనాన్సర్ల దోపిడీని అరికట్టాలని ఆటో కార్మికులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రి ఇచ్చిన హామీ మేరకు నిరసన కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసామని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే



పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆటో కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికుల యూనియన్ అధ్యక్షులు భాష గౌడ్, ఉపాధ్యక్షుడు షాపు దిన్, ప్రవీణ్, బలేష్, మహేష్, ప్రవీణ్ గౌడ్, గోపాల్ గౌడ్, మైపాల్, శ్రీనివాస్, శేఖర్, రాజు, శీను, ప్రవీణ్, బాలు శీను, మహేష్, రమేష్, ప్రవీణ్, అనిల్,మహేష్, రాము, యాదగిరి గౌడ్, శ్రీను, సంజీవ్, నరేష్, శీను, గట్ట గౌడ్, మహేష్, చిర్రి, లచ్చి, షాయద్, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోవాలా సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవాలి అడ్డగోలుహామీలు ఇవ్వడం సరికాదు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 7**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రాచర్ల గొల్లపల్లి ఆటో యూనియన్ కొండ దేవయ్య గౌడ్ ఆధ్వర్యంలో రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ ఆవరణలోని ఆటో యూనియన్ ,డ్రైవర్లు మాట్లాడుతూ,ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం తీసివేసి ఆటో కార్మికుల బ్రతుకులను కాపాడాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం పరిపాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నప్పటికీ ఎంతోమంది ఆటో డ్రైవర్స్ మరణం చెందడం జరిగింది అదేవిధంగా మా బ్రతుకులతో ఆడుకోవద్దని రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో ఉన్నాను కాబట్టి మాపై దయతలచి సీఎం రేవంత్ రెడ్డి , ఉచిత బస్సు సౌకర్యాన్ని తొలగించాలని ఆటో డ్రైవర్లు ఫైనాన్స్ కట్టక



ఆటోలను అమ్ముకొని ఆత్మహత్య కు ఎంతోమంది పాల్పడ్డారు కాబట్టి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ సిబ్బంది విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఫిబ్రవరి 15 ను సెలవుగా ప్రకటించాలి

**జిల్లా బంజారా సేవాలాల్ సంఘం నాయకుల డిమాండ్**

**టేక్మాల్ డిసెంబర్ 07: తెలంగాణ పత్రిక** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఫిబ్రవరి 15 సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సెలవు దినం ప్రకటించాలని బంజారా సేవాలాల్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో శనివారం మెదక్ జిల్లా బంజారా సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, ఉమ్మడి మెదక్ బంజారా సేవాలాల్ సంఘం ప్రచార కార్యదర్శి రాజు నాయక్ లు పత్రిక విలేకరుల సమావేశంలో ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 15 నాటికి శ్రీ సేవలాల్ మహారాజ్ 286 వ జయంతిని పురస్కరించుకుని సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం ఫిబ్రవరి 15న సెలవు ప్రకటించాలన్నారు. దేశవ్యాప్తంగా 15 కోట్లకు పైగా గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సేవాలాల్ జయంతి సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవుగా ప్రకటించాలని వారు



డిమాండ్ చేశారు. భారతదేశ స్వతంత్రం కోసం మొగులాయిలతో పోరాడి, ధర్మం కోసం గిరిజన లంబాడ జాతి కోసం తన యావ జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన లంబాడా సేవాలాల్ సంఘం నాయకులు రవీందర్ నాయక్, లక్ష్మన్ నాయక్, రెడ్యా నాయక్, సురేష్ నాయక్, విట్టల్ నాయక్, దాస్ నాయక్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించండి

**- ఎమ్మెల్సీ యాదవరెడ్డికి వినతిపత్రం అందజేసిన వీఆర్ఏల సంఘం**

**గజ్వేల్ ప్రతినిధి, డిసెంబర్ 07, (తెలంగాణ పత్రిక)**:గత ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఏలకు జీవో 81, 85 ప్రకారం పేస్కేల్, వారసులకు ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చిందని రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలు 80 రోజులు సమ్మె చేపట్టగా డిగ్రీ, ఇంటర్, పదవ తరగతి చదివిన 20,555 మందికి గాను 16,758 మంది వీఆర్ఏలకు వివిధ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశారని మిగతా 3,797 మంది వీఆర్ఏలను గాలికి వదిలేశారని ప్రభుత్వం జారీచేసిన 81, 85 జీవో ప్రకారం తమ వారసులకు ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్నామని గజ్వేల్ డివిజన్ వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు నిరుడి నరసయ్య మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు. వయసు పైబడి పని భారంతో పనిచేయలేక పోతున్నామని 61 సంవత్సరం నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గజ్వేల్ లో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డికి వినతి పత్రం



అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, ఐలయ్య, బిక్షపతి, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ మండల కేంద్రంలోని సిఎం కప్ పోటీలు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మరియు పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో**

**ముస్తాబాద్ డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక)**గత పది సంవత్సరాల విధ్వంసానికి తెర తీసి ప్రజా పాలనకు ప్రజలు పట్టం కట్టి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పండగ వాతావరణం నెలకొన్నది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సంవత్సరకాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి అన్నారు. నిరుద్యోగులు ఉద్యోగులు విద్యార్థులు సకల జనులు రైతులు ఆనందోత్సవాలతో నెంబర్ వన్ రైజింగ్ తెలంగాణ అంటూ ఉత్సవాలు జరుపుకుంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,ఎంపీడీవో అధికారి బిరయ్య మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.





# శ్రీ హేమాచలంలో జిల్లా అడిషనల్ కలెక్టర్

**మంగపేట,డిసెంబర్,07(తెలంగాణ పత్రిక)** తెలంగాణ లో యాదగిరి గుట్ట తర్వాత రెండవ యాదగిరి గుట్టగా పిలువబడే మల్లూరు గుట్టపైన స్వయంబుగా వెలసిన శ్రీ హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయానికి ములుగు జిల్లా అడిషినల్ కలెక్టర్ మహేందర్ జి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారుముందుగా చింతామణి జలపాతం సందర్శించి అలయము వద్దకు వెళ్లగా సంప్రాదయం ప్రకారం అలయ అర్చకులు స్వాగతం పలికారు అనంతరం గర్భలయంలో స్వామి వారికి వారిపేరు మీద అభిషేకం అర్చనలు నిర్వహించారు స్వామి వారి విశిష్ఠత గుడి పురాణం వివరించి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు శేష వస్త్రాలు ములుగు జిల్లా అడిషినల్ కల్టెర్ మహేందర్ జి కి అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవచార్యులు అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ మండల డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్ అర్ఐ శ్రీనివాస్ అలయ సిబ్బంది పాల్గోన్నారు.



# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు.మెనూ ప్రకారం,పౌష్టికాహారం విద్యార్థులకు అందించాలి

## ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామన్న డీఈఓ ప్రవీణ్ కుమార్





**తెలంగాణ పత్రిక ప్రతినిధి 8** మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ గండీడ్ కేజీబీవీ వెన్న చెడు గర్ల్స్ హాస్టల్ మరియు మహమ్మదాబాద్ స్కూల్లను జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ సీఎంఓ బాలు యాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలలో ఉన్న ప్రతి విద్యార్థుల సమగ్రాభివృద్ధికి టీచర్లు ఎస్ఓ లు తప్పనిసరిగా పాటించాలని,అన్నారు.తరగతి గదులు,వంట గది,భోజన శాల, డార్మెంటరీ లను తనిఖీ చేసి విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్టోర్ రూమ్, కూరగాయల నాణ్యత, పప్పు దినుసులు, విద్యార్థినిలకు వడ్డించే ఆహారపార్థాలను పరిశీలించారు. తరగతి గదులలో విద్యార్థినుల సామర్ధ్యాలను పరిశీలించారు.ప్రభుత్వం ద్వారా ప్రత్యేక ప్రొఫార్మాలో పాఠశాలలో ఏర్పడిన సమస్యలను పొందుపరిచి ఆ నివేదికల ఆధారంగా లోటుపాట్లను సవరించుకొని విద్యార్థులకు గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ అందిస్తున్నామన్నారు. ఆహార పదార్థాలు కూరగాయలు పప్పు దినుసులు, కాలం చెల్లినవి ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని, అలాంటి వస్తువులు వాడటం వల్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. మార్పులు కనపడాలని, వంట వండిన తర్వాత ఆహార పదార్థాలను టెస్టింగ్ చేసిన తర్వాత విద్యార్థులకు వడ్డించాలని ఇలా జరిగిన పక్షంలో ఆహారంలో ఏమైనా నాణ్యత లోపిస్తే ముందుగానే గుర్తించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చు అన్నారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై రెగ్యులర్ గా చెక్ అప్ చేయాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుడిలా మారి పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను విద్యాధికారి ప్రవీణ్ కుమార్ సీఎంఓ బాలు యాదవ్ పరీక్షించారు.

# ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంటులో ఏర్పాటు చేయాలి




**పాలకుర్తి డిసెంబర్ 07(తెలంగాణ పత్రిక)**:ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంటులో ఏర్పాటు చేయాలని టీటీఐఎఫ్ ప్రతినిధులు కోరారు. తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ లో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్యకు వినతిపత్రం సమర్పించారు.వీరనారి చాకలి ఐలమ్మ పోరాట చరిత్ర భావితరాలకు తెలిసేలా సీబీఎస్ఈ, కేంద్ర సిలబస్ లో చేర్చాలని, ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ఆర్థికంగా చిట్యాల ఐలమ్మ వారసులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఇద్దరు ఎంపీలు కలిగిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న దీపాంకర్ భట్టాచార్య ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంట్లో పెట్టే అంశం, ఇతర అంశాలను పార్టీ ఎంపీల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు.ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఫౌండేషన్ ప్రతినిధుల డిమాండ్లపై చర్చించారు. ఫౌండేషన్ వెల్లిబుచ్చినవి సమంజసమైన డిమాండ్లని, ఐలమ్మ చరిత్రను జాతీయస్థాయిలో ప్రాచుర్యం కల్పించేందుకు లిబరేషన్ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చిట్యాల మంజుల, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంబో క్లస్టర్ ను సందర్శించిన జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు





**చంద్రగొండ మండలం డిసెంబర్ 07 ( తెలంగాణ పత్రిక).భద్రాద్రి కొత్తగూడెం** జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో బ్యాంబో క్లష్టర్ ను సందర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తిరుపతయ్య , పృధ్వీ ఐపిఓ, బ్యాంబో క్లష్టర్ నందు జరుగుతున్న పనులను మరియు క్లష్టర్ గురించి సభ్యులను కలిసి అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమల అభివృద్ధి పరంగా తగిన సూచనలు , సలహాలు ఇచ్చారు. వ్యాపార విస్తరణ పై సభ్యులకు శిక్షణ ఇప్పించాలని అన్నారు. అలాగే ఈ బ్యాంబో క్లష్టర్ లో ఉన్న వెదురు ఉత్పత్తిదారులు ప్రతి ఒక్కరూ మార్కెటింగ్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంబో క్లష్టర్ ప్రక్కన ఉన్న వెదురు మొక్కలు నర్సరీ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ సభ్యుడు బొర్రా సురేష్, బ్యాంబో క్లష్టర్ వైస్ చైర్మన్ మల్లం కృష్ణయ్య, కారం అన్వేష్, పొడెం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ విభాగంలో ఎన్నికైన నాయకులను సన్మానించిన అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక)**ఆగస్టు సెప్టెంబర్ నెలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నిలిచి గెలిచిన అభ్యర్థులను సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గూడెం గ్రామానికి చెందిన బొప్ప దామోదర్ మరియు ముస్తాబాద్ పట్టణానికి చెందిన తాళ్ల విజయ్ రెడ్డి మరియు ముస్తాబాద్ మండల అధ్యక్షులుగా రంజాన్ నరేష్ అత్యధిక మెజారిటీలతో గెలవడం చాలా సంతోషకరమన్నారు. యువజన కాంగ్రెస్ విభాగంలో మరింత కష్టపడుతూ ప్రభుత్వ అమలు చేసే పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి ప్రతిపక్షాన్ని అడ్డుకోవాలి అని అన్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు ధన్యవాదాలు ఇకపై మరింత కష్టపడి పార్టీ బలోపేతాని కృషి చేస్తాం అన్నారు.

# సీఎం -కప్ 2024 గేమ్స్

## గ్రామస్థాయి గ్రామీణ క్రీడోత్సవాలు





**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 07)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామం లోని స్కూల్ లో ఈ రోజు ఉదయం కోదురుపాక మరియు అన్ని గ్రామాలలోని క్రీడాకారులు కబడ్డీ, కోకో, వాలిబాల్ ఆటలు ఆడారు ఇట్టి కార్యక్రమం లో యం పి డి ఓ బీమా జయశీల,, యం ఈ ఓ శ్రవణ్ కుమార్, పి ఈ టి,లు మరియు పంచాయతి కార్యదర్శి, మరియు గ్రామానికి సంబందించిన వారు నాగుల వంశీ, ర్యకం రాజేష్,సట్ట తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల మహాపాదయాత్ర పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు



**రాయికల్ డిసెంబర్ 7:**శబరిమల మహాపాదయాత్ర పూర్తయిన సందర్భంగా రాయికల్ పట్టణం నుండి బయలుదేరిన అయ్యప్ప భక్తులు విజయవంతంగా తమ యాత్రను ముగించారు.ఈ మహాపాదయాత్రను ప్రతి ఏడాది శబరిమల ఆలయాన్ని సందర్శించేందుకు భక్తులు నిర్వహిస్తారు. ఈ యాత్రలో అయ్యప్ప భక్తులు కఠిన నియమాలను పాటిస్తూ, భక్తి, భవ్యతలతో ముందుకు సాగుతారు.రాయికల్ పట్టణం నుండి ప్రారంభమైన ఈ యాత్రలో భక్తులు పాల్గొన్నారు.1250 కిలోమీటర్ల దూరం కాలినడకన నడిచి, వారు శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకుని,తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఐదోసారి దీక్షను ధరించిన రామాజీపేట గ్రామానికి చెందిన మామిడిపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ... ఆత్మీయత, ఆధ్యాత్మికతతో కూడిన ఈ యాత్ర భక్తుల జీవితాలలో ప్రాముఖ్యమైన సందర్భంగా నిలుస్తుందనీ,ఈ మహాపాదయాత్ర సందర్భంగా భక్తులు అయ్యప్ప మాలలు ధరించి,కష్టనష్టాలను తట్టుకొని పాదయాత్ర కొనసాగించారనీ,ఈయాత్ర భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, ఆత్మానందం కలిగించిందని అన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు,డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక)**పెబ్బేరు మండల పరిధి అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ కర్ణాకర్ నాయుడు ఇటీవల ఆరోగ్యం బాగోలేక మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం రోజు, తన కుటుంబ సభ్యులను పరమర్శించారు . వారికి పార్టీ తరపున వారి కుటుంబ సభ్యులను అన్ని విదాలుగా ఆదుకుంటామని తెలిపారు. వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల అధ్యక్షులు వనం రాములు మునిసిపల్ వైస్ చైర్మెన్ కర్రెస్వామి, బిఆర్ఎస్ నాయకులు రఘుపతి రెడ్డి, పెద్దింటి వెంకటేష్,రాజశేఖర్, సాయినాథ్,సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్,మధు, మొగులయ్య, బీచుపల్లి, మద్దిలేటి,అంజి,రవి, గుణసాగర్,భాస్కర్,అంజి, శ్రీనివాసులు, మన్యం, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై సంపూర్ణ అవగాహన

## కల్పించాలి.. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ దరఖాస్తుల విచారణ ప్రక్రియ ప్రారంభించాలి.. కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి/** ఖమ్మంఇందిరమ్మ ఇండ్ల యాప్ పై క్షేత్ర స్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగేలా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి జిల్లాకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ అందిందని, లాగిన్ ఐడీలు ఇచ్చారని తెలిపారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపిడివో లు, ఎంపిఓ లు, ఏపీవో లు, మునిసిపల్ కమిషనర్ల కు శిక్షణ ఇచ్చి, వారి ద్వారా పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులకు శిక్షణ ఏర్పాట్లు చేయాలన్నారు.జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం క్రింద స్వీకరించిన దరఖాస్తుల్లో 357869 దరఖాస్తులు ఇండ్ల నిమిత్తం వచ్చినట్లు, ఇందులో అత్యధికంగా ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 53990 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ అన్నారు. రోజుకు ఒక అధికారిచే కనీసం 40 దరఖాస్తుల పరిశీలన లక్ష్యంగా చేపట్టి, ఈ నెల 20 లోగా దరఖాస్తుల విచారణ పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ సమీక్షలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్వో రాజేశ్వరి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందించిన చిట్టి దేవేందర్ రెడ్డి



**కొండపాక, డిసెంబర్ 07, (తెలంగాణ పత్రిక)**:ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మినుకూరి బాలరాజు కుటుంబ సభ్యులకు శనివారం ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ఐదు వేయిల రూపాయల ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా చిట్టి దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# సదరం సర్టిఫికెట్లు రావడం లేదు, వచ్చిన వారికి పెన్షన్ రావడం లేదు




## - వికలాంగుల హక్కు ల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7**:కామారెడ్డి జిల్లాలో సదరం సర్టిఫికెట్లు రావడం లేదని సదరం సర్టిఫికెట్లు వచ్చిన వారికి పెన్షన్లు రావడం లేదని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కోలా బాలరాజ్ గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని రామారెడ్డి మండలంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పలువురు వికలాంగులు తమ ఆవేదనను తెలిపారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరం కేంద్రాలలో వికలాంగులకు సర్టిఫికెట్లను ఇవ్వడంలేదని, సదరం సర్టిఫికెట్లను అందజేసిన వారికి పెన్షన్లు ఇవ్వడం లేదని అధికారులు వికలాంగుల పట్ల చిన్నచూపు చూస్తున్నారన్నారు.

ఈ సమస్యలపై త్వరలోనే జిల్లా అధికారులను కలిసి మాట్లాడుతామని ఆయన ఈ సందర్భంగా తోటి వికలాంగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కు ల పోరాట సమితి కామారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షులు బాలిరెడ్డి, హుస్సేన్ , రామారెడ్డి మండల నాయకులు స్వామి, కిష్టయా, సుజాత, రాజానర్స్, నరేందర్, శివరాజు, సత్తావ్వా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన కుమ్మరి పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు

జగిత్యాల లోని పురాతన ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ బోధనోపకరణాల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికై జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , %ణజమీ% చైర్మన్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రాము గార్ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు గారు, పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి , రాష్ట్ర బాధ్యులు పొన్నం రమేష్, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య తదితరులు అభినందించారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేణుసన్మానించిన లంబాడిపల్లె నాయకులు



చిగురుమామిడి,డిసెంబర్07 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన బోయిని వేణుగోపాల్ ను లంబాడిపల్లి కాంగ్రెస్ నాయకులు శనివారం శాలువా కప్పి చిగురుమామిడిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఆహర్నిశలు కృషి చేసిన బోయిని వేణుగోపాలను యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్నుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి,కాట%శీ% సంపత్ రెడ్డి,కాటం సంజీవరెడ్డి,నందికొండ మల్లారెడ్డి,బాబు మియా, దశరథ రెడ్డి,చంద బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ పోటీలను ప్రారంభించిన ఎంఈవో యాదగిరి



వెల్దుర్తి మండలం డిసెంబర్ 07 తెలంగాణ పత్రిక:వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం సీఎం కప్ పోటీలు ప్రారంభించారు. నేటి నుంచి రెండు రోజుల పాటు నిర్వహించే పోటీలను ఎంఈఓ యాదగిరి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న పోటీలలో వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు మండల స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని, మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాంబయ్య, పిడి శ్రీనివాస్ రావు, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ ఆమోద భాగ్యమ్మ ఆంజనేయులు, ఈవో బలరాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వెల్దుర్తి అధ్యక్షుడు హౌస్ ల మల్లేష్, మహిళా మండలి అధ్యక్షురాలు ముక్త బాయ్, డైరెక్టర్ కిష్టా గౌడ్, మహేందర్ గౌడ్, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## అడవి జంతువును చంపిన వ్యక్తి అరెస్టు



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 07: అటవీ జంతువును చంపిన ఓ వ్యక్తిని ఫారెస్ట్ అధికారులు అరెస్టు చేశారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని గుండారం గ్రామానికి చెందిన శేఖర్ గ్రామ శివారులో ముళ్లపందిని చంపడంతో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని శనివారం కోర్టులో హాజరుపర్చారు.

## ఇటిక్యాల ఉన్నత, ప్రాథమిక పాఠశాలల మధ్యాహ్న భోజనం పరిశీలించిన తహశీల్దార్

జగిత్యాల జిల్లా డిసెంబర్ 7(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలం లోని ఇటిక్యాల లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ల మధ్యాహ్న భోజనాన్ని రాయికల్ తహశీల్దార్ యం.ఎ. ఖయూమ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన రికార్డులను, బియ్యం నిల్వ ఉంచిన రూంకు ను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన అమలు పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, టి.వై.ఎం.ఎస్.యు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ , టి. నరేష్, ప్రమీల, జియావుద్దీన్, హన్మంతరావు, ఎద్దండి రమేష్ రెడ్డి, స్వర్ణలత, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన రాజన్న సిరిసిల్ల జిల్లా తాజా మాజీ సర్పంచులు

### అసెంబ్లీ సమావేశాల్లో సర్పంచ్ ల సమస్యను లెవనెత్తుతామని కెటిఆర్ హామీ ఇచ్చారు



ఎల్లారెడ్డిపేట( తెలంగాణ పత్రిక )డిసెంబర్ 7:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తోపాటువివిధ మండలాలకు చెందిన తాజా మాజీ సర్పంచులు, 2019-24 మధ్యకాలంలో సర్పంచులుగా పనిచేసిన వారు, తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని కలిసి, తమ సమస్యలను వినిపించారు. వారు తమ పదవీ కాలంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లుల గురించి కేటీఆర్ గారిని అసెంబ్లీ సమావేశాల్లో చర్చించవలసిందిగా అభ్యర్థించారు.తమ పదవీ కాలంలో పల్లె ప్రగతి, రైతు వేదిక, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనము తదితర పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ, వాటికి సంబంధించిన బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని మాజీ సర్పంచులు తెలిపారు. గత సంవత్సరం కాలంగా ఈ బిల్లుల విడుదల కోసం తమ వంతు పోరాటం చేస్తూనే ఉన్నామని, ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.సకాలంలో బిల్లులు రాక చాలా మంది సర్పంచులు తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అప్పుల భారం తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

భార్య పిల్లలపై ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి, భూములను అమ్ముకొని, ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న తమ పరిస్థితిని వారు వివరించారు. గ్రామాల్లో తిరగలేక, తలెత్తుకొని నడవలేని స్థితికి చేరుకున్నామని వారు కేటీఆర్ మొరపెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా తమకు రావాల్సిన బిల్లులను విడుదల చేయకపోవడం బాధాకరమని, ఇది ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. బిల్లుల విడుదల కోసం అనేకసార్లు ప్రస్తుత ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా, ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని, తమ ఆవేదనను అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తవలసిందిగా కేటీఆర్ గారిని కోరినట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం కేటీఆర్ గారి ఆదేశాలతో తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యను లెవనెత్తుతామని కెటిఅర్ హామీ ఇచ్చారు.

# ..దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు..

( గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 7) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ప్రభుత్వ పాఠశాలలో మాకు గురువులు కావాలని నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు వారితో పాటు తల్లిదండ్రులు మా గురువులు మాకే కావాలి అదనంగా ఇంకా ఇద్దరు గురువులు పంపించండి అంటూ నిరసన వ్యక్తం చేశారు దేశాయిపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 70 మంది విద్యార్థులకు గాను ముగ్గురే గురువులు ఉన్నారు, ముగ్గురు గురువులు లో నుండి ఒక గురువును వేరే గ్రామానికి వెళ్లాల్సిందిగా ఎంఈఓ ఆదేశాలు ఇచ్చారని తెలియడంతో మండలానికి ఆమడ దూరంలో ఉన్నటువంటి గ్రామం ఇక్కడికి ఎవరు గురువులు రావడానికి ఆసక్తి చూపించడం లేదు ముగ్గురు టీచర్ల నుండి ఇద్దరు టీచర్లు గణితం బోధిస్తారు తెలుగు హిందీ చెప్పేవారు లేరని పిల్లల తల్లిదండ్రులు తెలుపుతూ అదనంగా ఇంకా ఇద్దరు ఉపాధ్యాయులను సమకూర్చాలని వేడుకున్నారు కొద్ది రోజుల క్రితం పై అధికారులకు దరఖాస్తులు పెట్టుకున్నామని, గ్రామస్తులు చెప్పుకొచ్చారు ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బంది పడుతుంటే ఉన్నవారిలో నుండి ఇంకో ఉపాధ్యాయున్ని వేరే ఊరికి బదిలీ కానివ్వమంటూ విద్యార్థుల తల్లిదండ్రుల తోపాటు విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు ఇట్టి విషయంపై ఎంఈఓ గంగారాం ను వివరణ కోరగా ఒక ఉపాధ్యాయుని దేశాయిపేట నుండి కొల్లమద్ది, కొత్తపల్లి నుండి దేశాయిపేటకు పంపవలసిందిగా అధికారులు నాకు ఆదేశాలు వివరణ ఇచ్చారు.





# తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలి

### - 'యాప్' వినియోగించే విధానాన్ని ప్రొజెక్టర్ ద్వారా వివరించిన మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక): ఎక్కడ కూడా తప్పులు లేకుండా పూర్తి వివరాలను నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ ఆదేశించారు. శనివారం వార్డు ఆఫీసర్లతో, మెప్మా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలో భాగమైన ఇందిరమ్మ ఇండ్లు సంబంధించిన సర్వే చేయాల్సిన విధానాన్ని ప్రొజెక్టర్ ద్వారా వారికి వివరించారు. సర్వే చేయాల్సిన సిబ్బంది మొదటగా తమ సెల్ ఫోన్లో ఇందిరమ్మ ఇండ్లు మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని..యాప్ లో నమోదు చేయాల్సిన వివరాలను వెల్లడించారు. మొదటగా సర్వే చేయాల్సిన వారికి ఇచ్చిన లాగిన్ యూజర్ ఐడి ద్వారా లాగిన్ అవ్వాలని, భాష ఎంపిక చేసుకోవాలనీ అనంతరం డౌన్లోడ్ మాస్టర్స్ డౌన్లోడ్ చేయాలని తద్వారా తాము సర్వే చేయాల్సినటువంటి వివరాలు డౌన్లోడ్ అవుతాయని అందులో తనిఖీ చేయాల్సినటువంటి వివరాలు ఉంటాయని.. వాటిపై క్లిక్ చేయగా పూరించాల్సిన వివరాలు ప్రదర్శింపబడతాయని.. ఇంకా తనిఖీ చేయాల్సిన వివరాలు కోసం టు బి ఇన్స్పెక్టెడ్ ఆక్షన్ పై క్లిక్ చేయగా వివరాలు ప్రదర్శింపబడతాయన్నారు.పూరించాల్సిన వివరాలలో దరఖాస్తుదారుని పేరు, ఆధార్ కార్డు , రేషన్ కార్డు వివరాలు, సెల్ నెంబర్ , దరఖాస్తుదారని కుటుంబ వివరాలు, ఇంటి ఫోటో, ఇంటి పై కప్పు రకం ఇలా పలు వివరాలు పూరించాల్సి ఉంటుందని సిబ్బందికి తెలియజేశారు. ఇట్టి సర్వేని సోమవారం రోజు నుండి ప్రారంభించి 15 రోజులలో పూర్తి



చేయా లని ఆదేశించారు. ఏవైనా సందేహాలు ఉన్నటువంటి ఉన్నట్లయితే తమ దృష్టికి తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.

వాహనాలకు చెత్తను అందించేలా అవగాహన కల్పించాలి..

పారిశుద్ధ్య వాహనాల డ్రైవర్లతో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ శనివారం సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరుగుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా చెత్త ఇవ్వని వారు ఉన్నట్లయితే వారి వివరాలు నమోదు చేసుకోవాలని వారికి ఇంట్లో వెలువడిన చెత్త తడి, పొడి, హానికర చెత్తగా వేరుచేసి ఉదయాన్నే వచ్చే మున్సిపల్ వారి చేత వాహనానికి అందజేసేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసినట్లయితే సిసి కెమెరాల ద్వారా వారిని గుర్తించి మరోసారి బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేయకుండా అవగాహన కల్పించాలన్నారు.

# వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించిన, ఏర్పడకుండా సగం నంబర్లు తొలగించిన కేసులు తప్పవు :సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి

ముస్తాబాద్ డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక):వాహనాలకు నంబర్లు తొలగించిన,ఏర్పడకుండా మార్ఫింగ్ చేసిన చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ సమయంలో నంబర్ ప్లేట్ కనపడకుండా తొలగించబడిన వాహన దారునిపై చీటింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని సి.ఐ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.తేది.06.12. 2024 రోజున ఉదయం ఆరుగంటలకు ముస్తాబాద్ ఎస్.ఐ తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా మహేంద్ర బొల్లెరో వాహనం యొక్క నెంబర్ ప్లేట్ ను ఏర్పడకుంగా రెండు అక్షరాలను తీసేసి నా వాహనం వస్తుండగా పోలీస్ వారు అట్టి వాహనంను ఆపగా దాని డ్రైవర్ కొంచెం దూరంలో పోలీస్ వారిని చూసి ఆపి వాహనంను అక్కడే వదిలి పెట్టి పారిపోగా ఎస్.ఐ అట్టి వాహనం తనిఖీ చేసి సెజ్ చేయగా,వాహన నెంబర్ ప్లేట్ ను ఏర్పడకుండా అక్షరాలు తీసేసి నడుపుతు పారిపోయిన డ్రైవర్ పై చీటింగ్ కేసు నమోదు చేసి విచారిస్తున్నాము అని తెలిపారు. వాహనదారులకు




ముఖ్య గమనిక జిల్లాలో నెంబర్ లేకుండా కానీ నంబర్ ప్లేట్ ఏర్పడకుండా ఏదైనా అడ్డుపెట్టిన, సగం నంబర్లు తొలగించి వాహనం నడిపితే చీటింగ్ కెసులు నమోదు చేయడం జరుగుతుందని సిరిసిల్ల రురల్ సి.ఐ మొగిలి ఒక ప్రకటనలో తెలిపినారు.

## వైఫల్యాలతోనే కాంగ్రెస్ పాలన

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్



దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్07(తెలంగాణ పత్రిక):అనేక వైఫల్యాలతోనే కాంగ్రెస్ పాలన కొనసాగిస్తున్నారని.. కాంగ్రెస్ పాలన వైఫల్యాలను ఎండగడుతూ దుబ్బాక పట్టణ కేంద్రంలో శనివారం బిజెపి ఆధ్వర్యంలో నిరసన సభ నిర్వహించారు.ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ 6 అబద్ధాలు 66 మోసాలతో ప్రజలను మోసం చేసి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు.సంవత్సరం పూర్తయినా అభివృద్ధి లేదని ఎద్దేవా చేశారు. వెంటనే రైతు భరోసా, చేయూత, యువ వికాసం,ప్రజలకు ఎన్నికల హామీలో ఇచ్చిన మిగతా గ్యారంటీలను వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మార్క వరలక్ష్మమ్మ 102 సం.రాలు భౌతిక కాయానికి నివాళులర్పించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు



వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం డిసెంబర్ 07 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏం రాజేంద్రప్రసాద్ యాదవ్ నానమ్మ మార్క వరలక్ష్మిమ్మ గారు 102 సంవత్సరాల వృద్ధురాలు అనారోగ్యంతో ఈరోజు తుది శ్వాసని వదిలారు విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు, పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫేర్ లో కాకతీయ విద్యార్థుల ప్రతిభ



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 07:నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగిన సైన్స్ ఫేర్ లో కాకతీయ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు. కాకతీయ స్కూల్ కు చెందిన (కెవోఎస్) దీక్షిత, గ్రీష్మా అనే విద్యార్థినిలు డయాస్టర్ మేనేజ్ మెంట్ సిస్టం ప్రాజెక్టుపై ప్రదర్శన జిల్లాలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపికైందని పాఠశాల చైర్ పర్సన్ విజయలక్ష్మి తెలిపారు.

## జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న ప్రజా విజయోత్సవాలు :జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 7, తెలంగాణ పత్రిక ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తవుతున్నందున రాష్ట్రంలో అమలు చేస్తున్న 6 గ్యారంటీలు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలందరికీ తెలిసే విధంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల సాంస్కృతిక ప్రదర్శనలు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 19వ తేదీ నుండి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారులచే నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు కొనసాగుతున్నాయని, జిల్లాలోని 15 మండలాలలో గల 57 గ్రామాలలో, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో సాంస్కృతిక ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఉద్యోగాల కల్పన, యువ వికాసం, ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.



## ,బీఆర్ఎస్ వర్కింగ్, ప్రెసిడెంట్ ,రాజన్న సిరిసిల్ల జిల్లా ,ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు ను కలిసిన మాజీ వ్యవసాయ కమిటీ ,



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 7: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోనిరాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ శనివారం రోజుపలు అభివృద్ధి పనుల కోసం సిరిసిల్ల ఎమ్మెల్యే హైదరాబాదులోని కేటీఆర్ నివాసంలో కలసి చర్చించారు తన కూతురు పూజిత సాయిసాఫ్ట్వేర్ కం పెనీలోఉద్యోగం సాధించిందని ఆయనను ప్రత్యేకంగా అభినందించారు

## గంభీరావుపేట హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 7) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో పాల్గొన్న ఇందు ఐక్యవేదిక సభ్యులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై చేసిన దాడుల కు నిరసనగా ఈ ర్యాలీ నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమం మినీ ట్యాంక్ బండ్ నుండి గాంధీ చౌక్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వచ్చారు హిందుత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు హిందు వుల స్వేచ్ఛకు భంగం కలిగించేలా చేసినవారిని వదిలిపెట్టేది లేదని హిం దువులపై మళ్లీ ఇలాంటి ఘటనలు జరిగితే ఉపేక్షించేది లేదని హె చ్చరించారు హిందువులపై మళ్లీ ఇలాంటి ఘటనలు జరుగుతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ రాజు పంతులు పత్తి స్వామి పెద్దవేని వెంకట యాదవ్ విజేందర్ రెడ్డి లక్ష్మణ్ నాగరాజు గౌడ్ కోడే రమేష్ డాక్టర్ సత్యనారాయణ గుర్రపు నాగరాజు గౌడ్ శ్రీనివాస్ శంకర్ రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు

## పోచారం ప్రాజెక్టు ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం:-మంత్రి జూపల్లి కృష్ణారావు




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7:ప్రకృతి ఒడిలో సేదతీరేందుకు వచ్చే పర్యాటకుల కోసం పోచారం ప్రాజెక్టును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని, టూరిజం ప్రమోషన్ లో భాగంగానే ఈ ప్రాజెక్ట్ ను సందర్శించినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ఎంపీ సురేష్ షెట్కర్ , కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తో కలిసి పోచారం జలాశయంలో బోటింగ్ చేశారు. ఐలాండ్ వరకు బోటు లో ప్రయాణించారు. ఐలాండ్ లో కాటేజీల నిర్మాణాలను చేపట్టి, బోటింగ్ ఏర్పాట్లు చేస్తే పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మంత్రికి వివరించారు.

## కామారెడ్డి అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి పాలాభిషేకం

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7: శనివారం పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి మున్సిపల్ కార్యాలయంలోని, ముందు పాలాభిషేకం చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ప్రత్యేక నిధులు కేటాయించి కామారెడ్డి నియోజకవర్గ ఒకేసా అభివృద్ధికి తోడ్పడుతూ అందిస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ శనివారం కామారెడ్డి లో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలభిషేకం కార్యక్రమంలో ఆమె అన్నారు, ప్రత్యేక నిధులను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.రూ. 27 కోట్లను ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సీఎంతో మాట్లాడి మంజూరు చేయించారు అని తెలియజేశారు కామారెడ్డి పట్టణ ప్రజలు, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో, వైస్ చైర్పర్సన్ ఉర్దొండ వనిత రవి, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా స్ఫూర్తితో పోటీలలో విజయం సాధించాలి:జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 7, తెలంగాణ పత్రిక :క్రీడాకారులు తాము పాల్గొనే పోటీలలో క్రీడాస్ఫూర్తితో ఆడి విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలో భాగంగా శనివారం ఆసిఫాబాద్ మండలంలోని వట్టివాగు, ఆర్ %఑% ఆర్ కాలనీ (పాడింబండ) గ్రామాలలో గ్రామపంచాయతీ స్థాయి సి.ఎం. కప్-2024 క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి.ఎం. కప్-2024 క్రీడా పోటీలను గ్రామపంచాయతీ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలలో నిర్వహించి ఆయా స్థాయిలలో ఉత్తమ ప్రతిభతో మెరుగైన ప్రదర్శన ఇచ్చిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు ఆటలలో గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని, తమ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని తెలిపారు. జిల్లాలో క్రీడాకారులకు కొదువ లేదని, జాతీయ స్థాయిలో జిల్లా క్రీడాకారులు రాణిస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది క్రీడా రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ క్రీడాభివృద్ధి అధికారి మీనారెడ్డి, పి.ఈ.టి.లు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఆరుగ్యారంటీలపై సాంస్కృతిక సారధుల ప్రజాపాలన కళా యాత్ర.....



సిరిసిల్ల, డిసెంబర్ 07.(తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల పై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజా పాలన కళా యాత్ర తేది 19-11-2024 నుండి ఈరోజు వరకు 19 రోజులు చేపట్టిన కళా యాత్ర చివరి రోజు సిరిసిల్ల అర్బన్ లోని పెద్దూర్, ముష్టిపల్లి, చంద్రంపేట లో కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుంది గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ నెలక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగింది, రైతులకు ఎకరాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది,మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణి%శ%చాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణి%శ%చాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని రాష్ట్రము లో ప్రారంభం చేయడం జరిగింది ప్రభుత్వం ఏర్పడిన మొదటి స%శ%వత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గడ్డం దేవయ్య, గుగ్గిళ్ల పర్శరాములు, వంతడుపుల గణేష్, , పుడూరు సంజీవ్, అంతడుపుల ధూన్ని, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, పట్టణ ప్రజలు మహిళా సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి బారి చేరికలు, రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేస్తాం



మేడిపల్లి, భీమారం. డిసెంబర్ 7 (తెలంగాణ పత్రిక) ఉమ్మడి మండలా లకు చెందిన పలువురు ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసంలో, ఆది శ్రీనివాస్ సమక్షంలో కుందారపు జలంధర్ (మాజీ జడ్పీటీసీ), కుందారపు అన్నపూర్ణ రవీందర్ (మాజీ ఎంపీపీ), మకిలి ఇజ్మాయిల్ (మాజీ ఎంపీపీ), బొంగోని రాజగౌడ్ (మాజీ సర్పంచ్ మేడిపల్లి), గడ్డం నారాయణ రెడ్డి (మాజీ సర్పంచ్ కట్లకుంట), అంగడి ఆనంద్ (మాజీ సర్పంచ్ వెంకటరావుపేట), బాలసాని లహరిక మారుతి గౌడ్ (మాజీ సర్పంచ్ రాగోజిపేట), ఉత్కం అజయ్ గౌడ్ (సింగిల్ విండో డైరెక్టర్ వెంకట్రావుపేట), రావు శ్రీనివాస్ (టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు), రాజయ్య (మాజీ ఉపసర్పంచ్ మేడిపల్లి), వేములవాడ గంగారాజం (సింగల్ విండో డైరెక్టర్), మేడిపల్లి మండల బీజేపి వైస్ ప్రెసిడెంట్ దోనిపాల శంకర్, తోపారపు బాలకృష్ణ, చిట్యాల గణేష్, మకిలి నారాయణ, సురేష్, ప్రణయ్, రాకేష్, శేఖర్, నరేష్ బాబు, తిరుపతి, రాజేష్, రాజేందర్, ఆనంద్, లక్ష్మీనర్సయ్య, హరీష్, శశి, రాజం, బాలకృష్ణ, గంగారాజం, లక్ష్మీరాజం, రవి, లక్ష్మణ్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన నాయకులను మా ట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మీలో చిన్నపెద్ద తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం మండలాల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ కానుగంటి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా కమిషన్ దృష్టి సారిస్తుంది

### రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేశ్వర్

కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 7, తెలంగాణ పత్రిక :రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా విద్యా కమిషన్ ప్రత్యేక దృష్టి సారిస్తుందని రాష్ట్ర విద్య కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేశ్వర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్యావ్యవస్థ బలోపేతం, మౌలిక వసతుల కల్పనపై పాత్రికేయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో వివిధ యాజమా న్యాల పరిధిలో గల పాఠశాలలను సందర్శించడం జరిగిందని, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యా లయా లలో విద్యార్థులకు అందిస్తున్న బోధన, వసతుల కల్పన అంశాలపై రాష్ట్రమంతా పర్యటించి ప్రభుత్వానికి నివేదికలు అందించడం జరుగుతుం దని తెలిపారు. సుమారుగా 600 గురుకులాలు ప్రైవేట్ భవనాలలో కొనసాగుతున్నాయని విద్య కమిషన్ దృష్టికి వచ్చిందని తెలిపారు. విద్యావ్యవస్థ బలోపేతం కొరకు డి. ఎస్. సి. ద్వారా ఉపాధ్యాయులను నియ మించడం, సబ్జెక్టుల వారీగా బోధించేందుకు ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం జరిగిందని తెలిపారు. అన్ని ప్రభుత్వ గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన రుచికరమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అన్ని జిల్లాలకు రెగ్యులర్ జిల్లా విద్యాధికారులను నియమించేందుకు కమిషన్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హాజరు రిజిస్టర్ లను పరిశీలించడం జరుగుతుందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రైవేట్, కార్పొరేట్లకు ధీటుగా నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందేలా, వారికి అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని తెలిపారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వర్గ విస్తరణ లో వేములవాడ బీసీ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి చోటు కల్పించాలి




రాజన్న సిరిసిల్ల,తెలంగాణ పత్రిక . సెప్టెంబర్ 07: జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తాను...మాట్లాడుతూ, అనునిత్యం ప్రజల కష్టసుఖాల్లో పలుపంచుకునే రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం బీసీ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మంత్రి వర్గం లో చోటు కల్పించాలని కోరారు.అదేవిధంగా, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ రానున్న పార్లమెంట్ సభలో బీసీల కోసం బీసీ బిల్లు పెట్టాలని,తన గొంతు పార్లమెంట్ లో వినిపించాలని కోరడం జరిగింది. ఇట్టి సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బిల్ల వెంకట్రాములు, జిల్లా అధికార ప్రతినిధి కొర్కల్ల రమేష్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుర్శెట్టి చారి, జిల్లా కార్యదర్శి సిలివేరి మల్లేశం ముస్తాబాద్ మండల అధ్యక్షులు బైతి నవీన్ , ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు పెద్దోళ్ల బాలయ్య, గంభీరావుపేట మండల అధ్యక్షులు, కాల్వ ప్రసాద్ తదితరులు బిసి నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను సీజ్




వెల్దుర్తి ప్రతినిధి డిసెంబర్ 07 తెలంగాణ పత్రిక:మండల పరిధిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా వాల్టా చట్టాన్ని తూట్లు పొడుస్తూ తమ ఇష్టారాజ్యంగా మట్టిని తరలిస్తున్నట్లు స్థానికుల సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు హల్దీ వద్దకు చేరుకుని అక్రమ మట్టిని తరలిస్తున్న మూడు టిప్పర్లు ఒక హిటాచిని స్వాధీనపరచుకొని సీజ్ చేయడం జరిగిందని రెవెన్యూ అధికారులు తెలిపారు. మెదక్ జిల్లా మాసాయిపేట మండలం బొమ్మారం హల్దీ వాగు శివారులో నుండి అక్రమంగా గత వారం రోజులుగా మట్టిగా తరలిస్తూ అక్రమ వ్యాపారులు సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి నీ కొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు .ఒక హిటాచి సహాయంతో మూడు టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు గ్రామ మాజీ సర్పంచ్ శంకర్ సమాచారం మేరకు వీటిని పట్టుకొని పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందని ఒకే నంబర్ తో రెండు వాహనాలు నడిపిస్తున్నారని పోలీసులు తెలిపారు దీంతో వాహనాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవాలు



దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్07(తెలంగాణ పత్రిక):బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పట్టే ముర్రుపాలు శిశువుకు ఎంతో పౌష్టికరమని, డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ నర్సమ్మ అన్నారు.శనివారం రాయపోల్ మండలం గొల్లపల్లి అంగన్వాడి కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతాలు, అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడి నేటి సమాజంలో పుట్టిన బిడ్డలకు తల్లిపాలు ఇవ్వడంలో మొహమాట పడుతున్నారని, అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని తెలిపారు.ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం ప్రారంభించినప్పటికీ తల్లిపాలు బిడ్డకు పడుతూనే ఉండాలని తెలిపారు. బిడ్డకు పుట్టిన వెంటనే పట్టిన తల్లి పాలు మొదటి టీకాలుగా పని చేస్తాయన్నారు. శిశు మరణాలు తగ్గించాలంటే తప్పనిసరిగా పిల్లలకు తల్లిపాలు అందించాలన్నారు. తల్లిపాలు తాగే పిల్లలలో వికాసం, అభివృద్ధి పోత పాలు తాగే పిల్లల కంటే అధికంగా ఉంటుందన్నారు. పోత పాల వలన పిల్లలు వ్యాధుల బారిన పడే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. తల్లిపాలు బిడ్డ దీర్ఘకాలిక అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. గర్భిణీ మహిళలకు అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్యవంతమైన పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు.భారత దేశంలో చాలా మంది గర్భిణీ మహిళలు మామూలు సమయంలో తీసుకునే ఆహారాన్ని గర్భిణీ సమయంలో కూడా తీసుకుంటున్నారని అనేక సర్వేలు తెలిపాయన్నారు. దానివల్ల శిశుమరణాలు పెరుగుతున్నాయని, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండలం లేదన్నారు. అలాగే గర్భిణీ మహిళలు ప్రతిరోజు పాలు, గుడ్డు, పప్పు, ఆకుకూరలు, మాంసం వంటి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. వైద్యుల సూచనల మేరకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మానసికంగా ఎంతో దృఢంగా ఉండాలని అనవసరమైన ఆలోచనలు పెట్టుకుంటూ మానసికంగా బాధ పడొద్దు అన్నారు. శరీరానికి అలసట కలిగించే కష్టతరమైన పనులను చేయవద్దని ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని తెలియజేశారు. మీరు ప్రతిరోజు తీసుకునే ఆహారం కంటే అధిక మొత్తంలో గర్భిణీ మహిళలు ఆహారం తీసుకోవాలని మీరు తీసుకునే ఆహారం మీదనే కడుపులో పెరుగుతున్న శిశువు పెరుగుదల, ఆరోగ్యం ఆధారపడి ఉంటుందన్నారు. గర్భిణీ మహిళలు అందరూ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా సమతులా హారం తీసుకుంటూ పుట్టబోయే బిడ్డలకు కచ్చితంగా తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, ఏఎన్ఎం మాధవి, ఆశ వర్కర్లు సుజాత,వనజ,సిఏ సుమలత, తదితరులు పాల్గొన్నారు.

## రేపు ప్రజావాణి రద్దు..

### - మంగళవారం ఉంటుందని కలెక్టర్ వెల్లడి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక): డిసెంబర్ 9 సోమవారం రోజు వ్యవసాయ మరియు ఉద్యాన శాఖలకు చెందిన క్రిషికల్ప మరియు "అగ్రిసినర్జీ 2024" కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నందున ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మంగళవారం నాటికి వాయిదా వేసినట్టు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. గమనించి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి రావాలనుకునే వారు మంగళవారం నిర్భహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి సమస్యల పరిష్కారానికి అర్జీలు పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలను కోరారు.

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి. డిసెంబర్ 07 సైన్స్ ఇన్నోవేషన్ఎగ్జిబిషన్స్ భవిష్యత్ తరాలకు పునాదులు లాంటివని జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన ఇన్నోవేషన్, సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్ ముగింపుశనివారం సాయంత్రంతో ముగిసాయి. ఇన్నోవేషన్,సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు వేరువేరుగా నిర్వహించిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి రాష్ట్రీయ స్థాయిలో నిర్వహించే సైన్స్ ఫెయిర్ కార్యక్రమాల్లో వీరికి అవకాశం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్న మేధస్సును పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతా యని,ఆయన ఎంతగానో అన్నారు. మొదటి , రెండవ రాష్ట్రస్థాయి స్థానం సాధించానా. విద్యార్థులకు ప్రెసిడెంట్ కిరణ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ఉమెన్ కబడ్డీ పోటీలకు విద్యార్థిని ఎంపిక



ఇల్లంతకుంట – డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక) మండలంలోని రహీమ్ ఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వైష్ణవి అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంధగార్, వ్యాయామ ఉపాధ్యాయుడు మామిడి శ్రీనివాస్, ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యర్యంలో సీనియర్ ఉమేన్ విభాగంలో జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరచిన వైష్ణవి రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యారని, ఈ నెల. 7,8,9 వరకు హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.

## నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 7( తెలంగాణ పత్రిక)మండలంలోని నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ చంద్రు తండా యొక్క గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన వాగ్దానం,ప్రజల యొక్క కోరికమేరకు,నూతన గ్రామ పంచాయతీని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ చంద్ర తండావాసులు గత ప్రభుత్వ హాయంలో అనేక మార్లు పోరాటం చేసిన కానీ ఏర్పడని గ్రామపంచాయతీ ప్రజా పాలనలో సంవత్సరం తిరగకుండానే నూతన గ్రామపంచాయతీ తీసుకురావడం జరిగిందని తెలిపారు. కొత్త గ్రామపంచాయతీని ప్రతి ఒక్కరూ నేర్పుతో అభివృద్ధి చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పీసీసీ సభ్యులు దస్రు నాయక్,అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, బండారు వెంకన్న,బండారు దయాకర్,గంధసిరి శ్రావణ్, అధికారులు ఎంపీడీవో క్రాంతి, ఎంపీ ఓ హరి ప్రసాద్ రావు, పంచాయతీ కార్యదర్శి శైలజ, నాగార్జున మరియు గ్రామ ప్రజలు భూక్య శ్రీనివాస్, రవి ,రాజు, లాలు ,సుక్య భాస్కర్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర భవిష్యత్తు ఆస్తి విద్యార్థులే

## విద్యాభివృద్ధికి అనేక చర్యలు.. గురుకులల్లో ప్రత్యేక మార్పులు..

**- ఐదువేల కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ళు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం -ఏడాది పాలన ప్రోగ్రెస్ రిపోర్ట్ తెలంగాణ సమాజం ముందు ఉంచుతాం -రాష్ట్ర రవాణా, బిసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్- స్టేట్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీటిలో పాల్గొన్న మంత్రి**



గజ్వేల్ ప్రతినిధి, డిసెంబర్ 07, (తెలంగాణ పత్రిక): రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అన్ని సౌకర్యాలు సమకూర్చి విద్యార్థుల్లో నైపుణ్యం పెంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడాలనే లక్ష్యంతో విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే గురుకులాల్లో సౌకర్యాలు మెరుగుపరుస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని విధాల సౌకర్యాలను పెంచుతున్నట్లు పేర్కొన్నారు. వర్గల్ మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో స్టేట్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమంలో శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరితో కలిసి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలలు 25వేల స్కూళ్లకు రూ 1100 కోట్ల తో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, గురుకులాల్లో మెస్ చార్జీల పెంపు, ఐదువేల కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డైటీషియన్ సలహాతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, గురుకుల సెక్రటరీలతో మెను ఏర్పాటు చేస్తామని వివరించారు. ఫుడ్ పాయిజన్ కాకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఇలాంటి చర్యలు పునరావతమైతే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.

**కష్టపడి చదువుతేనే ఉజ్వల భవిష్యత్తు**

విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. అన్నిట్లో నంబర్ వన్గా ఉండడానికి ప్రతి విద్యార్థి టార్గెట్ పెట్టుకోవాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి క్రీడల్లో, చదువుల్లో ముందు నిలవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ఆస్తిగా విద్యార్థుల్ని ప్రభుత్వం గుర్తిస్తుందని మంత్రి పేర్కొన్నారు. వచ్చే సంవత్సరం క్రీడలు గురుకులాలలోనే కాకుండా బయట జరిగే జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో విద్యార్థులు పాల్గొనే విధంగా రాణించాలన్నారు. తమ ప్రభుత్వం విద్యతోపాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్, రూ 500 గ్యాస్, పథకాలతో పాటు ఉచిత ప్రయాణంలో భాగంగా ఇప్పటివరకు 116 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని అన్నారు. తమ ప్రభుత్వం ఏడాదికాలంగా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రోగ్రెస్ రిపోర్ట్ ను తెలంగాణ సమాజం ముందు ఉంచుతామని మంత్రి పేర్కొన్నారు.



**చదువు, క్రీడలు, కలలుపై ఆసక్తి అవసరం, కలెక్టర్**

అంతకుముందు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి మాట్లాడుతూ తనకు క్రీడల పట్ల ఆసక్తి ఉందని తను చదువుకునే సమయంలో క్రీడల్లో పాల్గొనే ఆసక్తి బాగా ఉండేదని కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. చదువుతోపాటు క్రీడలు ఇతర కళల్లో ఆసక్తిని విద్యార్థులు పెంచుకోవాలని దీనిని గుర్తించి తల్లిదండ్రులు ఆయా రంగాలలో ఉత్సాహమున్న పిల్లలని ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి క్రీడాకారులు నాలుగు రోజులపాటు స్టేట్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్లో పాల్గొన్నారని కలెక్టర్ వివరించారు. గెలుపోటములు ప్రధానం కాదని క్రీడల్లో పాల్గొనడం స్ఫూర్తిగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. అనంతరం విజేతలకు మంత్రి పొన్న ప్రభాకర్ బహుమతులను ప్రధానం చేశారు.

## కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్

# అభివృద్ధి యే ప్రభుత్వ ధ్యేయం

### -మెగా టెక్స్ టైల్ పార్కు భూ నిర్వాసితులకు ఇళ్ల పట్టాల పంపిణీలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య












హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 7 (తెలంగాణ పత్రిక):కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యముగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ భూ నిర్వాసితుల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముందుగా మెగా టెక్స్ టైల్ పార్క్ ను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో మంత్రి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం లక్కీ డ్రా ద్వారా 863మంది భూ నిర్వాసితుల లబ్ధిదారులకు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే కాకుండా ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశలు కల్పించాలనే పట్టుదలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. వరంగల్ నాగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి 5వేల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. మెగా టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఏయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికి సరిగ్గా ఏడాది పూర్తి అయిందని, ఈ ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మన ముందే ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. కేంద్రం నుండి రావాల్సిన నిధులను తీసుకువచ్చేందుకు స్వయంగా సీఎం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలుస్తున్నారని, గత ప్రభుత్వ పాలకులు ఎనాడైనా రాష్ట్ర సమస్యల పై ఢిల్లీకి వెళ్లిన సందర్భాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద ప్రజల స్వంత ఇంటి కల నెరవేరుతోందని వెల్లడించారు. పరకాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీ నిధుల నుండి రూ. 60లక్షల రూపాయలు కటాయించినట్లు వివరించారు. ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి.... ప్రజా పాలనకు ప్రజల అండ దండలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## విప్ర బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ లో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య











హనుమకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 7 (తెలంగాణ పత్రిక)గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంటలో నిర్మించిన విప్ర బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి సీఎం కప్ పోటీలను ప్రారంభించిన నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు

నర్సంపేట డిసెంబర్ 7( తెలంగాణ పత్రిక ప్రతినిధి):వరంగల్ జిల్లా నర్సంపేట్ నియోజకవర్గం ఖానాపూర్ మండలం అశోకనగర్ గ్రామలో సైనిక్ స్కూల్ ఆవరణంలో సీఎం కప్ ప్రారంభించిన తక్కల్లపల్లి రవీందర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామస్థాయి యువకులలో బాల బాలికలో ఉండే క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడమే ఈ సీఎం కప్ లక్ష్యమని గెలుపోటములు సహజమని గెలిచిన ఓడిన క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు . ఇట్టి కార్యక్రమంలో డి వై ఎస్ ఓ సత్యవాణి , ఎంపీడీఓ భారతి , ఎంఈఓ శ్రీదేవి , సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేందర్ , ఎం పి ఓ సునీల్ గ్రామ కార్యదర్శి జనార్దన్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న బీసీ సెల్ అధ్యక్షులు కదురు సారయ్య వ్యాయామ ఉపాధ్యాయులు యట రవికుమారు సుభద్ర బొంపల్లి అనిల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్ వాడపల్లి రాజు మక్కా వినోద్ నడిపల్లి భారత్ వాడపల్లి రాజు పలువురు పి ఈ టీ లు కార్యకర్తలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగం-సర్వ శ్రేష్టం

### రాజ్యాంగం పై ఐక్యవేదిక ఆధ్వర్యంలో అవగాహన.



తెలంగాణ పత్రిక)నెల్లికుదురు డిసెంబర్ 7:భారతరత్నడా.భీమ్రావు రామ్ జీ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని భారత రాజ్యాంగంపై బహుజన చైతన్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం స్థానిక జి జె సి ఆవరణంలో అవగాహన సమావేశం నిర్వహించారు.దీనికి మండల మేజిస్ట్రేట్-తహసిల్దార్ కోని చింతల రాజు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిర్ర రమేష్ బాబు, ఎంపీ ఓ బానోత్ పద్మ,మోడల్,జెడ్ పి హెచ్ ఎస్, గౌట్ హైస్కూల్ హెచ్ఎం లు ఉపేందర్ రావు, ఎం రవి,జీవన్, కెవిపిఎస్ రాష్ట్ర నేత స్కైలాబ్ బాబు వివిధ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు.భారత రాజ్యాంగ పీఠిక పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తో పాటు పలువురు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే సర్వ శ్రేష్టమైనదన్నారు.దీనిని రాసిన అంబేద్కర్ అందరివాడని కొనియాడారు.రాజ్యాంగ ప్రతిష్టను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు.కార్యక్రమంలో ఐక్య వేదిక నాయకులు జెల్ల వెంకటేష్,బాలాజీ,హెచ్ మహేందర్,ఇసంపెల్లి సైదులు,బాబుగౌడ్, దాసరి ప్రకాష్,ఉప్పలయ్య,మాదరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చిలివేరి దేవదాస్ 05 వర్ధంతి సందర్భంగా దుప్పట్లు పంపిణీ





బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 07 తెలంగాణ పత్రిక:కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో పేదవారికి దుప్పట్లు పంపిణీ చేసిన కార్యక్రమం నిర్వహించిన చిలివేరీ దేవదాస్ 5వ.వర్ధంతి సందర్భంగా సతీమణి చిలివేరి యమున మనుమడు,మనుమరాలు జ్ఞానేశ్వర్,శ్రీదీప్తి పేదవారికి దుప్పట్ల పంపిణి చేయడం జరిగింది.

## మాస పత్రిక ఆవిష్కరణ..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 7 బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదిపత్య ప్రతిఘటన సామాజిక మాసపత్రికను కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు శనివారం స్థానిక కళాశాల లో ఏర్పాటుచేసిన రాజ్యాంగం పై అవగాహన వేదికపై పలువురితో కలిసి ఆవిష్కరించారు.కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ ఎం ఎం రవి, మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జిల్లా నాయకులు మందులు మహేందర్ ఇసంపల్లి సైదులు బాబుగౌడ్ తొట యాకయ్య అశోక్ పాల్గొన్నారు.

## 100 శాతం రిక్రూట్మెంట్ చేయాలి..
## బి ఎడ్ నిరుద్యోగుల సంఘం వినతి.



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 7: స్కూల్ అసిస్టెంట్లను 100శాతం డైరెక్టు రిక్రూట్మెంట్ చేయాలని కోరుతూ జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టెప్పో,డిఇఒ లకు శనివారం ఆ సంఘం రాష్ట్ర నాయకులు పాండు,కోటగిరి కిరణ్ గౌడ్,వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బీఎడ్ నిరుద్యోగుల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్లకు డిఇ ఒ లకు వినతి పత్రాల అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో చట్ల శ్రీనివాస్,ఐలేశ్వర్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రగతి సేవా సమితి -మహిళలకు చేయూత..
## పలువురికి రూ.1,00000 రుణం అందజేత..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 7:మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో వివిధ గ్రామాల మహిళలకు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల జాన్ రూ.1,00000 రుణం అందజేశారు.సంబంధిత లోన్ తో కూరగాయలు, కిరాణా షాపులు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. కాగా రాజుల కొత్తపల్లి రూ.30,000లు ,నైనాల రూ.20,000లు,నర్సింహులు గూడెం,20,000లు చిన్న నాగారం 30,000లు చొప్పున ఇద్దరిద్దరికి పంపిణీ చేశారు.కార్యక్రమంలో మండలక-ఆర్డినేటర్ చెడుపాకవెంకన్న, గ్రామ కోఆర్డినేటర్లు సంధ్యా,మహేశ్వరి,మహీంద్రా,సుమలత, లబ్దిదారులు, సునిత, కేతమ్మ, నాగమ్మ, ద్రాక్షాయణి, నాగలక్ష్మి, సరిత,పాల్గొన్నారు.

## క్రీడా పోటీలతో ప్రతిభావంతుల గుర్తింపు..
## ఇన్చార్జి హెచ్ఎం నరేందర్.
## కోమటిపల్లి లో సీఎం క్రీడా పోటీలు ప్రారంభం.



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 7: సీఎం కప్ క్రీడా పోటీలతో గ్రామస్థాయి ఆటల్లో ప్రతిభావంతులను గుర్తించవచ్చని ఇన్చార్జి హెచ్ఎం ఇల్లెందుల నరేందర్ అన్నారు. మండలంలోని కోమటిపల్లి హై స్కూల్లో ఆ జిపి ఆధ్వర్యంలో సీఎం కప్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలతో జాతీయత భావం ఐక్యత మానసిక ఉల్లాసం దేహదారుఢ్యం పెంపొందుతాయన్నారు.పిఇటి మధుకర్ క్రీడలు నిర్వహించి ప్రతిభావంతులను మండల స్థాయికి ఎంపిక చేశారు.కార్యక్రమంలోఎఎపిసి చైర్మన్ కొట్టం చామంతి యాక మూర్తి,పంచాయితీ కార్యదర్శి జాఫర్, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం

పాలకుర్తి , డిసెంబర్ 07(తెలంగాణ పత్రిక): శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి ని పురస్కరించుకుని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యశ్వర స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవం శనివారం అంగ రంగ వైభవంగా జరిగింది.హొ చండిక అమ్మవారిహొ ఆలయంలో కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణలహొ మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు , సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డివిఆర్ శర్మ,దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు , సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.హొ



# మాదాపూర్ 107 డివిజన్ నూతన అధ్యక్షుడిగా దేవవత్ నగేష్





- పార్టీ కోసం కష్టపడ్డ వాళ్ళని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మర్చిపోదు
- సురేష్ నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ ఎప్పుడు ఉంటుంది:ఎంబీసీ చైర్మన్ జెర్రీపెట్టి జైపాల్
- సురేష్ నాయక్ ఆశయాలతో మాదాపూర్ 107 డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తాము
- సురేష్ నాయక్ సతీమణి లక్ష్మీ ప్రసన్న. అన్నయ్య సురేష్ నాయక్ అకాల మరణం మా కుటుంబానికి తీరని దుఃఖం నాగేష్
- 107 డివిజన్ నూతన అధ్యక్షుడీ గా మా అన్నయ్య ఆశయ సాధనకై అనునిత్యం ప్రజాసేవలో ఉంటాను:నాగేష్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక):శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ నూతన అధ్యక్షుడిగా దేవవత్ నగేష్ ని కాంగ్రెస్ పార్టీ నియమించిన సందర్భంగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా. ఏంబిసీ చైర్మన్ జెరిపేటి జైపాల్. మరియు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు. రఘునందన్ రెడ్డి. హాజరు అయ్యారు మాదాపూర్ డివిజన్ దివంగత నాయకుడు సురేష్ నాయక్ సతీమణి దేవవత్ లక్ష్మి ప్రసన్న, మాట్లాడుతూ ప్రజాసేవనే తన లక్ష్యంగా భావించి ఎల్లప్పుడూ ప్రజల్లో ఉండే వ్యక్తి తన భర్త సురేష్ నాయక్ అని అలాంటి తన భర్త ఆశయాలకై మాదాపూర్ 107 డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తాము, తన భర్త సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ తన కుటుంబంలో ఒకరైన సురేష్ నాయక్ సోదరుడు నాగేష్, నీ మాదాపూర్ 107 డివిజన్ కి అధ్యక్షుడి గా నియమించడం సంతోషంగా ఉందని తన అన్న సురేష్ నాయక్,లా నాగేష్, కూడా ప్రజాసేవలో ఉండేవాడని తన అన్న ఆశయ సాధన కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తి అని అన్నారు, తదనంతరం నూతనంగా మాదాపూర్ 107 డివిజన్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన నాగేష్, సురేష్ నాయక్ చిత్రపటానికి పూల మాలలు వేసి. నివాళులర్పించి ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు నగేష్ మాట్లాడుతూ అన్నయ్య సురేష్ నాయక్ అకాల మరణం మా కుటుంబానికి తీరని దుఃఖం మిగిల్చింది అంటూ మాదాపూర్ డివిజన్ లో తన అన్న చేసినటువంటి సేవలను స్మరించుకుంటూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం పాటు పడిన వ్యక్తి అని కుటుంబ సభ్యులతో తక్కువగా ఉండీ నిత్యం ప్రజల్లో ఉన్నటువంటి సందర్భాలే ఎక్కువని తన జీవితం లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నో కార్యక్రమాలను చూరుకుగా పాల్గొంటూ సేవలు చేసినటువంటి వ్యక్తి అని గత బిఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉన్న సమయంలో కూడా ఎన్నో అవమానాలను సైతం ఎదురుకొని కాంగ్రెస్ పార్టీ ని వీడకుండా మాదాపూర్ లో పార్టీ ని నిలబెట్టిన వ్యక్తి సురేష్ నాయక్ అని అన్నారు మా కుటుంబానికి పెద్ద దిక్కు అయినా వ్యక్తి ఈ రోజు అకస్మాత్ గా మా నుండి దూరమవ్వడం మా దురదృష్టం అని ఒక గొప్ప వ్యక్తి తమ్ముడిగా ఉండడం నా జన్మ జన్మ ల అదృష్టం. అని మా మాకుటుంబంలో సురేష్ నాయక్ అంటే నే ఎంతో గౌరవమైన వ్యక్తి ప్రేమ అభిమానాలను ఆప్యాయతలను పంచిన వ్యక్తి అలాంటి వ్యక్తి నీ కోల్పోవడం ఆ తర్వాత కుమారుడి మరణం తట్టుకోలేక మా అమ్మ కూడా మా నుండి దూరమవ్వడం తట్టుకోలేని విషయం అని అన్నారు అదేవిధంగా మా అన్న సురేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి. పార్టీ తరపున కుటుంబానికి అండగా ఉండాలని తన తమ్ముడినైనా నన్ను గుర్తించి కాంగ్రెస్ పార్టీ 107 మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా నియమించడం చాలా సంతోషంగా ఉందని నా పై నమ్మకం ఉంచి అప్పజెప్పిన ఈ పదవికి వన్నె తెస్తానని తన అన్న హృదయం లో పెట్టుకున్న ఆశయ సాధనకై అనునిత్యం ప్రజల్లో ఉంటాను 107 డివిజన్ లోని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ. ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని తెలియజేశారు ఏది ఏమైనా మాదాపూర్ డివిజన్ లో తనకు అప్పజెప్పిన పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని తెలిపారు ఏంబిసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ మాట్లాడుతూ మాదాపూర్ డివిజన్ దివంగత నాయకుడు సురేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో శ్రమించిన వ్యక్తి అనునిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం డివిజన్ ప్రజలకోసం తపించిన వ్యక్తి అని అలాంటి వ్యక్తి మన మధ్యలో లేకపోవడం చాలా భాదకరం అని అన్నారు అయితే ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని తెలిపారు అదే ఉద్దేశం తో సురేష్ నాయక్ తమ్ముడైన దేవవత్ నగేష్ కి మాదాపూర్ దివిజఎన్ అధ్యక్షుడి బాధ్యతను అప్పజెప్పటం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏంబిసీ చైర్మన్ జెరిపేటి జైపాల్.శేరిలింగంపల్లి కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డీ.అల్విన్ కాలని అధ్యక్షుడు మారెళ్ళ శ్రీనివాస్. నియోజక వర్గ ఓబిసీ చైర్మన్ హరి. హనీఫ్.సద్దాం.ప్రేమ్.సాయిరాజ్.నరేష్.సదర్.లక్ష్మి ప్రసన్న.సురేష్ లు పాల్గొన్నారు..

## క్రమశిక్షణ, నిజాయితీతో విధులు నిర్వహించాలి
## పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితులకు భరోసా కల్పించాలి
### - అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్07 (తెలంగాణ పత్రిక):ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా క్రమశిక్షణతో కూడిన నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజల మన్ననలు పొందుతారని అడిషనల్ డీసీపీ యస్.మల్లారెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రొబిషనరీ సివిల్ కానిస్టేబుల్ లకు రైటర్ , కోర్టు డ్యూటీ, భరోసా, సఖి, షి టీమ్ , రిసెప్షన్, సిసిటిఎన్ఎస్, బీట్ సిస్టం, వాహనాలు తనిఖీ, కార్డన్ సెర్చ్, డయల్ 100 కాల్స్ , ఔట్ డోర్ ట్రైనింగ్, బందోబస్తు జిల్లా పోలీస్ కార్యాలయంలోని వివిధ విభాగాల గురించి ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఐటీ కోర్ సిబ్బంది శిక్షణ ఇవ్వడం జరిగిందని అడిషనల్ డీసీపీ తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు. మీరు పోలీస్ కాక ముందు బాధితుడికి పోలీస్ ఏలాంటి న్యాయం కావాలని ఆశించారో… ఇప్పుడు మీ నుండి బాధితులు ఆ విధంగా న్యాయం కావాలని ఆశిస్తారని… వాటిని నెరవేర్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. విధినిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిన ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని…మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసుల ముఖ్య విధి ప్రజల ధన,మాన, ప్రాణ, రక్షణ ధ్యేయంగా పనిచేయాలిపోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. నేరాల నియంత్రణ కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఐటీ కోర్ సిబ్బంది, శ్రీకాంత్, రాజిరెడ్డి, స్వామి, రమేష్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇనుప సామాన్ దుకాణం పే తక్షణమే చర్య తీసుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం అందజేత
- బీఎస్పీ నాయకుడు బుర్రి సాగర్



నర్సంపేట డిసెంబర్ 7( తెలంగాణ పత్రిక ప్రతినిధి) బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా నర్సంపేట తనుగుల రామచంద్రు నర్సంపేట మండల అధ్యక్షుడు బిఎస్పి ఆధ్వర్యంలో నియోజకవర్గం మున్సిపాలిటీ కేంద్రమైన నర్సంపేట నుండి నల్లబెల్లి వరకు వివిధ గ్రామాలను కలుపుతూ వెళ్లే మాదన్నపేట రోడ్డు ఇరుకుగా ఎన్నోసార్లు సాంక్షన్ ఆయన పట్టించుకోని ప్రభుత్వాలు అనేక యాక్సిడెంట్లు అవుతున్న కూడా పట్టించుకోని ప్రభుత్వం దీనికి తోడుగా ఇనుప సామాను దుకాణం వ్యాపారి రోడ్డును కాస్త ఆక్రమించుకుంటూ వస్తున్నారు ఇలాంటి కారణంగా రోజు ఏదో ఒక ప్రమాదం జరుగుతుంది తక్షణమే దీనిపైన చర్య తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ నర్సంపేట నియోజకవర్గం అధ్యక్షులు బుర్రి సాగర్ , మున్సిపల్ కమిషన్ ని కోరారు అదేవిధంగా ప్రభుత్వం దీనిపైన చర్య తీసుకొని వెంటనే మరమ్మతులు రోడ్డు వెడల్పు మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తనుగుల శ్రీకాంత్ నర్సంపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గొర్రె రామస్వామి బీఎస్పీ నాయకులు జిలకల యాకయ్య ముదిరాజ్ బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన
## పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాసుల బాలరాజ్





బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 07 తెలంగాణ పత్రిక:కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో బాన్సువాడ నియోజక వర్గంలోని 108 మంది ముఖ్యమంత్రి సహాయ నిది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 34,47,500/- ల చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు,

బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్న బాన్సువాడ నియోజక వర్గ ప్రజాప్రతినిధులు,నాయకులు, లబ్ధిదారులు. మండలాల వారిగా సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల వివరాలు బాన్సువాడ గ్రామీణ మండలం 20మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 5,36,000/- బాన్సువాడ మున్సిపాలిటీ 14 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 6,16,000/-బిర్కూర్ మండలం 14 మంది సీఎంఆర్ఎఫ్

లబ్ధిదారులకు రూ 3,71,000/- నసురుల్లబాద్ మండలం 11 మంది లబ్ధిదారులకు రూ 3,20,000/- మొస్రా మండలం 3గురు లబ్ధిదారులకు రూ 80,000/- చందూర్ మండలం 5 గురు లబ్ధిదారులకు రూ 1,69,500/- వర్ని మండలం 19 మంది లబ్ధిదారులకు రూ 6,52,500/- రుద్రుర్ మండలం 13 మంది లబ్ధిదారులకు రూ 3,73,500/- కోటగిరి మండలం 8 మంది లబ్ధిదారులకు రూ 3,16,000/- పోతన్గల్ మండలం ఒక్కరికి రూ 13,000/- మొత్తం నియోజక వర్గం లో 108 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 34,47,500/-

## తెలంగాణకు కొత్తగా 7 జవహర్ నవోదయ విద్యాలయాలు
### చందూరి హన్మాండ్లు బీజేపీ కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 07 తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 28 జవహర్ నవోదయ విద్యాలయాలు, 85 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు ఈ నిర్ణయం వలన దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య లభించనుంది ఈ విద్యాలయ ద్వారా సుమారుగా 82000 వేల మందికి పైగా విద్యార్థులకు ఉన్నత నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు వాటి వలన ఉపాధి అవకాశాలు పెరుగుతాయి ఈ విద్యా సంస్థల ద్వారా నూతనంగా 6700 మంది ఉపాధి అవకాశాలు పెరుగుతాయి ఇందులో కేంద్రీయ విద్యాలయాల్లో 5388 ఖాళీలు, జవహర్ నవోదయ విద్యాలయాల్లో 1316 ఖాళీలు అందుబాటులోకి వస్తాయి త్వరలోనే వీటిని భర్తీ చేస్తామని అన్నారు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 28 నవోదయ విద్యాలయాల్లో తెలంగాణకు 7 జవహర్ నవోదయ విద్యాలయాలు కేటాయించడం సంతోషం ధానిలో జగిత్యాల,నిజామాబాద్, కొత్తగూడెం,మేడ్చల్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సూర్యాపేట ఈ ప్రాంతాలకు మంజూరు చేశారు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని విషయం స్పష్టంగా కనిపిస్తుంది బిఆర్ఎస్ 9సంవత్సరాల పాలనలో,కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఎంతసేపు కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏం చేస్తలేదని తప్పుడు ప్రచారం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల పైన దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నాను.

## సిరికొండ మండలంలో ఇటీవల మరణించిన. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వంచ మహేష్ రెడ్డి. నివాళులు అర్పించారు



.నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 07 జిల్లా ప్రతినిధి.ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ :ఆర్ భూపతిరెడ్డి

## యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ని సన్మానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర డిసెంబర్ 7 (తెలంగాణ పత్రిక) :కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి గా గంగాధర మండలంలోని గట్టుబుత్కూరు గ్రామానికి చెందిన బోడ్డు మహేష్ కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి గా 2315 ఓట్లతో మెజారిటీతో గెలుపొందారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ని వారి నివాసంలో కలవగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బొడ్డు మహేష్ ను శాలువతో సత్కరించి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కి తోడ్పడలని సూచించారు. ఈ సందర్భంగా బొడ్డు మహేష్ మాట్లాడుతూ తన గెలుపునకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి,గంగాధర మార్కెట్ కమీటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ కి,డీసీసీ ప్రధానకార్యదర్శి రోమాల రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు



## మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని మెరుగుపరుద్దాం

### నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బాణోత్ వీరన్న నాయక్



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక): జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ మరియు సూపరిండెంట్ బానోత్ దేవిలాల్ ఆదేశాల మేరకు తొర్రూరు మండలం హచ్చుతండ ప్రాథమిక పాఠశాల నందు నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమం ద్వారా అధిక సంఖ్యలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు పల్లవి పాల్గొని ప్రతి ఒక్కరూ తప్పకుండా మొక్కలు నాటాలని మొక్కలు నాటడంతోనే పర్యావరణం మెరుగుపడుతుందని వారు అన్నారు. అదేవిధంగా నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బాణోత్ వీరన్న నాయక్ మాట్లాడుతూ మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలంటే అధిక సంఖ్యలో మొక్కలు నాటి కాలుష్యం నివారణకు భాగస్వామ్యం కావాలి పర్యావరణంతోనే అత్యధికంగా వర్షపాతం నమోదు అవుతుందన్నారు. తద్వారా పంటలు సమృద్ధిగా పండుతాయి ప్రతి మనిషి ఒక మొక్క అయిన నాటాలి అని అన్నారు. పర్యావరణం బాగుంటే ప్రకృతి బాగుంటుంది ప్రకృతి బాగుంటే ప్రజలు బాగుంటారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో లునావత్ అఖిల్, బానోత్ నవీన్, కిరణ్, బిచ్చు, బిక్య, గోపి, గోపాల్, నిఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు

# హమాలీల కూలీరేట్లను పెంచాలి

## ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలి

### - కామ్రేడ్ మోడెం మల్లేశం -ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ )తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.




నర్సంపేట డిసెంబర్ 7( తెలంగాణ పత్రిక ప్రతినిధి)
మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏ ఐ ఎఫ్ టి యు యు (న్యూ) అనుబంధం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట లోని ఆర్డీవో కార్యాలయం ముందర పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీ రేట్లు పెంచాలని, అలాగే రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని, తదితర డిమాండ్స్ తో కార్మికులతో ధర్నా నిర్వహించటము జరిగినది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం హాజరై ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది.
కేంద్రంలోని బిజెపి సర్కార్ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత సామ్రాజ్యవాద బౌల జాతి కంపెనీల తో కుమ్మక్కై దేశంలో అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను తీసుకురావడం జరిగినది. దీని ఫలితంగా కార్మికుల శ్రమను కారు చౌకగా పెట్టుబడిదారి వర్గాలకు దోచి పెట్టుటకు బిజెపి ప్రభుత్వం పాటుపడుతుంది. మరోవైపున మతతత్వాన్ని, హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పేద ప్రజల మధ్యల కులమాతాలను రెచ్చగొట్టి వైరుధ్యాలను సృష్టిస్తూ నిరంతరం స్వేచ్ఛగా దోపిడీ చేయడం జరుగుతుంది. ఎన్నికల ముందు పాలకవర్గాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయి ప్రజల పైన పన్నుల భారాన్ని మోపుతున్నారు. కావున కార్మిక వర్గం రైతాంగం సంఘటితంగా ఉండి ఈ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలి. ప్రధానంగా గతంలో యాజమాన్యాలతో హమాలీ కార్మికులు చేసుకున్న రేట్ల ఒప్పందం డిసెంబర్ 21 తో ముగుస్తున్నందున మళ్లీ నూతన రేట్ల ఒప్పందం చేసుకోవలసిన అవసరం ఉన్నది. ప్రస్తుత పరిస్థితులలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి ఉన్నాయి. మరోవైపున ప్రభుత్వ విద్య, వైద్యం కనీస సౌకర్యాలు లేక పేదలకు అందని ద్రాక్ష లాగా మిగిలిపోయింది. దానితో ప్రైవేట్ విద్య, వైద్యుల దోపిడి విచ్చలవిడిగా పెరిగిపోయినది. దీని మూలంగా కార్మికులు నిరంతరం శ్రమించిన కానీ పిల్లలకు మంచి చదువులు చదివించుకోలేక, మంచి వైద్యం అందించుకోలేక, కనీసం రెండు పూటలా తిండి పెట్టలేని పరిస్థితులు కార్మికులకు ఎదురవుతున్నాయి. దీనికి తోడు పాలకులు తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల మూలముగా కార్మిక వర్గం నిరంతరం శ్రమ దోపిడికి గురి అవుతున్నది. ప్రధానంగా కేంద్రంలోని బిజెపి సర్కార్ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత, కరోనా సమయంలో అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న, అనేకమంది కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం జరిగినది. ఇది కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టకరమైనటువంటిది. కార్మిక హక్కులను హరించే విధానము. కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మిక కోడులను రద్దుచేసి గత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాము. కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికుల పాత రేట్లపైన 50 శాతం పెంచి ఇవ్వాలి, రైస్ మిల్లులలో దిగుమతికి ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచుల మూలంగా, ఒక్కో బస్తాలో 80 కేజీల నుండి 90 కేజీల వరకు నింపుకొని రావటం వలన, హమాలీ కార్మికులకు దిగుమతుల సందర్భంగా, మరియు బెడ్లకు వేసే సందర్భముగా, బట్టి పోసే సందర్భముగా అధిక బరువు మోయలేక అనారోగ్యాల పాలై తమ జీవితాలు దుర్భరమవుతున్నాయి. కావున వెంటనే ఈ ప్లాస్టిక్ బస్తాలను నిషేధించాలి, కార్మికులు పనిచేసే ప్రదేశాలలో త్రాగునీటి సౌకర్యం, విశ్రాంతి కోసం షెడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల తదిత సౌకర్యాలను కల్పించాలి, 50 సంవత్సరములునిండిన ప్రతి హమాలీ కార్మికుడికి నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలి, అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకువచ్చి కనీస వేతనాలు, ఆరోగ్య బీమా సౌకర్యములు కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలి, అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, అధ్యక్షులు బొర్ర ఆనంద్, జిల్లా నాయకులు రాంచందర్, అశోక్, వీరన్న, అనిల్ మరియు మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు రొట్టె శ్రీనివాస్, చింతం యాకన్న, మంద మల్లన్న, బొల్లి శ్రీనివాస్, మెరుగు జనార్ధన్, గడ్డం శ్రీనివాస్, చిన్న పెల్లి పోషాలు,రవి, రాజు ఐలయ్య, ఏకాంబరం, రమేష్, పోశాలు,భాస రాజేందర్ మొగిలి, రవి, రమేష్, ప్రశాంత్, ఐలయ్య, వనయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలా - విద్యార్థుల ఉసురు తీసుకునే బందీఖానాలా

**- గూడూరు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్యాయత్నం**
**- పై తరగతి విద్యార్థుల వేధింపులు, ఫిర్యాదు చేసిన పట్టించుకోని ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్ లు**
**- పర్యవేక్షణలకు తిలోదకాలిచ్చిన ప్రభుత్వ ఉన్నతాధికారులు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 7. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల లో, ఆరవ తరగతి చదువుతున్న ఈసం రుత్విక్ ఆత్మహత్యాయత్నానికి పాటుపడ్డ ఘటన వెలుగులోనికి వచ్చింది. గురుకుల పాఠశాలల పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూస్తున్నప్పటికీ, కొంతమంది ఉన్నతాధికారులు నిర్లక్ష్యపు నిద్రలో నుండి తేరుకోలేకపోతున్నారు. దీనికి నిలువెత్తు సాక్ష్యమే నేడు గురుకుల పాఠశాలలో జరుగుతున్న విద్యార్థుల అస్వస్థలకు, కోల్పోతున్న ప్రాణాలకు, ఈ ఘటనలకు పురిగొరుపే సంఘటనలు పునరావృతం గాకుండా చర్యలు చేపట్టకపోవడమే దీనంతటికీ కారణం అంటున్న మేధావులు, విద్యావేత్తలు, విశ్లేషకులు. అయినా అధికారులకు మాత్రం చెవి మీద పేనుపారినట్లుగా కూడా లేకపోవడం దురదృష్టకరం. ఇలాంటి అధికారుల మీద కొరడ జులిపించకపోవడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిలువెత్తు నిదర్శనం. అందులో భాగంగానే, నేడు గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న కొత్తగూడెం మండలం తిరుమల గండి గ్రామానికి చెందిన ఈసం రుత్విక్, శనివారం ఉదయం 7:00 గంటల ప్రాంతంలో హాస్టల్లో విద్యార్థుల కోసం ఉపయోగించే ఎలర్జీ మందును తాగి, ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన తోటి విద్యార్థులు హాస్టల్ ఏఎన్ఎం షీలకు ఫిర్యాదు చేసి, అతన్ని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి గుట్టుచప్పుడు కాకుండా చికిత్స చేస్తున్న తరుణంలో, అదే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన, తెలంగాణ పత్రిక విలేకరి గంధసిరి రవీందర్, బెడ్ పై పడుకుని ఉన్న విద్యార్థికి పాయిజన్ తాగిన వారికి అందించే వైద్యం, అందిస్తున్న తరుణంలో,వైద్య సిబ్బందిని, హాస్టల్ విద్యార్థులను ఆరా తీయగా, ఎలాంటి సమాచారం బయటికి రాకుండా తగు జాగ్రత్తగా ఏఎన్ఎం షీలా ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో, నేరుగా ఏఎన్ఎం నే, నేను విలేకరిని అని సమాచారం అడిగినా!, సమాచారం ఇవ్వకుండా దాటవేస్తున్న తరుణంలో, తన తోటి విలేకరులను ఆస్పత్రికి రప్పించి, ఆ బాధిత విద్యార్థినినే ప్రత్యక్షంగా అడిగి ఆరాతీయడంతో, ఈ ఘటన వెలుగులోనికి వచ్చింది. విద్యార్థికి వైద్యం అందిస్తున్న తరుణంలో, గూడూరు గురుకుల పాఠశాల సంబంధిత వార్డెన్ కుంజా సురేందర్ గాని, ప్రధానోపాధ్యాయుడు ఈసం సురేందర్ లు అందుబాటులో లేకపోవడం వారి నిర్లక్ష్యానికి, వారే నిలువెత్తు సాక్ష్యం. విద్యార్థి ఈసం రుత్విక్ కు మెరుగైన వైద్యం కోసం, మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో తరలించాలనే సమాచారంతో, చివరి దశలో ఆసుపత్రికి చేరుకొని, ఆసుపత్రిలో ఉన్న స్థానిక గూడూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ గిరిధర్ రెడ్డికి సమాచారాన్ని ఇచ్చి, గురుకుల పాఠశాల వార్డెన్, ప్రధానోపాధ్యాయుడు ఇరువురు పాఠశాలకు తరలి వెళ్లారు. వారితో పాటుగా, గూడూరు సీఐ కె. బాబురావు, ఎస్సై గిరిధర్ రెడ్డి లు పాఠశాల విద్యార్థులను సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. తదానంతరం పరిసరాలను పరిశీలించారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఉత్పన్నమవుతున్న సంఘటనల బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని, విద్యార్థుల తల్లిదండ్రులు,గూడూరు మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు.



## క్రీడలు ఐకమత్యం- ఆరోగ్యం పెంపొందిస్తాయి



ఇనుగుర్తిలో సిఎం కప్ పోటీలు ప్రారంభం..(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 7:మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో చీఫ్ మినిస్టర్ క్రీడా పోటీలు ఇనుగుర్తి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక హై స్కూల్ లో ప్రారంభమయ్యాయి. ఉపతాహసిల్దార్ ఆకుల రవి,పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్,ఎంఇఒ రూపారాణి, బాలికల గురుకులం ప్రిన్సిపాల్ జయశ్రీ,డైరెక్టర్లు రాము,మహేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ వివిధ పార్టీల నాయకులు రాజేందర్ రెడ్డి,చంద్రయ్య,రామ్మూర్తి,బాబురావు,పింగిలి శ్రీనివాస్,గండు నాగయ్య గౌడ్పాల్గొని క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.డిటి రవి,దీకొండ వెంకన్న గౌడ్ తోపాటు పలువురు మాట్లాడుతూ.. క్రీడలు ఐకమత్యాన్ని, మానసికోల్లాసాన్ని,ఉత్తేజాన్ని పెంపొందిస్తూ దేహదారుఢ్యానికి ఉపయోగపడతాయన్నారు. పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీకాంత్,పిడి ప్రణయ్ లు మాట్లాడుతూ సీఎం కప్ గ్రామస్థాయి పోటీలలో ప్రతిభ కనపరచిన విజేతలను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి భక్తుల ప్రత్యేక పూజలు

## వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు..



చిగురుమామిడి,డిసెంబర్07 (తెలంగాణ పత్రిక):కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్నటువంటి శ్రీ స్వయంభూ పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో మార్గశిర మాస శుక్లపక్ష షష్టి తిథి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి జన్మదినం కావడంతో ఆలయంలో గల శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లకు పంచామృత సహిత అభిషేక పూజా కార్యక్రమాలు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హెూమ పూజా కార్యక్రమం అత్యంత వైభవో పేతంగా శ్రీశ్రీశ్రీ పూజ్య గురూజీ హూమేష్ స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వ హించబడినది. ఇట్టి పూజా కార్యక్రమానికి భక్తులు కరీంనగర్,సిద్దిపేట్, హైదరాబాద్,సిరిసిల్ల,వేములవాడ, మంచిర్యాల,మెట్పల్లి,వరంగల్, హుజూరాబాద్,జమ్మికుంట, హుస్నాబాద్,ఎల్కతుర్తి, కోహెడ,సైదాపూర్, బెజ్జంకి, భీమదేవరపల్లి,మానకొండూరు,అక్కన్నపేట వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వార్ల కు పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ధర్మకర్తల,భక్తులు ఏర్పాట్లు చేశారు.

## స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన (ఆర్ఎస్.బి విపి ) 2024-25 ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు-తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు

బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 07 తెలంగాణ పత్రిక:కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 12వ జిల్లా స్థాయి ఇన్స్పైర్( డి ఎల్ ఈ పి సీ ) 52 వ జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన (ఆర్ఎస్.బి విపి ) 2024-25 ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు సబ్ కలెక్టర్ కిరణ్మయి. ఈ కార్యక్రమానికి మా బాన్సువాడ పట్టణంలో జరుపుకునే అవకాశం కల్పించిన జిల్లా విద్యా శాఖ శాఖ అధికారులకు స్థానిక నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు ప్రతిభను కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు పోచారం తమ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్,జిల్లా విద్యాధికారి రాజు,జిల్లా సైన్స్ అధికారి సిద్దిరాంరెడ్డి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కుషాల్,ఎంఈఓ లు,ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది




## ఎస్సీ వర్గీకరణ అమలు చేసేంతవరకు మాదిగ విద్యార్థులు సంఘటితంగా ఉద్యమించాలి...

మెక్కా సాయిమాదిగ ఎంఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు
బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 07 తెలంగాణ పత్రిక:బాన్సువాడ నియోజకవర్గ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఎస్సీ మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయకుండా ఉంటున్న ప్రస్తుత ప్రభుత్వము రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరుకే మాదిగల మీద ప్రేమ ఉంటుంది కానీ అది సవతి తల్లి ప్రేమ అని మాదిగల ఎదుగుదల అడ్డుకుంటున్న రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు అనంతరం దేశంలోనే మొట్ట మొదటిసారిగా తెలంగాణ లో ఎస్సి వర్గీకరణ అమలు చేస్తాం అని అసెంబ్లీ సాక్షి గా చెప్పి మాదిగ నోట్లో మట్టి కొట్టిన రేవంత్ రెడ్డి మరో పక్క తెలంగాణ లో ఉద్యోగాలు భర్తీ చేస్తూ మాదిగల అభివృద్ధి అడ్డుకుంటున్న ముఖ్యమంత్రి కమిషన్ పేరుతో కాలయాపన చేస్తు మాదిగల పై కపట ప్రేమ చూపిస్తున్నావు భవిష్యత్ లో నీకు మాదిగల గూటం దెబ్బ రుచి చూపిస్తాం అని హెచ్చరించారు. భవిష్యత్తులో మందకృష్ణ మాదిగ ఎలాంటి ఉద్యమ కార్యచరణ పిలుపునిచ్చిన ఎంఎస్ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ముందుంటుందని తెలియజేయడం జరుగుతుంది.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తిడిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని బొమ్మెర గ్రామానికి చెందిన యువజన నాయకులు బొల్లెం నరేష్ సోదరుడి వివాహ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార్ స్వామి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు..

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు

## - శారీరక ,మానసిక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయి:- మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ.- క్రీడలతో పరిపూర్ణ ఆరోగ్యం: ఎంపీడీవో శ్రీవాణి

నర్సంపేట డిసెంబర్ 7( తెలంగాణ పత్రిక ప్రతినిధి) చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభం అయినాయి. హెచ్ఎం తేజావత్ జయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. బాలకృష్ణ, చెన్నారావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీవాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ యువతలో సామూహికతను, సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు, రేపు గ్రామస్థాయిలో సీఎం క్రీడా పోటీలు నిర్వహించనున్నారని తెలిపారు. ఆరోగ్యవంతమైన జీవనశైలి, క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం మరియు మానసిక స్థితి మెరుగు పడుతుందని, గ్రామీణ ప్రాంతాల్లోని యువత ప్రతిభను గుర్తించి వారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించడం సీఎం కప్ క్రీడల ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ పోటీలు నాలుగు దశలుగా జరుగుతాయని గ్రామ స్థాయి పోటీలు: డిసెంబర్ 7-8 తేదీల్లో, మండల స్థాయి పోటీలు: డిసెంబర్ 10-12 తేది లలో,జిల్లా స్థాయి పోటీలు డిసెంబర్ 16-21 తేదిలలో అనంతరం రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయన్నారు. ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ క్రీడలతో పరిపూర్ణ ఆరోగ్యం సాకారమవుతుందని, ప్రతిరోజు గంటపాటు విద్యార్థులు, యువకులు క్రీడలకు తమ సమయాన్ని కేటాయించాలన్నారు. సెల్ ఫోన్ గేమ్ లకు స్వస్తి చెప్పాలని, శారీరక మానసిక వికాసం పెంపొందించే క్రీడలపై




దృష్టి సారించాలన్నారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం జయ మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులకు తమ పాఠశాలలో క్రీడా పీరియడ్ ఉంటుందని, గత రెండు నెలల్లో 12 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయికి వెళ్లారని తెలిపారు. విద్యార్థులు పాఠశాల దశ నుండే క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషు మియా, పరికి మధు, ఉప్పరపల్లి హై స్కూల్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చింతకింది సుజాత, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి జి. సాత్విక తన తోటి విద్యార్థులతో చేసిన యోగా విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉప్పరపల్లి హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో క్రీడలను నిర్వహించారు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన యువతీ యువకులు ఉత్సాహంగా క్రీడలలో పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన పోచారం





బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 07 తెలంగాణ పత్రిక:నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం సిద్దాపూర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను ఈరోజు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి స్థాయి లో నీరందించే విధంగా పనుల్లో వేగం పెంచాలని కాంట్రాక్టర్ మరియు సంబంధిత అధికారులను ఆదేశించారు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం రాకుండా చూసే బాధ్యత సంబంధిత అధికారులు మరియు స్థానిక నాయకులు చూసుకోవాలని సూచించారు అనంతరం హన్మాజీపేట్ కొనాపూర్ శివారులో 12 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న గిరిజన గురుకుల (బాలిక) పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి వచ్చే జూన్ లోగా భవన నిర్మాణం పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్ కు సూచించారు పోచారం వెంట స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు ఉన్నారు.

# వెలమ కులస్తులపై షాదనగర్ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు - పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసిన పాలకుర్తి వెలమ సంక్షేమ సంఘము



పాలకుర్తి డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని వెలమ సంక్షేమ సంఘ నాయకుల ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ...ఓ ప్రజా ప్రతినిధి అయి ఉండి కులం పేరుతో తిడుతావ..?తక్షణమే వెలమ కులస్తులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి.వెలమ కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటువెలమ కులస్తులము సేవ చేయడంలో ముందు వరుసలో ఉంటాము.ఈ రోజు వెలమ కులం పేరుతో తిట్టవు...! రేపు ఏ కులాన్ని తిడుతావు...? తక్షణమే క్షమాపణ చెప్పాలి లేదా రాష్ట్రం మొత్తం పెద్ద ఎత్తున నిరసన తెలుపుతాము.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు వీరమనేని సోమేశ్వర్ రావు వెంకటేశ్వర రావు, మురలిదర్ రావు, వీరమనేని వెంకటేశ్వర్రావు భుజంగా రావు, వేణు రావు, కళింగ రావు, రాజేశ్వర్ రావు, రమేష్ రావు, చలపతి రావు తదితరులు పాల్గొన్నారు..

# మాది ప్రజాపాలన... ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నాం

## - హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్: కంది తిరుపతి రెడ్డి

చిగురుమామిడి,డిసెంబర్07:(తెలంగాణ పత్రిక):ప్రజా పాలన ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలు శనివారం చిగురుమామిడి మండల కేంద్రంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బస్టాండ్ చౌరస్తాలో బాణాసంచా పేల్చి మండల కేంద్రంలో ర్యాలీ తీశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఏడాది ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 2 లక్షల రైతు రుణమాఫీ,దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి, సన్నాలకు బోనస్,ఫ్రీ కరెంట్, భారతదేశంలో తొలిసారి 50 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ,ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు,3,000 ఎలక్ట్రిక్ బస్సులు, శక్తి క్యాంటీన్లు,దేశంలోనే తొలిసారి నైపుణ్య వర్సిటీ, సౌత్లో అతిపెద్ద స్పోర్ట్స్ వర్సిటీకి శ్రీకారం,మహిళలకు ఉచిత బస్సు, రూ. 500 వంట గ్యాస్ సిలిండర్,జీరో బిల్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేసి అభివృద్ధి పథంలో పయనిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలోనే హుస్నాబాద్ కు గుర్తింపు వచ్చేలా నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్నాడని ఆయన వివరించారు. గతంలో ఏ ఎమ్మెల్యే తీసుకురానన్ని నిధులను ఏడాది కాలంలో చిగురుమామిడి మండలానికి వెచ్చించాడని గుర్తు చేశారు. మండలంలోని తారు రోడ్ల నిర్మాణం,త్రాగునీటి సరఫరా పనులకు గ్రామపంచాయతీ నూతన భవనాల నిర్మాణానికి, గ్రామాలలో సీసీరుల నిర్మాణం అంగన్వాడీ భవనాలు ఓపెన్ జిమ్ లు పాఠశాల అభివృద్ధికి వందల కోట్లు నిధులను మంత్రి పొన్నం మంజూరు చేశాడని తెలిపారు. అలాగే ఎన్నికల హామీలు చెప్పిన విధంగా గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి 431 కోట్లు,రెండు అగ్రికల్చర్ గోడౌన్ కోటి 20 లక్షల ను



మంజూరు చేశాడని, యువత ఉపాధి కల్పన కోసం ఉద్యోగమేల నిర్వహించి మంత్రి పొన్నం ప్రభాకర్ యువతకు అండగా నిలిచాడని కంది తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షాబుద్దీన్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు అందె పరశురాములు,మండల యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులు బోయిని వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుత్బుద్దీన్,బొడిగ పరశురాములు గ్రామ శాఖల అధ్యక్షులు వంగ కనకయ్య, పూదరి వేణుగోపాల్, ఎలగందుల లక్ష్మణ్, వడియాల రవీందర్ రెడ్డి, కానవేణి శివ,పీచు మల్లారెడ్డి, వంటకాల సంపత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు కాటం సంపత్ రెడ్డి తాజా మాజీ సర్పంచులు శ్రీ మూర్తి రమేష్,సుద్దాల ప్రవీన్, జిల్లా రెడ్డి సంఘం వైస్ ప్రెసిడెంట్ పోటు మల్లారెడ్డి సీనియర్ నాయకులు గజ్జల రాములు,ప్రభాకర్ రెడ్డి, కవంపల్లి సంజీవ్,యువజన కాంగ్రెస్ నాయకులు రాణా ప్రతాప్ సింగ్,గట్టు ప్రశాంత్, ప్రసాద్ సీనియర్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిని అభినందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

చంద్రు గొండ మండలం డిసెంబర్ 07( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రగొండ మండలం యువ జన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి గా ఎన్నికైన చిన్నంశెట్టి మహేష్ గెలిచారు. శనివారం అశ్వరావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నం శెట్టి మహేష్ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రుగొండ యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా గెలుపొందిన మహేష్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నూతన మండల అధ్యక్షుడిని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నం శెట్టి మహేష్, నడ్డి రవి, రాము, పాషా తదితరులు ఎమ్మెల్యే జారే ని కలిశారు.



# నిరుపేద కుటుంబ వివాహానికి చేయూత

## -విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడు దిగోజు నరసింహచారి

పాలకుర్తి డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యుడు మారోజు సునిత శంకరా చారి ఏకైక కుమార్తె అఖిల వివాహానికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్యా సంగం జనగామ జిల్లా అధ్యక్షుడు నరసింహచారి నిరుపేద కుటుంబా వివాహానికి 50 కిలోల బియ్యం వారి కుటుంబానికి అందజేశారు ,ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు దిగోజు సాంబచారి, పాలకుర్తి విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు అబ్బోజు యాకస్వామి ,ఉపాధ్యక్షుడు గాంధారి రమేష్ ,పట్టణ అధ్యక్షుడు గాంధారి



సంపత్, మరియు గాంధారి శ్రీనివాస్ ,గాంధారి బిక్షపతి ,మారోజు సతీష్, పెదోజు కనకచారి, కొండోజు దేవేంద్రాచారి పాల్గొన్నారు.

# విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

## ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ : విత్తనాలను అధిక ధరకు విక్రయిస్తే కఠిన చ ర్యలు తప్పవని డీలర్లను కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే హెచ్చరించారు. ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామంలోని అను బ్రదర్స్ సీ డ్స్, ఫర్టిలైజర్ షాపును కలెక్టర్, అధికారులతో కలిసి తనిఖీ చేశారు. విత్తనాలు, ఎరువుల గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీ నిర్ణయించిన ధరలకే విత్తనాలు, ఎరువులను విక్రయించాలని డీలర్‌కి సూచించారు. డీలర్ లైసెన్స్, దుకాణం అనుమతి వివరాలు, స్టాకు నిలువ, ధరల పట్టికను షాపు ముందు బోర్డుపై ఉంచాలన్నారు. స్టాకు నిలువ రిజిష్టర్‌ను, విక్రయించిన స్టాకు వివరాలను ప్రతి రోజూ ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని తెలిపారు. విత్తనాలను విడిగా విక్రయించవద్దని తెలిపారు. విత్తనాలు ప్యాకెట్ల కవర్లు, రసీదులను భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ దేశ్ పాండే శ్రీనివాస్, ఏవో ఖాదర్ హుస్సేన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాలలకు డ్యూయల్ డెస్క్ బెంచీలు, గ్రీన్ చాక్ బోర్డులు అందిస్తాం.. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అన్ని పనులు పూర్తయిన పాఠశాలల్లో డ్యూయల్ డెస్ బెంచీలు, గ్రీన్ చాక్ బోర్డులు అందజేస్తామని కలెక్టర్ వెంకటేశ్



ధోత్రే అన్నారు. చిర్రకుంటలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రధానమైన పనులు పూర్తవడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలల పైకప్పు లీకేజీలను అరికట్టేందుకు రూఫ్ మెంబ్రెన్స్ షీట్లను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి భరత్ కుమార్, తహసీల్దార్ దేశ్‌పాండే శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి మను కుమార్, పాఠశాల హెచ్ఎం, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా ఉండాలి.!

## - సర్వే ప్రక్రియను 15రోజుల్లోగా పూర్తి చేయాలి.

## - జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక): ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడిఓలు, యంపిఓ లు, మున్సిపల్ కమిషనర్ లతో ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ నిర్వహణ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం యాప్ రూపొందించిదని చెప్పారు. ఇది వరకు నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల కొరకు అర్హులైన లబ్ధిదారుల వివరాలను మొబైల్ యాప్ ద్వారా సర్వేయర్లు మొబైల్ యాప్ నమోదు చేస్తారని పేర్కొన్నారు. సర్వేయర్లు మాత్రమే కాకుండా ఇంకా సిబ్బంది అవసరం ఉన్న చోట అధికారులు తగిన సిబ్బందిని గుర్తించి నమోదుకు నియమించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా వివరాల నమోదు చేయాలని సూచించారు. ఇంటి స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్ లు పరిశీలించుకుని అవి సరైనవని ధృవీకరించుకున్న





తరువాతే యాప్ లో నమోదు చేయాలని అన్నారు. అనర్హులకు ఇళ్లు ఇవ్వకుండా, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. అధికారులు సందేహాలు పూర్తిగా నివృత్తి చేసుకుని, గ్రామ, వార్డుల వారీగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసుకుని, సర్వే ప్రక్రియను ప్రారంభించి 15 రోజుల్లోగా పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకిదేవి, జడ్పీ సీఈఓ రమేష్, 2 బి హెచ్ కె నోడల్ అధికారి శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఒకేరకంవిత్తనంపై ఆధారపడొద్దు

కరీంనగర్, : రైతులు విభిన్న రకాల కంపెనీల పత్తి విత్తనాలను సాగుకు వాడాలని, ఒకే రకంపై ఆధారపడవద్దని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని గాంధీరోడ్‌లో వైష్ణవి, మారెట్ రోడ్‌లో రెడ్డి విత్తనాలు, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పత్తి విత్తనాల విక్రయాలపై దుకాణా యజమానుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఏ రకం పత్తి విత్తనాలను రైతులు అధికంగా కొంటున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎందుకు ఒకే విధమైన పత్తి విత్తనాన్ని కొనుగోలు చేస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం రిజిస్టర్లను పరిశీలించారు. ప్రొఫార్మా ప్రకారం రైతుల వివరాలు నమోదు చేస్తున్నారా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. రెడ్డి ఏజెన్సీలో పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతుతో వ్యవసాయ అధికారితో ఫోన్‌లో మాట్లాడించి వివరాలు తెలుసుకున్నారు. రైతుల వివరాలు పకాగా నమోదు చేయాలని సూచించారు. పత్తి విత్తనాల ప్యాకెట్లను స్వయంగా పరిశీలించారు. వాటికి సంబంధించిన ధర, వెయిట్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గోదాముల్లో నిల్వ ఉంచిన పత్తి, వరి విత్తనాల బ్యాగులను పరిశీలించారు. ప్రకారం విక్రయించాలని సూచించారు. రైతులు ఒకే రకమైన పత్తి విత్తనాన్ని ఎకువగా వాడవద్దని, విభిన్న రకాలను పంటల సాగులో వాడాలని పేరొన్నారు. విత్తనాలు, పురుగుమందుల కొరత రాకుండా ముందు జాగ్రత్తగా ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పేరొన్నారు. వ్యాపారులు నిబంధనలను పాటించాలని, లైసెన్సులను గడువు దాటక ముందే రెన్యువల్ చేసుకోవాలని ఆదేశించారు.

# శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ డిసెంబర్ 7 ( తెలంగాణ పత్రిక)చిలుక నగర్ లో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది,అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో మహా భాగ్యమని రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గం ప్రజలపై ముఖ్యంగా చిల్కానగర్ డివిజన్ ప్రజలపై ఉండాలని అన్నారు కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని రేణుక ఎల్లమ్మ దేవాలయ పునః నిర్మాణ భాగంలో నూతన విగ్రహాన్ని ఇచ్చే అవకాశం మాకు దొరకడం ఎంతో మహాభాగ్యం అన్నారు రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు చిలకనగర్ డివిజన్ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నామని తెలిపారు,కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిల్కానగర్ డివిజన్ పుర ప్రముఖులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# మైసమ్మ అడవిలో మహిళపై గొంతు కోసి హత్యాయత్నం

## - చాకచక్యంగా నిందితుడి నుంచి తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డ మహిళ.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 8 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం. నవాబుపేట నుండి తీగలపల్లి గేటు కు వెళుతున్న మహిళకు లిఫ్టు ఇస్తానని చెప్పి అడవిలోకి తీసుకెళ్లి బంగారు ఆభరణాల అపహరించి ఆపై మహిళను గొంతు కోసిన ఘటన మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామ పంచాయతీలోని ఫతేపూర్ మైసమ్మ అడవిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నవాబుపేట మండల పరిధిలోని పల్లె గడ్డ గ్రామానికి చెందిన గొల్ల అక్కమ్మ వయస్సు దాదాపు 52 సంవత్సరాలు,అనే మహిళను నవాబుపేటలోని కళ్ళు దుకాణంలో కల్లు తాగుతుండగా కూచూరు గ్రామానికి చెందిన కరుణాకర్ రెడ్డి వ్యక్తి తనను గమనించి బయటికి వెళ్లి మహిళ ఉదండాపూర్ కు వెళ్లాలని బస్సు కోసం వేచి చూడగా తనను గమనించిన కరుణాకర్ రెడ్డి నేను అటువైపే వెళుతున్నాను తీగలపల్లి గేటు దగ్గర దించుతానని నమ్మబలికి తన ప్లాటినా ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని తీగలపల్లి గేటు దగ్గర మహిళ దిగాల్సి ఉండగా ఆమె ఆపినా కూడా ఆపకుండా దర్గా కంటే కొంచెం ముందుకు వెళ్ళగా పొదల్లోకి తీసుకెళ్లి మహిళను కిందపడేసి తన ఒంటిపై ఉన్న బంగారు అభరణాలు మెడలో ఉన్న బంగారు ఆభరణాలు తీసుకోబోగ మహిళ అడ్డుకోవడంతో కరుణాకర్ దగ్గర ఉన్న మారణాయుధం కత్తితో ఆమె మెడలో ఉన్న చైను కట్ చేసి మహిళను గొంతు కోశాడు. భయాందోళనకు గురైన మహిళ మెడ గాయంతో రక్తం కారుతున్న గానే మహిళను ఇబ్బంది పెట్టడంతో మహిళా చాకచక్యంగా అతని నెట్టివేసి పారిపోతుండగా అక్కడే ఉన్న బీరు సీసాతో ఆమె తలపై కొట్టగా తలకు కూడా దెబ్బ తగిలి రక్తస్రావం జరిగింది. కరుణాకర్ రెడ్డి తాగిన మైకంలో ఉన్నందున చాకచక్యంతో తప్పించుకొని తీవ్రత రక్తస్రావంతో రోడ్డుపైకి వచ్చిన మహిళ బాటసారిలను ఆపి సమాచారం చెప్పగా బాటసారులు నిందితునికి దేహశుద్ధి చేసి పోలీసులకు ఫోన్ చేసి అప్పగించారు.నవాబుపేట పోలీసులు వచ్చి నిందితున్ని అదుపులోకి తీసుకొని మహిళ చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మహిళలకు గొంతుకు తలకు గాయాలయ్యాయని మహిళ ప్రాణానికి ప్రమాదం లేదని వైద్యులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా కరుణాకర్ రెడ్డికి గతంలో రెండు మహిళల హత్య కేసులు మానభంగం చేసి చంపేసిన కేసులు దొంగతనం కేసులు కూడా ఉన్నాయని పలువురు చెబుతున్నారు. కరుణాకర్ రెడ్డి ఎన్ని రోజులు జైల్లో ఉన్న చిప్పకూడు తిన్న అతని ప్రవర్తన మాత్రం మార్పు లేదని జైల్లోనే ఉంచాలని అతడు బెయిల్ పై వచ్చి ఒంటరిగా కనిపించే మహిళలను టార్గెట్ చేస్తాడని పరిసర గ్రామాల మహిళలకు ప్రాణహాని ఉంటుందని చెబుతున్నారు.- చాకచక్యంగా నిందితుడి నుంచి తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డ మహిళ.తెలంగాణ పత్రిక ప్రతినిధి 8 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం. నవాబుపేట నుండి తీగలపల్లి గేటు కు వెళుతున్న మహిళకు లిఫ్టు ఇస్తానని చెప్పి అడవిలోకి తీసుకెళ్లి బంగారు ఆభరణాల అపహరించి ఆపై మహిళను గొంతు కోసిన ఘటన మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామ పంచాయతీలోని ఫతేపూర్ మైసమ్మ అడవిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నవాబుపేట మండల పరిధిలోని పల్లె గడ్డ గ్రామానికి చెందిన గొల్ల అక్కమ్మ వయస్సు దాదాపు 52 సంవత్సరాలు,అనే మహిళను నవాబుపేటలోని కళ్ళు దుకాణంలో కల్లు తాగుతుండగా కూచూరు గ్రామానికి చెందిన కరుణాకర్ రెడ్డి వ్యక్తి తనను గమనించి బయటికి వెళ్లి మహిళ ఉదండాపూర్ కు వెళ్లాలని బస్సు కోసం వేచి చూడగా తనను గమనించిన కరుణాకర్ రెడ్డి నేను అటువైపే వెళుతున్నాను తీగలపల్లి గేటు దగ్గర దించుతానని నమ్మబలికి తన ప్లాటినా ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని తీగలపల్లి గేటు దగ్గర మహిళ దిగాల్సి ఉండగా ఆమె ఆపినా కూడా ఆపకుండా దర్గా కంటే కొంచెం ముందుకు వెళ్ళగా పొదల్లోకి తీసుకెళ్లి మహిళను కిందపడేసి తన ఒంటిపై ఉన్న బంగారు అభరణాలు మెడలో ఉన్న బంగారు ఆభరణాలు తీసుకోబోగ మహిళ అడ్డుకోవడంతో కరుణాకర్ దగ్గర ఉన్న మారణాయుధం కత్తితో ఆమె మెడలో ఉన్న చైను కట్ చేసి మహిళను గొంతు కోశాడు. భయాందోళనకు గురైన మహిళ మెడ గాయంతో రక్తం కారుతున్న గానే మహిళను ఇబ్బంది పెట్టడంతో మహిళా చాకచక్యంగా అతని నెట్టివేసి పారిపోతుండగా అక్కడే ఉన్న బీరు సీసాతో ఆమె తలపై కొట్టగా తలకు కూడా దెబ్బ తగిలి రక్తస్రావం జరిగింది. కరుణాకర్ రెడ్డి తాగిన మైకంలో ఉన్నందున చాకచక్యంతో తప్పించుకొని తీవ్రత రక్తస్రావంతో రోడ్డుపైకి వచ్చిన మహిళ బాటసారిలను ఆపి సమాచారం చెప్పగా బాటసారులు నిందితునికి దేహశుద్ధి చేసి పోలీసులకు ఫోన్ చేసి అప్పగించారు.నవాబుపేట పోలీసులు వచ్చి నిందితున్ని అదుపులోకి తీసుకొని మహిళ చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మహిళలకు గొంతుకు తలకు గాయాలయ్యాయని మహిళ ప్రాణానికి ప్రమాదం లేదని వైద్యులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా కరుణాకర్ రెడ్డికి గతంలో రెండు మహిళల హత్య కేసులు మానభంగం చేసి చంపేసిన కేసులు దొంగతనం కేసులు కూడా ఉన్నాయని పలువురు చెబుతున్నారు. కరుణాకర్ రెడ్డి ఎన్ని రోజులు జైల్లో ఉన్న చిప్పకూడు తిన్న అతని ప్రవర్తన మాత్రం మార్పు లేదని జైల్లోనే ఉంచాలని అతడు బెయిల్ పై వచ్చి ఒంటరిగా కనిపించే మహిళలను టార్గెట్ చేస్తాడని పరిసర గ్రామాల మహిళలకు ప్రాణహాని ఉంటుందని చెబుతున్నారు.

# జూపల్లి గ్రామం లో అంబేద్కర్ గ్రామ కమిటీ ఎన్నిక



తెలంగాణ పత్రిక చారకొండ నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. అంబేద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గా ఆరేకంటి నిరంజన్. ఉపాధ్యక్షులు గా ఈరగల్ల ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి గా అంకిళ్ల ప్రశాంత్ కుమార్. కార్యదర్శి గా జంతిక ఆంజనేయులు కోశాధికారి గా కొండేటి పరశురాములు. ప్రధాన సలహాదారులు గా కంబాలపల్లి మధు. మల్కాపురం మహేష్. క్రీడ కార్యదర్శి గా బాలస్వామి. సాంస్కృతిక కార్యదర్శి గా అంకిల్ల మల్లికార్జున్. మీడియా ఇన్చార్జ్ గా మల్లెపాకుల మైపతి. గౌరవ సలహాదారు గా జోగు యుగంధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో దామోదర్ రెడ్డి ప్యానెల్ ఘన విజయం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07(తెలంగాణ పత్రిక ):సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో మాజీ మంత్రి, నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి బలపరచిన ప్యానెల్ ఘన విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ఆగస్టు, సెప్టెంబరు నెలలో ఆన్ లైన్ లో నిర్వహించగా, దామన్న ప్యానల్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఓట్లు వేసి గెలిపించారని వారు అన్నారు. 11,700 కు పైగా ఓట్లు నమోదు కాగా 6440 ఓట్ల ఆధిక్యతతో తమ ప్యానెల్ ఘన విజయం సాధించిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ను 1960 లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నెలకొల్పారని, మొదట సంజయ్ గాంధీ, తరువాత రాజీవ్ గాంధీ ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ కు నాయకత్వం వహించి, దేశ వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ను విస్తరించారని వారు అన్నారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గా పోటీ చేసిన ఎలిమినేటి అభినయ్,మరియు ప్యానల్ ఘన విజయం సాధించడానికి సహకరించిన రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే లు ఉత్తమ్ పద్మావతి, మందుల సామేలు,ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ కు ధన్యవాదములు తెలిపారు. తమ ప్యానెల్ విజయానికి సహకరించిన మాజీ అధ్యక్షులు బైరు శైలేందర్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నెల్లుట్ల లింగస్వామి , సేవాదళ్ అధ్యక్షులు ఆలేటి మాణిక్యం, కౌన్సిలర్ లకు మండల, గ్రామ శాఖల అధ్యక్షులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి సెల్ నాయకులు చింతమల్ల రమేష్, కౌన్సిలర్ గండూరి రమేష్, నాగుల వాసు, కరీమ్ బేగ్, తదితరులు పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులు గా ఎలిమినేటి అభినయ్, సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు గా కరీమ్ బేగ్, పట్టణ అధ్యక్షులుగా బొడ్డు సాయి కృష్ణ, మండల అధ్యక్షులుగా సూర్యాపేట దంతాల నరేష్, చివ్వెంల సమీర్, పెన్ పహాడ్ భూక్యా శివనాయక్, ఆత్మకూరు మల్లె పాక అనిల్, రాష్ట్ర



ప్రధాన కార్యదర్శిగా నల్లెడ మాధవ రెడ్డి, జిల్లా కార్యదర్శులుగా చెరకు వంశి, కుమార స్వామి, కోడి కుమార్, బాణాల పవన్, ఉపాధ్యక్షులు గా నారాయణ శ్రావ్య రెడ్డి , పట్టణ ఉపాధ్యక్షులు గా మీసాల దేవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎండి అక్రం విజయం సాధించారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై చర్యలు తీసుకోవాలి



హుజురాబాద్ డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక) షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అకారణంగా వెలమ కులాన్ని దూషిస్తూ కించపరుస్తూ నాన రకాలుగా మాట్లాడటాన్ని నిరసిస్తూ హుజురాబాద్ డివిజన్ వెలమ సంఘం ఆధ్వర్యంలో హుజురాబాద్, ఎలకతుర్తి, కమలాపూర్ మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసి పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే పై ఫిర్యాదు చేశారు. ముందుగా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే శంకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. శంకర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, తాసిల్దార్ కనుకయ్యలకు ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వెలమ సంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ వెలమ కులాన్ని దుర్భాషలాడుతూ దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని హుజురాబాద్ వెలమ సంఘం నాయకుల డిమాండ్ చేశారు. శంకర్ దూషించడానికి నిరసిస్తూ వెలమ కులానికి చెందిన ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఆయనపై చర్యలు తీసుకునేలా చూడాలని లేదంటే తక్షణమే తమ పదవులకు రాజీనామా చేసి తమతో పాటు ఉద్యమానికి సిద్ధం కావాలని వెలమ సంఘం నాయకులు సూచించారు. ఎవరైనా మరోసారి వెలమ కులాన్ని గాని వెలమ సంఘం నాయకులను గానీ దూషించినట్లయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆల్ ఇండియా వెలమ సంఘం ఈసీ సభ్యురాలు బొంత గోమతి, హుజురాబాద్ డివిజన్ వెలమ సంఘం అధ్యక్షుడు పంబిడి జగన్మోహన్ రావు, ఉపాధ్యక్షుడు పుల్లూరి ప్రభాకర్ రావు, కార్యదర్శి సాగి రామ్ భద్రరావు, కళ్లెపు మోహన్ రావు, వర్ధినేని రవీందర్ రావు, బోయినపల్లి వెంకటేశ్వరరావు, కళ్లెపు రాఘువరావు, గుజ్జ మలహల్ రావు, జనగామ రాజేశ్వరరావు, పొన్నగంటి శ్రావణ్ రావు, కన్వీనర్ కళ్లెపు సుధాకర్ రావు, నామ శ్రీనివాసరావు, మాసాడి ముత్యంరావు, మాసాడి బాపూరావు, సాగి వీరభద్రరావు, బొంత మాధవరావు తక్కల్లపల్లి వెంకట్రావు , దేవేందర్ రావు, కే రాఘువరావు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలి

## -జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

పెద్దపల్లి, డిసెంబర్ -07 (తెలంగాణ పత్రిక): క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.శనివారం గర్రెపల్లి పి.హెచ్.సి లో సమావేశ మందిరంలో నిక్షయ్ శిబిరం కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ప్రారంభించి నిక్షయ శిబిరం వాహనం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ, క్షయ వ్యాధి లక్షణాల గురించి అవగాహన పెంచుకోవాలని అన్నారు.తెమడ తో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, ఛాతిలో నొప్పి, జ్వరం, బరువు తగ్గడం, ఏదైనా శరీర భాగంలో గుల్లలు అనగా వాపు ఏర్పడడం, రాత్రిపూట చెమటలు, అలసట లేదా నీరసం, గతంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినచో, శరీర ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు ఏర్పడి నచో వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందిని గాని లేదా ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించి క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.నిక్షయ శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని ఆ గ్రామంలోని ప్రమాదకర సమూహము (హైరిస్క్ గలవారు) అంటే పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన వారు, 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.క్షయ వ్యాధి సోకినవారు ప్రోటీన్ ఎక్కువగా ఉండే పోషకాహారాలు పప్పు దినుసులు, చిక్కుడు, కోడి గుడ్డు ముఖ్యంగా మైసూర్ పప్పు లాంటివి ఆహారంగా తీసుకోవాలని అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, కన్వీనర్ కావేటి రాజగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వరరావు, ఎక్స్ క్యూటివ్ మెంబర్, డి.వి.ఎస్ మూర్తి మాట్లాడుతూ గతంలో క్షయ వ్యాధి సోకిన (37) మందికి పోషక ఆహార బాస్కెట్స్ (6) నెలలు అందించామని ఇప్పుడు కూడా సహకరిస్తామని అన్నారు.డబ్లు.హెచ్.ఓ. కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యం క్షయ వ్యాధి నివారణకు అవసరమని, నిక్షయ్ వాహనం తెమడ పరీక్షలను టి-హబ్ కు తరలించుటకు,అవసరమైన వారిని ఎక్స్-రే కేంద్రమునకు తరలించుటకు నిక్షయ వాహన



సేవలను వినియోగించుకొని టిబి రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. లు డా. రవిసింగ్, డా.బి.శ్రీరాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రెపల్లి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, సూపర్వైజర్లు, ఏ. ఎన్. ఎం. లు, ఆశాలు, కె.జి.బి.వి. ఒకేషనల్ విద్యార్థులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘాల ఐక్యత కోసం కృషి చేస్తాం..

## - దామాషా ప్రకారం చట్టసభల్లో వాటా కోసం పోరాడుదాం, - అఖిలభారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, డిసెంబరు 7( తెలంగాణ పత్రిక )పద్మశాలి సంఘాల ఐక్యతకు కృషి చేస్తున్నట్లు అఖిలభారత పద్మశాలి సంఘం పూర్వజాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం పిలుపునిచ్చారు శనివారం ఉదయం ఉప్పల్ ఈస్ట్ కళ్యాణపురి కమ్యూనిటీ హాల్లో ఉప్పల్ నియోజకవర్గం పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం స్థాయి పద్మశాలి సంఘాల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిధి గా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇక ఒకే ఒక పద్మశాలి సంఘం ఉంటుందని అదే తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అని గతంలో ఉన్న అన్ని సంఘాలను ఐక్యం చేస్తూ రాష్ట్రస్థాయిలో సమన్వయ కార్యక్రమాలు నడుస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 12 శాతానికి పైబడి పద్మశాలి సమాజం ఉందని అదే దామాషాలో చట్టసభల్లో వాటా తీసుకోవడానికి తెలంగాణ పద్మశాలి సమాజం తగు కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సామాజిక వర్గాల వారీగా రాజకీయాలు నడుస్తున్నట్లు ప్రస్తుత తరుణంలో చట్టసభల్లో తగు వాటాకై పద్మశాలి సమాజాన్ని చైతన్యం చేయుట కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఈ సమావేశంలో



ఇటీవల తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘానికి జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో అధ్యక్షునిగా గెలుపొందిన వల్కాటి రాజ్ కుమార్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై మాట్లాడుతూ తనను అత్యంత మెజార్టీతో గెలిపించిన పద్మశాలి కుల బంధువులందరికీ కృతజ్ఞతలు చెప్పారు.అందరి అభిష్టాల ప్రకారం తాను పద్మశాలీల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అందరినీ ఐక్యం చేస్తానని తెలిపారు. ఈనెల 17న హరిహర కళాభవన్ లో జరిగే పూర్తి రాష్ట్రస్థాయి కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి దేవ సాని బాలచందర్ సమన్వయ కర్త గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి సంఘాల ఐక్యత కృషి చేస్తున్న ఈగ మల్లేశం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్, బోడుప్పల్, నాచారం, మల్లాపూర్ తదితర కాలనీల పద్మశాలి సంఘం పెద్దలు వడ్డేపల్లి కిషోర్, పాశి కంటి మల్లేశం, సాయిని అమృతం, పున్న సత్యనారాయణ, వర్కాల వెంకట స్వామి, బిక్షపతి, సకినాల ప్రసాద్, బోడ విద్యాసాగర్, బెజగం శ్రీనివాస్ , పెండెం నాగార్జున,కోడెం రమేష్, సుల్తాని జగన్నాథం, దాసరి శ్రీనివాస్, రాచకొండ శివకుమార్, క్యాతం శ్రీనివాస్, ఆలె నరేందర్ లతోపాటు పెద్ద ఎత్తున పద్మశాలి సంఘం నేతలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యాకల్యాణం



మఠంపల్లి డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక ): సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలో గల మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయచార్యులు వార్లచే శాస్త్రోక్తముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణం లో పాల్గొన్న దంపతులు సుందర రాఘవరావు దీపిక, వీర రాఘవరావు, సాయి తేజ, కే హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

# క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలి

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి**

పెద్దపల్లి, డిసెంబర్ -07 (తెలంగాణ పత్రిక): క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.శనివారం గర్రెపల్లి పి.హెచ్.సి లో సమావేశ మందిరంలో నిక్షయ్ శిబిరం కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ప్రారంభించి నిక్షయ శిబిరం వాహనం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ, క్షయ వ్యాధి లక్షణాల గురించి అవగాహన పెంచుకోవాలని అన్నారు.తెమడ తో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, ఛాతిలో నొప్పి, జ్వరం, బరువు తగ్గడం, ఏదైనా శరీర భాగంలో గుల్లలు అసాగా వాపు ఏర్పడడం, రాత్రిపూట చెమటలు, అలసట లేదా నీరసం, గతంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినవో, శరీర ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు ఏర్పడి నదో వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందిని గాని లేదా ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించి క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.నిక్షయ శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని ఆ గ్రామంలోని ప్రమాదకర సమూహము (హైరిస్క్ గలవారు) అంటే పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన వారు, 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.క్షయ వ్యాధి సోకినవారు ప్రోటీన్ ఎక్కువగా ఉండే పోషకాహారాలు పప్పు దినుసులు, చిక్కుడు, కోడి గుడ్డు ముఖ్యంగా మైసూర్ పప్పు లాంటివి ఆహారంగా తీసుకోవాలని అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, కన్వీనర్ కావేటి రాజగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వరరావు, ఎక్స్ క్యూటివ్ మెంబర్, డి.వి.ఎస్ మూర్తి మాట్లాడుతూ గతంలో క్షయ వ్యాధి సోకిన (37) మందికి పోషక ఆహార బాస్కెట్స్ (6) నెలలు అందించామని ఇప్పుడు కూడా సహకరిస్తామని అన్నారు.డబ్ల్యు.హెచ్.ఓ. కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యం క్షయ వ్యాధి నివారణకు అవసరమని, నిక్షయ్ వాహనం తెమడ పరీక్షలను టి-హబ్ కు తరలించుటకు,అవసరమైన వారిని ఎక్స్-రే కేంద్రమునకు తరలించుటకు నిక్షయ వాహన సేవలను వినియోగించుకొని టిబి రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. లు డా. రవిసింగ్, డా.బి.శ్రీరాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రెపల్లి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, సూపర్వైజర్లు, ఏ. ఎన్. ఎం. లు, ఆశాలు, కె.జి.బి.వి. ఒకేషనల్ విద్యార్థులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన గంగారపు మహేష్



**- శాలువాతో సత్కరించి అభినందించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు.**

హుజురాబాద్ డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక)ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన గంగారపు మహేష్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ బాబు గంగారపు మహేష్ ను శాలువతో సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వాళ్లకు తప్పకుండా గుర్తింపు ఉంటుంది అనేదానికే ఉదాహరణ గంగారపు మహేష్ అని ఉన్నారు యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ మాట్లాడుతూ తను కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడుతున్నానని కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన ఎన్ ఎస్ యు ఐ లో విద్యార్థుల సమస్యలపై గత కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేశానని మొన్న జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో పోటీచేసి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యానని తన ఎన్నికకు సహకరించిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం తో పాటు యువజన కాంగ్రెస్ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేసిన వొడితల ప్రణవ్...

- ఎంజెపిటీబి పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు.
- విద్యార్థుల్లో ధైర్యాన్ని,భరోసా నింపడానికే ఈ సందర్శన..
- నేరుగా పిల్లలతో మధ్యాహ్న భోజనం.
- సౌకర్యాల విషయంలో పిల్లలకు ఏలాంటి ఇబ్బందులు ఉండొద్దు.
- కలిసి రండి,విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని బీఆర్ఎస్ నాయకులకు సూచన
- ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరిక.

హుజురాబాద్ డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక) గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలో అన్నిరకాల సౌకర్యాలు చేపడుతున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం నాడు హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక,సైదాపూర్ మండలాల పరిధిలోగల ఎంజెపిబిటి బాలుర పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వసతులపై ఆరాతీసి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.గతానికంటే భిన్నంగా విద్యార్థుల డైట్ విషయంలో అనేక రకాల చర్యలు తీసుకుంటున్నామని,మధ్యాహ్న భోజన విషయంలో ఇంటిని మరిపించేలా మంచి పౌష్టికాహారాన్ని అందజేసేలా కృషి చేస్తున్నామని,వదేళ్లగా పెరగనటువంటి డైట్,కాస్మోటిక్ చార్జీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 40 శాతం పెంచామని ఇది పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై అవాస్తవాలు మాట్లాడే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న వారు కూడా పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులతో భోజనం చేసిన తర్వాత సౌకర్యాలపై ఆరా తీయాలని సూచించారు.ఈ విషయంలో సంబంధిత అధికారులతో ఇప్పటికే పలుమార్లు మాట్లాడామని నాణ్యత విషయంలో ఎక్కడ తగ్గకూడదని ఇప్పటికే పలు సూచనలు చేసినట్టు తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉండి కాంట్రాక్టర్ల సంబంధాలతో ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నం చేస్తే చూస్తూఊరుకోమని హెచ్చరించారు.పాఠశాలలను సందర్శించినప్పుడు పిల్లలు,వారి తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారని ఇది బీఆర్ఎస్ నాయకులు గమనించాలని కోరారు.





# షాద్ నగర్ ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకోవాలి...

**- ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఇతర కులాలకు వర్తింపజేయాలి**

**- పోలాడి రామారావు డిమాండ్**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 7,తెలంగాణ పత్రిక :వెలమ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ షాద్ నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన అమర్యాదకర వ్యాఖ్యలను రైతు, ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలు ఆయన స్థాయికి తగిన విధంగా లేవని , బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడటం సరైందికాదన్నారు. తమ పార్టీ శాసనసభ్యుని అనుచిత వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రామారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్ చేసిన వ్యాఖ్యలు ఓసీల మనోభావాల దెబ్బతీశాయని, ఆయన వ్యాఖ్యలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేశామని తెలిపారు. కులం పేరుతో దూషిస్తే ఎస్సీ, ఎస్టీ వర్గీయులకు వర్తింపజేసే అట్రాసిటీ చట్టాన్ని, ఇతర అన్ని కులాలకు వర్తింపజేసి సామాజిక సమన్యాయం పాటించాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కొత్తకొండ రవీందర్రావు, పెండ్యాల రాంరెడ్డి, తీగల లక్ష్మణరావు, అందెం రమణారెడ్డి, జిల్లాల అంజయ్య, శ్రీరాంభట్ల దీపక్ బాబు, జనగామ చంద్రశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ కు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కు రేవంత్ సర్కార్ నుంచి అధికారిక ఆహ్వానం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 7 ( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కు రేవంత్ ప్రభుత్వం తరపున అధికారికంగా ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్కు,ప్రభాకర్కు లంచ్ ఏర్పాటు చేసి గౌరవించిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

## ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల నిరసన



మఠంపల్లి డిసెంబర్ 07(తెలంగాణ పత్రిక ):సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో శనివారం సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు స్థానిక యం ఆర్ సి కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సి ఆర్ పి లు జ్యాన్సీ, కమల,నాగమణి,పి టి ఐ లు కొత్తపల్లి బాబు, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, మామిడి వీరాస్వామి, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలంలోని ఎల్లమ్మ బండల దగ్గర యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి రాష్ట్ర ఎక్సైజ్ %ం%పర్యాటక శాఖ మరియు నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం మంత్రి గారు మీడియతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఉపాధి రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభిస్తున్నామని చెప్పారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నెలకొల్పుతున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఇది వరం లాంటిదని, పేదల పిల్లలు పెద్ద చదువులు చదవాలనే మంచి ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కు శ్రీకారం చుట్టారని మంత్రి అన్నారు. అదేవిధంగా హైదరాబాద్ నగరంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మరియు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలియజేశారు.విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 55,143 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.కామారెడ్డి జిల్లాలో మొదటగా జుక్కల్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడం పట్ల ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తాపత్రయం, కృషిని మంత్రి గారు అభినందించారు. ఉన్నత విద్యావంతుడు అయిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తారని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ గారు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గారు, ప్రభుత్వ అధికారులు, స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# బిజెపి నాయకులు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు....

### -ఆర్మూర్ మంగళం శ్రీనుగా పైడి రాకేష్ రెడ్డి....
### -మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల్ చారి....
### -రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి వాక్య...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 07నిజామాబాద్ నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధినేత,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్,నుడ చైర్మన్ కేశ వేణు విలేకరుల సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర మంత్రి వేణు గోపాల్ చారి హాజరయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి వేణు గోపాల్ చారి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందని,అందులో ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గాని,డ్వాక్రా మహిళల కొరకు స్టాల్స్ ఏర్పాటు గాని,500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ అందించడం గానీ,ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల వరకు పెంచడం గాని,సన్నరకం వడ్ల బోనస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. గతంలో టిఆర్ఎస్ చేసిన 7లక్షల కోట్ల రూపాయల అప్పుకు వడ్డీ కడుతునే మరొక వైపు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత చేస్తున్న కళ్ళు కనిపించని బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ఒకటిగా కూటమి ఏర్పడి లోపాయికారీ ఒప్పందాలతో బిజెపి ఎంపీలను గెలిపించాలనే ఆలోచనలతో ముందుకు వెళ్లారని,రాష్ట్రంలో బిజెపి ఎంపీ,ఎమ్మెల్యేలు ఉన్నా కూడా ప్రత్యేక నిధులు తీసుకురావడం లేదని, తెలంగాణ ఏర్పాటు సమయంలో కుదుర్చుకున్న రి-ఆర్గనైజేషన్ ఆక్ట్ ద్వారా రావాల్సిన నిధుల గురించి మోడీతో బిజెపి నాయకులు ఎందుకు మాట్లాడడం లేదు అని ప్రశ్నించారు.అదేవిధంగా నిజామాబాద్ జిల్లాకు అమృత్ స్కీం ద్వారా 18 ట్యాంకులతో 215 కోట్ల రూపాయలతో పైప్ లైన్ నిర్మించి ప్రతి ఇంటికి కలెక్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని,అదేవిధంగా 168 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించే దిశగా ప్రాణాలిక రూపొందిస్తుందనీ,ఎన్నికల్లో బిజెపి పసుపు బోర్డు ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వలేదని,కానీ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో రెండు పత్తి పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిరుధాన్యాల పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయమని ఎన్నిసార్లు వినతి పత్రాలు పెట్టిన స్పందించడం లేదని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో 14.5 ఉన్న జిడిపి ఈరోజు 6.5 అయింది అంటే అది కేవలం బిజెపి చేస్తున్న అనాలోచిత కార్యక్రమాల వల్లనే అని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఒక సంవత్సరంలోనే 61,145 కోట్ల సంక్షేమ పథకాలు చేయడం జరిగిందని,అదేవిధంగా అన్ని రంగాలను ముందుకు తీసుకువెళ్లాలనే ఆలోచనతో మరి ముఖ్యంగా యువతకు సంవత్సర కాలంలోని 53 వేల ఉద్యోగాలు నియమించడం జరిగిందని,డీఎస్సీ ద్వారా 11 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలని స్కిల్ యూనివర్సిటీలు ప్రారంభించడం జరిగిందని, రామప్ప సర్క్యూట్ కు రేవంత్ రెడ్డి 75 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని సంక్షేమ పథకాలు చేస్తుంటే ప్రజలు తమను మర్చిపోతారు ఏమో అని బిజెపి,బిఆర్ఎస్ నాయకులు కేవలం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని,కానీ ప్రతిపక్షాలుగా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఆదరించి ఇంకా ఏమైనా సలహాలు సూచనలు ఉంటే ఇవ్వాలని ప్రతిపక్షాలకు సూచించారు.బిజెపి నాయకులు గానీ టిఆర్ఎస్ నాయకులు గానీ అధికారులతో సమీక్షలు జరిపితే అధికారులు మీకు జరిగిన అభివృద్ధిని మంజూరు చేసిన నిధుల గురించి చెప్తారని,అంతేకానీ ఏం తెలుసుకోకుండా ఛార్జ్ సీటు విడుదల చేయడం గాని, విమర్శలు చేయడం గాని బిజెపి నాయకులకు తగదని వేణుగోపాలచారి అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో 10 సంవత్సరాలుగా అధికారంలో ఉండి దేశ భవిష్యత్తును ప్రజల అవసరాలను పక్కనపెట్టి కేవలం మతం పేరుతో ముందుకు వెళుతున్న బిజెపి నాయకులు మరి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి రావలసిన వనరుల గురించి, నిధుల గురించి మాట్లాడని బిజెపి నాయకులు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చి సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ తప్పుడు ఆరోపణలు చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని మానాల మోహన్ రెడ్డి అన్నారు.10 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన మేలు గురించి,కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల గురించి రేవంత్ రెడ్డి చర్చకు సిద్ధంగా ఉన్నామని ఎన్నిసార్లు సవాల్ చేసిన స్పందించని,బిజెపి నాయకులు ఈరోజు విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు.అదేవిధంగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి రోజు పేపర్లో కనబడాలని ఆత్రుతతో ఏం మాట్లాడాలో తెలియని పరిస్థితిలో గౌరవ వ్యక్తులపై విమర్శలు చేస్తున్నాడని,జిల్లాకు మంత్రి వస్తే కడుపు కిందికి వంగి దండం పెట్టే రాకేష్ రెడ్డి మంత్రి చాంబర్ ను ముట్టడిస్తాడని చెప్పడం ఆయన బుద్ధిలేనితనానికి నిదర్శనం అని,ఇటీవల జిల్లాకు వచ్చిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పైన రాకేష్ రెడ్డి పిచ్చి లేసిన కుక్క వలె మాట్లాడాడని, తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవిని ఎమ్మెల్యే పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని,తెలంగాణ ఉద్యమ సమయంలో ఎక్కడో స్మగ్లింగ్ చేసుకుంటూ ఉన్న స్మగ్లర్ రాకేష్ రెడ్డి ఉద్యమకారుడైన కోమటిరెడ్డి వెంకటరెడ్డి పైన మాట్లాడడం సరైనది కాదు అని,రాకేష్ రెడ్డి జోకుడు కార్యక్రమాలు, లంచాలు ఇచ్చి వ్యాపారాలు చేసుకునే వ్యక్తి అని,ఇంకోసారి కాంగ్రెస్ నాయకులపై తప్పుడు మాట్లాడు మాటలు మాట్లాడితే అరికాలతో





సమాధానం చెప్తామని మానాల మోహన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లాతో దగ్గర సంబంధం ఉంది,కావున జిల్లాకు మూడు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను మంజూరు చేయడం జరిగిందని,అందులో ఒకటి ఆర్మూర్ నిజామాబాద్ రూరల్ బోధన్ నియోజకవర్గంలో మంజూరు చేయడం జరిగిందని కానీ రాకేష్ రెడ్డి చేసిందేమీ లేదు అని మానాల మోహన్ రెడ్డి అన్నారు.ప్రజలు కట్టిన టాక్సులో 100% కేంద్ర ప్రభుత్వానికి వెళ్తే అందులో రాష్ట్రానికి 30% కూడా రావడం లేదని దానిపైన రాకేష్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి మాట్లాడాలని, జిల్లాకు పసుపు బోర్డు తీసుకు వస్తానని చెప్పి ఇప్పటివరకు తీసుకురాని అరవింద్ ముందు మాట్లాడాలని అన్నారు.కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాలిగోటి గోటికి రాకేష్ రెడ్డి సరిపోడని, అంతర్జాతీయ స్మగ్లర్ రాకేష్ రెడ్డి అని,ఇంకోసారి కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు చేస్తే తప్పుడు మాట్లాడుతూ.. మాటలు మాట్లాడితే పండబెట్టి తొక్కుతామని మానాల మోహన్ రెడ్డి హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రానికి నిధులు కావాలని బిజెపి నాయకులు ఢిల్లీకి వెళ్లి మాట్లాడాలని అంతేగాని కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించొద్దని కాంగ్రెస్ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు అని మానాల మోహన్ రెడ్డి హెచ్చరించారు.ఈ సందర్భంగా నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అదేవిధంగా ప్రజా పాలన చూస్తుంటే బసమాసుర హస్తం లాగా ఉంది అని వాక్యాలు చేసిన దన్ పాల్ సూర్యనారాయణకు ఎక్కడ ప్రజా పాలనలో బసమాసుర హస్తం కనబడిందో వివరించాలని,వన్ టైం వండర్లాగా ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ధన్పాల్ సూర్యనారాయణ అని అన్నారు.రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల మేరకు అధికారంలోకి రాగానే దాదాపు 80% హామీలను అమలు చేయడం జరిగిందని అందులో ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని,500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ గాని,రైతు రుణమాఫీ గాని,సన్నబడ్లకు బోనస్ గాని,ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంచడం గాని, అదేవిధంగా రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా ఇందిరమ్మ కమిటీలను నియమించడం జరిగిందని,గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన రాక్షస పాలన నుండి తెలంగాణకు విముక్తి లభించిందని గతంలో టిఆర్ఎస్ చేసిన ఏడు లక్షల కోట్ల అప్పుకు వడ్డీలు కడుతూనే ప్రజలకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి గారు అమలు చేస్తున్నారని అన్నారు.ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సన్నిహితంగా ఉండి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి నిధులు తీసుకు రావాలి కానీ నిత్యం ప్రభుత్వాన్ని పై విమర్శలు చేస్తూ ఉంటే అభివృద్ధి జరగదని అభివృద్ధిపై దన్ పాల్ సూర్యనారాయణ దృష్టి పెట్టాలని కేశ వేణు హితవు పలికారు.ఇటీవల రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేసిన రోడ్డు పనులను నేనే చేశాను అని దన్పల్ సూర్యనారాయణ చెప్పుకోవడం చూస్తుంటే సిగ్గుచేటుగా ఉంది అని, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కృషితో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 18 వాటర్ ట్యాంకులతో ప్రతి ఇంటికి మంచి నీటి సదుపాయం గాని,అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకురావడం జరుగుతుందని కానీ వీటిని నేనే తీసుకువచ్చానని ధన్పాల్ సూర్యనారాయణ చెప్పడం చూస్తుంటే ఎవరో కన్నబిడ్డకు నేనే తండ్రిని అని చెప్పుకున్నట్టు ఉంది అని కేశ వేణు అన్నారు.నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా పాలనలో భాగస్వామ్యులై నిజామాబాద్ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నిజామాబాద్ ఎంపీగా ఉన్న అరవింద్ ఎందుకు నిజామాబాద్ ను స్మార్ట్ సిటీగా తీసుకురాలేదని ఆయన ప్రశ్నించారు.అదేవిధంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి మంజూరు చేసిన పది కోట్ల రూపాయల పనులు కొనసాగుతున్నాయని,వాటికి సంబంధించిన ప్రాణాలిక రూపొందుతుంది అని కేశ వేణు అన్నారు.మరొకసారి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తే మీకు ప్రజలే బుద్ధి చెప్తారాని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,జిల్లా అధ్యక్షులు వేణు రాజ్,జిల్లా సేవల అధ్యక్షులు సంతోష్,నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్ జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ సాయిలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్,దాత్రిక భాస్కర్,ముష్క పటేల్,ఎన్ఎస్ యుఐ నాయకులు నిఖిల్ రెడ్డి,హరీష్,కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# వెలమలను కించపరిచిన వీర్లపల్లి శంకర్ వెంటనే క్షమాపణ చెప్పాలి...

### - జమ్మికుంట పోలీస్ స్టేషన్లో స్థానిక తహసిల్దార్ కు ఫిర్యాదు...

హుజురాబాద్ డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక)షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,వెలమ కులాన్ని కించపరుస్తూ నాన రకాలుగా దూషించడంతో, కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, నివాసంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెలమ సంఘం, తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, పోల్నినేని సత్యనారాయణ రావు, సంపత్ రావు,లు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్, చేసిన వ్యాఖ్యలకు జమ్మికుంట పోలీస్ స్టేషన్లో, తాసిల్దార్ కు ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని అన్నారు. ఈ సందర్భంగా వెలమ కులాన్ని దూషించిన షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్, తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని లేనియెడల వెలమ కులస్తుల నుండి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జమ్మికుంట పట్టణ మండల వెలమ సంఘం నాయకులు



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తక్కళ్లపల్లి రాజేశ్వరరావు,పోలినేని సత్యనారాయణ రావు, పుల్లూరి సంపత్ రావు, మనోహర్ రావు,గోపాల్ రావు, రవీందర్ రావు,లింగారావు, రాజు రావు,తిరుపతిరావు, శ్రీనివాసరావు,రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# కౌలాస్ కోటను సందర్శించిన మంత్రి జూపల్లి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7: అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన కౌలాస ఖిల్లాను పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని కౌలాస్ ఖిల్లా (కోట)ను ఎంఎల్ఏ తోట లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, తదితరులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం సందర్శించారు. కోటలోని ప్రాముఖ్యత కలిగిన ఆనవాళ్లపై మంత్రి ఆరా తీశారు. కోటను తిలకించేందుకు నిత్యం పర్యాటకులు వస్తుంటారని, సెలవు దినాల్లో పర్యాటలకు సంఖ్య రెట్టింపుగా ఉంటుందని, మూడు రాష్ట్రాల ( కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ ) సరిహద్దులో ఉన్న ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ఎంతో ప్రసిద్ధి చెందిన కౌలాస్ కోట ఇప్పటికీ



చెక్కు చెదరలేదని, ఈ కోటను అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. దీనిపై సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి, నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నేర రహిత సమాజం కోసం కృషి చేద్దాం

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 07సమాజంలో అవినీతి అనే విషవృక్షాన్ని పెకిలించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. దేశ అభివృద్ధికి అవినీతి అనేది ఒక అడ్డుగోడ అని, దానిని తొలగించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను న్యాయమూర్తి అందజేశారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి,అవినీతి నిరోధక డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.కాకతీయ ఒలంపియాడ్ విద్యార్థులు



ఉమాశ్రీ, అక్షర, దుబ్బ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అక్షర తదితరులు బహుమతులు అందుకున్నారు. అవినీతి నిరోధక శాఖకు సహకరించిన ఫిర్యాదుదారులు, బాధితులు జిమ్ శ్రీనివాస్ రెడ్డి, అరవింద్ సైతం కు ప్రశంసాపత్రాలు అందజేశారు.

# పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..

### - నుడా చైర్మన్ కేశ వేణు

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 07ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని నుడా ఛైర్మన్ కేశ వేణు అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నగరంలోని పదో డివిజన్లో నిర్వహించిన కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశవేణు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వేణుగోపాల్ చారి, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్, కార్పొరేటర్ కోమల్, డిప్యూటీ మేయర్ ఫహీం, ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.



# నిజామాబాద్ కాంగ్రెస్ భవన్ లో సీనియర్ నాయకుడితో కార్యకర్త బాహాబాహీ...

### -చాయ్ మీద పడిందని కార్యకర్తపై నాయకుడి ఆగ్రహం..

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 07నిజామాబాద్ జిల్లా కేంద్రంలోనికాంగ్రెస్ భవన్ లో నిర్వహించిన సమావేశంలో మైనార్టీ విభాగం సీనియర్ నాయకుడితో ఓ కార్యకర్త బాహాబాహీకి దిగాడు. ఇదంతా ప్రజాపాలన విజయోత్సవాల ఇన్ చార్జి వేణుగోపాలచారి ముందే జరిగింది. చాయ్ ఇచ్చే సమయంలో మీద పడడంతో పార్టీ మైనార్టీ విభాగం సీనియర్ నాయకుడు జావిద్ అక్రమ్ తనతో



దుర్భాషలాడారని ముషపటేల్ వాగ్వావాదానికి దిగాడు.

# శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి పూజా కార్యక్రమంలో పాల్గొన్న పిర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 7 ( తెలంగాణ పత్రిక)శ్రీ కార్యసిద్ధి గణపతి దేవాలయం,పీర్జాదిగూడ, వరంగల్ హైవే సిపిఆర్ ఐ ఎదురుగా జరిగిన శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్ అమర్ సింగ్ .ఈ వేడుకలు భక్తుల మధ్య అత్యంత ఉత్సాహంగా జరిగాయి.మేయర్ అమర్ సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ మహోత్సవం వేడుకలలో సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి,పాశం బుచ్చి యాదవ్,తవిటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నిజాం సాగర్ కు పూర్వ వైభవం తీసుకువస్తాం





## -పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం
## -టూరిజం ప్రమోషన్ లో భాగంగా నిజాం సాగర్ ప్రాజెక్ట్ ను్సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 : వందేండ్ల చరిత్ర కలిగిన నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్ లో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు నిజాంసాగర్ ప్రాజెక్టు ను సందర్శించారు. నిజాంసాగర్‌లో ప్రాచీన కట్టడాలైన గోల్‌బంగ్లా, గుల్‌గస్త్ బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. నిజాంసాగర్ జాలాశాయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవిన్యూ శాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, జలాశయం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం నిజాజంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచిన చెక్కుచెదరలేదని అన్నారు. మూడు కాలాలు ఎప్పుడు నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారుప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యంతో పీపీపీ) ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని వెల్లడించారు. నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ లో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తో చర్చించి, దీన్ని పూర్తిగా ఆధునీకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, నీటి పారుదల శాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బిసి సంఘం రుద్రంగి చందుర్తి మండల కమిటీల ఎన్నిక

## -రుద్రంగి మండల అధ్యక్షులుగా మీసాల మల్లేష్ పటేల్

తెలంగాణ పత్రిక.చందుర్తి మండలం.డిసెంబర్ 07
జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యకల పరుశురాం సూచన మేరకు రుద్రంగి మండల అధ్యక్షులుగా మీసాల మల్లేష్ పటేల్ ను , చందుర్తి మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో మండల ఉపాధ్యక్షులుగా హనుమయ్య చారి,మండలం ప్రధాన కార్యదర్శి గా వనపర్తి సతీష్ గా మండల అధికార ప్రతినిధిగా మట్కాం మల్లేశం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా చిగుర్ల మల్లేశం కార్యదర్శిగా వట్టిమల్ల రవి, బొరిగే ప్రసాద్ లను, నియమిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పరుశురాం నియామక పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి



గౌడ్, అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్ ,వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ అరుణ్ తేజ చారి, చందుర్తి మండల అధ్యక్షులు అమరబండ ప్రసాద్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీ ప్రారంభించిన: కలెక్టర్





నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 07
సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి చేపట్టిన ర్యాలీని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జెండా ఊపి ప్రారంభించారు. మాజీ సైనికులు,సైనికులు,వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ సీ సీ క్యాడెట్లు,ఆర్మీ అధికారులు, సిబ్బంది జిల్లా పాలనాధికారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి,గౌరవ వందనం సమర్పించారు. అదనపు కలెక్టర్ అంకిత్ తో పాటు కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు సైనిక సంక్షేమ నిధికి తమవంతుగా విరాళాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..దేశ రక్షణ కోసం సాయుధ దళాలకు చెందిన సైనికులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ,రేయింబవళ్లు శ్రమిస్తున్నారని అన్నారు. వారి కృషి వల్లే మనమంతా ప్రశాంత వాతావరణంలో ద్కెనందిన జీవనాలు వెళ్లదీస్తున్నామని అన్నారు. సైనికుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తిస్తూ,వారి పట్ల,వారి సేవల పట్ల గౌరవభావంతో మెలగాలని, సాయుధ దళాలకు మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి రమేష్,కార్యాలయ సిబ్బంది సులేమాన్,బదాం గంగామోహన్,ఉమేర్,మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.ప్రసాద్, కార్యదర్శి బి.రవికాంత్, యం.దివాకర్ రెడ్డి,గుజరాతీ మోహన్, అబ్రహం,సుజాత, సరస్వతి,లలిత,లక్ష్మీ, జయశ్రీ, కామారెడ్డి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ సైనికుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# యాసంగి పంటకు పూర్తిగా సాగునిరు ఇవ్వాలని కోరిన రైతులు

## -సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి

పెబ్బేరు,డిసెంబర్ 07(తెలంగాణ పత్రిక )యాసంగి పంటకు పూర్తిగా సాగునీరు అందించాలని, శనివారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, పెబ్బేరు మండల పరిధిలో ఉన్న శాఖాపురంవై గ్రామ రైతులు కోరడమైనది. ఎమ్మెల్యే వెంటనే సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి యాసంగి పంట పూర్తయ్యే వరకు సాగునిరు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ప్రభుత్వం ఇస్తున్న 500 బోనాస్ రైతుల అకౌంట్లో జమ అయిన సందర్భంగా, రైతులను,కావలి గోవింద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో,ఎమ్మెల్యే మెగా రెడ్డి సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు,జక్కుల గోవింద్, ఎరుకలి శాంతాయ్య, వెంకట చలం,పగుడాల మహానంది బలరాం, గొల్ల



బాలస్వామి,గొల్ల రమేష్, వెంకటేష్ రెడ్డి, బదుదాలి అడివన్న,జక్కుల రవి, జక్కుల గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన అమ్మాయి నీ నిజామాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ గుర్తించారు.

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ఓ బాలిక అదృశ్యమైన ఘటన పట్టణంలో గత రెండు రోజులుగా హాట్ టాపిక్ గా మారిన విషయం తెలిసిందే. పట్టణంలోని విజ్డమ్ ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి గురువారం మధ్యాహ్నం స్నేహితులను కలిసి వస్తానని వెళ్లి ఎంతకీ తిరిగి



రాకపోవడంతో హాస్టల్ వార్డెన్ తల్లిదండ్రులకు చెప్పగా విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు గురువారం నుండి గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం రాత్రి నిజామాబాద్ పట్టణంలోని ట్రాఫిక్ ఎస్సై సంజీవ్ ఆధీనంలో బాలిక ఉన్నట్టు ఆచూకీ సమాచారం అందుకున్న పల్లి సీఐ బృందంతో నిజామాబాద్ చేరుకొని అమ్మాయిని తీసుకొచ్చారు.

# పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గరిక సుధాకర్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్డిసెంబర్ 7 ( తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరము పాలన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గరిక సుధాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల్లో చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరంలో చేసి నిరూపించింది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్... మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ వైస్ చైర్మన్.. శ్రీధర్ రెడ్డి.(బాలు బి ).. కాంగ్రెస్ నాయకులు ఏరువ అశోక్ బండ వినేష్ తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్

## -ఆటో డ్రైవర్ల జీవనోపాధిని కాపాడాలి.
## -ఫిట్నెస్ పెండింగ్ చాలాన్లు రద్దుచేయాలి
## -ఆటో యూనియన్ సంఘాల నిరసనలు..

హుజురాబాద్ డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండల పరిధిలోని స్థానిక బస్టాండ్ ఏరియా, కొత్తపల్లి మడిపల్లి చౌరస్తా వద్ద శనివారం రోజున, రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బందుకు పిలుపునిచ్చిన యూనియన్ సంఘాలు నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆటోలను బందు చేస్తూ నిరసనలు వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టి నేటితో సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని, ఈ పథకం వలన ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని రాష్ట్రవ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టడం వలన నాలుగు లక్షల ఆటో కార్మికులు రోడ్డున పడ్డామని కావున ఇట్టి పథకాన్ని ఆటో డ్రైవర్ల జీవనోపాధిని కాపాడాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7వ తేదీ శనివారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఆటోలను బందు చేసి తెలంగాణ ప్రభుత్వానికి తమ నిరసనలు వ్యక్తం చేశారు. మరియు ఇన్సూరెన్స్ ఫిట్నెస్ పెండింగ్ చాలాన్లు రద్దుచేసి తమకు న్యాయం చేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం 12,000 రూపాయల ఆర్థిక సాయం



తక్షణమే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు, ఇట్టి నిరసన కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ మారపల్లి శ్రీనివాస్, హుజురాబాద్ నుండి జమ్మికుంట రూటు టౌన్ ప్రెసిడెంట్ గుడ్ల కిట్టయ్య, కొత్తపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మంథిని శ్రీహరి, వైస్ ప్రెసిడెంట్ ధరుగుల కుమార్, క్యాషియర్ నేరెళ్ల రంజిత్, మరియు డ్రైవర్స్ ఎండి హబీబ్ , కే శ్రీనాథ్, బి మల్లేష్ ఎం సుక్కయ్య, కే.ప్రవీణ్, తదితరులు డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోజు కో పాఠశాల సందర్శించిన ఎంఈఓ

రామడుగు మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 7రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోజు ఒక్క పాఠశాల సందర్శిస్తున్న ఎంఈఓ అంబాటి వేణు కుమార్ పిల్లలకు ఎలాంటి ఆహారం పెడుతున్నారు అని పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు రోజు ఏమి కాయకూరలు వండి పెడుతున్నారు, వంటలు ఎలా ఉన్నాయి, కోడిగుడ్లు ఎన్ని రోజులకు ఒక్కసారి ఈస్తున్నారు అంతేకాకుండా వాటర్ సౌకర్యాలు పాఠశాలలో గదులు ఎలా ఉన్నాయి పాఠశాల మొత్తం తానికి చేశారు ,పిల్లలతో కలిసి భోజనం చేశారు ఇలా ప్రతి రోజు ఒక్క పాఠశాల తనిఖీ చేయమని జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం తానికి చేస్తున్నామని అంబాటి వేణుకుమార్ ఎంఈఓ వివరిస్తూ తెలిపారు



# స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు

## -ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్-ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రారంభం

సిరిసిల్ల, డిసెంబర్07.(తెలంగాణ పత్రిక):దివ్యంగులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆద్వర్యంలో రూ. 4.5 కోట్లతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి, మానకొండూరు ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో నిర్మించిన బంక్ లో దాదాపు 24 మంది దివ్యంగులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల కు ఉపాధి కల్పించామని తెలిపారు. ప్రభుత్వ అవసరాలకు ఇదే బంక్ నుంచి పెట్రోల్, డీజిల్ ఇక్కడే కొనుగోలు చేయాలని కోరారు. ఈ బంక్ దేశం, రాష్ట్రంలోనే మొదటిదని చెప్పారు. దివ్యంగులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చొప్పదండి, మానకొండూరు ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. బంక్ ప్రారంభించేందుకు కృషి చేసిన కలెక్టర్ ను అభినందించారు. బంక్ సరిగా కొనసాగేలా, అభివృద్ధికి సిబ్బంది పనిచేయాలని సూచించారు.




దీని అభివృద్ధితో మీ అందరికీ ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఇక్కడ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్డిసెంబర్ 7 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం డాక్టర్,, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పల్లె ప్యారడైజ్ లో చైనింగ్ ఫేనిసింగ్ కి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే భవాని నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ నీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డి ఈ బాల కృష్ణ , ఏ ఈ కీర్తి ,డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, పల్లె ప్యారడైజ్ అధ్యక్షుడు ఏనుగు రాజీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, శ్రీకాంత్ గుప్త, దన సాగర్



రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, రామ చందర్ భవాని నగర్ ప్రెసిడెంట్ శేఖర్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాములు కాలనీ వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట...

**-చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్**

**-హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల, డిసెంబర్ 07.(తెలంగాణ పత్రిక):ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలో రూ. 1 కోటి 56 లక్షలతోప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించగా, విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు.ఈ ప్రాంతంలో పేద ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సుమారు 240 పై చీలుకు నూతన అంబులెన్స్ లను మంజూరు చేసిందని అందులో భాగంగా రుద్రంగి,కొనరావుపేట మండల కేంద్రాలకు అంబేలెన్సు లను మంజూరు చేశామని తెలిపారు.. రుద్రంగి మండల కేంద్రంలో 1.50 కోట్లతో నూతన ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించామని తెలిపారు..ఉమ్మడి రాష్ట్రంలో డీఎస్సీ వేశారని, ఈ ఏడాది ఇప్పటివరకు వివిధ శాఖల్లో దాదాపు 55000 ఉద్యోగాలు భర్తీ చేశామని, వాటిలో 12 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యం అందుబాటులోకి ఉంచాలని సంకల్పిస్తుందని అన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి మాల్యాల గ్రామానికి వచ్చి 1737 కోట్ల తో సాగునీటి ప్రాజెక్టులకు అంకురార్పణ చేసారని తెలిపారు.. ఆనాడు పేద ప్రజల కోసం 2 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ ప్రారంభం చేసుకొని నేడు దానిని 10 లక్షల వరకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు..ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో ఎప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా 800 కోట్ల మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు..ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుంచి ఎల్వోసి, ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా సుమారు 10 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు..రాజకీయంగా జన్మనిచ్చిన చందుర్తి మండలాన్ని ఎప్పుడు కూడా మరిచిపోనని తెలిపారు... ఒక్క ఒక్కో మెట్టు ఎక్కుతూ ఇంత వరకు వచ్చనని అన్నారు.చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని త్వరలోనే 30 పడకల ఆసుపత్రికి మార్పు నాకు కృషి చేస్తానని చెప్పారు.. రుద్రంగి మండల కేంద్రానికి 42 కోట్లతో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు..గత ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను మోసం చేసిందని ,కానీ ప్రజా ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు.. తెలంగాణ రాష్ట్రంలో మొదటి ఎక్సగ్రెసియా చెక్కును వేములవాడ నియోజకవర్గ పరిధిలోనే ఇచ్చామని,జిల్లాలో 17 మందికి ఇవ్వడం జరిగిందని అన్నారు..రైతులకు ఏక కాలంలో2 లక్షల రుణమాఫీ చేసాం అని అన్నారు.. గతంలో ఎమ్మెల్యే కాకున్నా ఒకే మండలంలో రెండు జూనియర్ కాలేజ్ లను మంజూరు చేయించనని తెలిపారు..మొన్నటి రోజున మాల్యాల గ్రామంలో నూతన బ్యాంక్ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు..తనను ఉమ్మడి ఆస్తిగా భావించాలని తనద్వారామన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తాననిచందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాసిరిసిల్ల, డిసెంబర్ 07.(తెలంగాణ పత్రిక):ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలో రూ. 1 కోటి 56 లక్షలతోప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించగా, విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు.ఈ ప్రాంతంలో పేద ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సుమారు 240 పై చీలుకు నూతన అంబులెన్స్ లను మంజూరు చేసిందని అందులో భాగంగా రుద్రంగి,కొనరావుపేట మండల కేంద్రాలకు అంబేలెన్సు లను మంజూరు చేశామని తెలిపారు.. రుద్రంగి మండల కేంద్రంలో 1.50 కోట్లతో నూతన ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించామని తెలిపారు..ఉమ్మడి రాష్ట్రంలో డీఎస్సీ వేశారని, ఈ ఏడాది ఇప్పటివరకు వివిధ శాఖల్లో దాదాపు 55000 ఉద్యోగాలు భర్తీ చేశామని, వాటిలో 12 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యం అందుబాటులోకి ఉంచాలని సంకల్పిస్తుందని అన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి మాల్యాల గ్రామానికి వచ్చి 1737 కోట్ల తో సాగునీటి ప్రాజెక్టులకు అంకురార్పణ చేసారని తెలిపారు.. ఆనాడు పేద ప్రజల కోసం 2 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ ప్రారంభం చేసుకొని నేడు దానిని 10 లక్షల వరకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు..ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో ఎప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా 800 కోట్ల మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు..ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుంచి ఎల్వోసి, ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా సుమారు 10 కోట్లు మంజూరు



చేయడం జరిగిందని అన్నారు..రాజకీయంగా జన్మనిచ్చిన చందుర్తి మండలాన్ని ఎప్పుడు కూడా మరిచిపోనని తెలిపారు... ఒక్క ఒక్కో మెట్టు ఎక్కుతూ ఇంత వరకు వచ్చనని అన్నారు.చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని త్వరలోనే 30 పడకల ఆసుపత్రికి మార్పు నాకు కృషి చేస్తానని చెప్పారు.. రుద్రంగి మండల కేంద్రానికి 42 కోట్లతో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు..గత ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను మోసం చేసిందని ,కానీ ప్రజా ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు.. తెలంగాణ రాష్ట్రంలో మొదటి ఎక్సగ్రెసియా చెక్కును వేములవాడ నియోజకవర్గ పరిధిలోనే ఇచ్చామని,జిల్లాలో 17 మందికి ఇవ్వడం జరిగిందని అన్నారు..రైతులకు ఏక కాలంలో2 లక్షల రుణమాఫీ చేసాం అని అన్నారు.. గతంలో ఎమ్మెల్యే కాకున్నా ఒకే మండలంలో రెండు జూనియర్ కాలేజ్ లను మంజూరు చేయించనని తెలిపారు..మొన్నటి రోజున మాల్యాల గ్రామంలో నూతన బ్యాంక్ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు..తనను ఉమ్మడి ఆస్తిగా భావించాలని తనద్వారామన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని

# దేశానికే తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఒక రోల్ మోడల్...

**-శాంతి భద్రతల కాపాడటంలో జిల్లా పోలీసు యంత్రాంగం ముందంజలో ఉంది**

**-ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**

**-ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు - 2024 సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా పోలీస్ డే..**

**-ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ విభాగాల స్టాల్స్,జాగిలాల**

పదర్శనసిరిసిల్ల, డిసెంబర్ 07.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని పోలీస్ డే కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,పోలీస్ అధికారులు,విద్యార్థిని విద్యార్థులు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నేరాలు అరికట్టడంలో తెలంగాణ పోలీస్ దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు.ఏ ఉద్యోగంలోనైనా సెలవులు ఉంటాయి కానీ పోలీసులు వారికి సెలవు లేకుండా నిరంతరం కష్టపడతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజల అభ్యున్నతికి,ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని,ఎక్కడైతే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయో అక్కడే ప్రజా సంక్షేమం,అభివృద్ధి జరుగుతుందన్నారు.జిల్లాలో శాంతి భద్రతలు కాపాడటంలో ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం ముందుందన్నారు.నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు కాబట్టి వారికి సమాజం పై,పోలీస్ శాఖ పై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆయుధాలు వాటి పని తీరు, నెరలు చేధించడం, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్,ఆకతాయిల భారతం పట్టె షీ టీం, అల్లర్లు జరిగినప్పుడు చదరగోట్టే వాహనాలు పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విద్యార్థులకు విషయ పరిజ్ఞానం పెంపొందించడం కోసం స్టాల్స్ ను ఏర్పాటు చేయడం పట్ల ఎస్పీ ని అభినందించారు.మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ విభాగాల స్టాల్స్ ను సందర్శించడం జరిగిందని, పోలీస్ శాఖ ఉపయోగిస్తూన శాంకేతిక పరిజ్ఞానం గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పజా పాలన ప్రజా విజయోత్సవాలు -2024 సందర్భంగా పోలీస్ డే నిర్వహించడం జరిగిందని,అందులో భాగంగా హాజరైన విద్యార్థిని విద్యార్థులకు ఆయుధాలు పని తీరు, డిజాస్టర్ రెస్పాన్స్ టీం,బీడీ టీమ్, పోలీస్ స్టేషన్ పని తీరు, ట్రాఫిక్ నియంత్రణ, షీ టీం పని తీరు, పోలీస్శాఖలోవినియోగిస్తున్నకమ్యూనికేషన్,ఫ్రింగర్ ప్రింట్ ,ఐటీ సెల్, సైబర్, గంజాయి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, అల్లర్లు



జరిగిన సందర్భంల్లో వినియెగించే వాహనాల కు సంబంధించిన వివిధ స్టాల్స్ ఏర్పాటు చేసి అవగహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు మధుకర్, రమేష్,లు,ఎస్.ఐ లు,ప్రజాప్రతినిధులు,విద్యార్థిని విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేతన్నల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు...

**-ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ గ్యారెంటీ పథకాల అమలు**

**-నైపుణ్య కేంద్రం ద్వారా యువకులకు శిక్షణ అందించి బహుళ జాతి కంపెనీలో ఉపాధి**

**-నేతన్నలకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక ఆర్డర్లు అందిస్తాం**

**-చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్**

సిరిసిల్ల, డిసెంబర్07.(తెలంగాణ పత్రిక):నేతన్నల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని ప్రభుత్వ అభివృద్ధి ప్రజలను చేసి ప్రారంభించారు. చేనేత జౌళి శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు సంబంధించి నివేదిక తెలియజేశారు. టెక్స్ టైల్ పార్కులో జుకి శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు, టెక్స్ పోర్ట్ కంపెనీ లో ఉద్యోగాలు సాధించిన మహిళలకు నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గత సంవత్సర కాలంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమం, అభివృద్ధి సమకాలికంగా భావిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగించారని అన్నారు. నేతన్నలు,మహిళలు యువకులు, రైతులు మొదలగు అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, దీనికి నిదర్శనంగా 700 కోట్ల పై చిలుకు పనులకు సీఎం ఇటీవలే శంకుస్థాపన చేశారని, సిరిసిల్ల జిల్లాకు దాదాపు 1000 కోట్లను సీఎం కేటాయించారని అన్నారు. సిరిసిల్ల కు సంబంధించి సాగు నీరు అందించే ప్యాకేజీ 9 పనులు , చోప్పదండి సంబంధించి శ్రీపాద ఎల్లంపల్లి పనులు వేగవంతం చేస్తున్నామని అన్నారు. సిరిసిల్లలో నేతన్నలకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను పూర్తి స్థాయిలో చెల్లించడం జరిగిందని అన్నారు. గత సంవత్సర కాలంలో నేతన్న లకు దాదాపు 370 కోట్లు అందించామని అన్నారు. టెస్కో ద్వారా గోడౌన్ల ఆధునీకరణ కాకుండా మర మగ్గాలకు త్రిఫ్ట్ నిధుల క్రింద 36 కోట్ల 44 లక్షల సబ్సిడీ సబ్సిడీ, నేతన్న భీమా క్రింద రెండు కోట్ల 15 లక్షల రూపాయలు విడుదల చేశామని, నూలు సబ్సిడీ క్రింద 6 కోట్ల 32 లక్షలను ప్రజా ప్రభుత్వం అందించి నేతన్నలకు అండగా నిలిచిందని, ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తూ వేములవాడలో ఏర్పాటు చేసిన నూలు డిపో ద్వారా నేతన్నలకు నూలు అందించడం జరుగుతుందని అన్నారు. 50 కోట్ల నూలు డిపో ను భవిష్యత్తులో 100 కోట్లకు విస్తరిస్తామని, నేతన్నలకు పని కల్పించేందుకు చర్యలు తీసుకుంటూ మహిళా సంఘాలకు 2 చీరలు అందించే ఆర్డర్ ను కూడా నేతన్నలకు అందిస్తామని అన్నారు. ప్రభుత్వాని సంబంధించిన ఇతర ఆర్డర్లు కూడా నేతన్నలకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అవలంబించిన ఆర్థిక విధానాల ద్వారా రాష్ట్రం చాలా నష్టపోయిందని, ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని అన్నారు. ఒకటే రోజు అద్భుతాలు సాధ్యం కావని, భవిష్యత్తులో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట నెరవెరుస్తామని అన్నారు.ప్రభుత్వం ఐటిఐ కేంద్రాలను 4 వేల కోట్ల ఖర్చు చేసి



అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లు గా తీర్చిదిద్దుతూ యువతకు వివిధ రంగాలలో నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని, అదే సమయంలో క్రీడలను ప్రోత్సహిస్తూ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం పనిచేస్తుంటే ప్రతిపక్షాలు వాట్సప్ యూనివర్సిటీ ద్వారా అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయని దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్ పిలుపునిచ్చారు. పేదలకు ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల కే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రి లలో ఉచిత వైద్యం, మహిళల ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన వేములవాడ ఆలయ అభివృద్ధిని దాదాపు 100 కోట్లతో ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్, సంక్షేమ శాఖలకు అవసరమయ్యే స్కూల్ యూనిఫార్మ్ ఆర్డర్లను నేతన్నలకు అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ కళా చక్రపాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, చేనేత జౌళి శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ధర్నా



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 నిజామాబాద్ ధర్నా చౌక్ వద్ద డిమాండ్లు పరిష్కరించాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పి.ఆర్.టి.యు తెలంగాణ అధ్యక్షులు కృపాల్ సింగ్ %హూహూ% ఉద్యోగులకు మద్దతు తెలిపి మాట్లాడారు. తక్షణమే విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని, మరణించిన ఉద్యోగ కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే (ఎస్ ఎస్ ఎ) ఉద్యోగుల పట్ల గౌరవంగా సమస్యలు పరిష్కరించాలని రెగ్యులర్ అయ్యేవరకు (పి ఆర్ టి యు) తెలంగాణ సంఘం ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కృపాల్ సింగ్ తో పాటు ప్రధాన కార్యదర్శి కనకాపురం రవీందర్ పాల్గొన్నారు.

## ట్రాక్టర్ క్రేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్



**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-మొదటి సారి పట్టుపడితే వేయి రూపాయల జరిమానా, రెండవసారి వాహనం సీజ్**

**- క్రేజ్ వీల్స్ వినియోగం వల్ల రోడ్లకు నష్టం వాటిల్లుతుంది**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-07 (తెలంగాణ పత్రిక): ట్రాక్టర్ క్రేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వరి నాట్లు వేసే సీజన్నేపథ్యంలో ట్రాక్టర్ వాహనాలను రోడ్ల పై క్రేజ్ వీల్స్ తో నడుపడం వల్ల రోడ్లు నష్టానికి గురవుతున్నాయని , రోడ్ల పై క్రేజ్ వీల్స్ తో ట్రాక్టర్ నడపడం మొదటిసారి గమనిస్తే 1000 రూపాయల జరిమానా, రెండవసారి గమనిస్తే వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, క్రేజ్ వీల్స్ తో ట్రాక్టర్ రోడ్ల పై నడుపవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## యువజన మండల ఉపాధ్యక్షులకు ఘనంగా సన్మానం



ల్లారెడ్డిపేట, డిసెంబర్ 07.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎలక్షన్ ద్వారా ఎన్నికైన మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ రాజు నాయక్, కొండే రాజిరెడ్డి లను కాంగ్రెస్ పార్టీ మండల మార్కెట్ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య జిల్లా కార్యదర్శి పందిర్ల లింగం గౌడ్ గిరిధర్ రెడ్డి బిసి సెల్ అధ్యక్షుడు అనవేణి రవి సిటీ ప్రెసిడెంట్ చిన్ని బాబు యశోద కమిటీ డైరెక్టర్లు సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి, మెండే శ్రీను, రొడ్డ రామచంద్రం, మనుక సతీష్, నంది కిషన్ తదితరులు పాల్గొన్నారు .ఎలక్షన్ సమయంలో తమకు సహకరించిన ప్రతి గ్రామ శాఖ అధ్యక్షుడికి , యువజన గ్రామ శాఖ అధ్యక్షులకు మండల నాయకులకు ప్రతి ఒక్కరికి బానోత్ రాజు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు

## పంట పొలాలకు భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వాడాలి







**-గ్రీన్ క్రాస్ సంస్థ** సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07(తెలంగాణ పత్రిక ): ప్రపంచ నేల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా శనివారం సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్ )మండల పరిధిలోని అయ్యవారికుంట తండ, మిడతనపల్లి గ్రామాలలో ఐటిసి -యం.యస్. కె మరియు గ్రీన్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్రాస్ సంస్థ ఆగ్రానమిస్ట్ రాంబాబు, ఇంజనీర్ నవీన్ లు పాల్గొని మాట్లాడుతూ రైతులందరూ భూసార పరీక్షలు నిర్వహించుకుని వాటి ఆధారంగానే ఎరువులు వాడాలని మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడొద్దని, అదేవిధంగా సేంద్రియ, బయో ఎరువులను ఎక్కువగా తీసుకోవడం వలన నేల ఆరోగ్యం బాగుంటుందని వీటితోపాటు పెంటదిబ్బలు ,చెరువు మట్టి తోలించడం, వర్మి కంపోస్టు ఇలాంటివి వాడుతూ రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించినప్పుడు నేలలో కార్బన్ శాతం పెరిగి నాణ్యమైన పంట రావటమే కాకుండా, నేల ఆరోగ్యంతోపాటు మానవుల ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి,రైతులందరితో సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుతామని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్గనైజర్స్ ఇస్రం ఉపేందర్, అనంతుల రవీందర్, రైతులు గుగులోతు కోట్యా, సైదులు, మంగమ్మ, రాంరెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి,తదితర రైతులు పాల్గొన్నారు.

## మెనూ చార్జీలు పెంచకుండా నాణ్యమైన భోజనాన్ని ఎలా పెడతారు..

### -ప్రేమ పావని.రాష్ట్ర అధ్యక్షురాలు.

•నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్07 శనివారం ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ 2వ జిల్లా మహాసభ నిర్వహించడం జరిగింది..ఈ మహాసభకు బైరి సాయమ్మ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని గారు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 20 వేల పైచిలుకు పాఠశాలలో 54 వేలమంది మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నారని నాణ్యమైన భోజనం బడుగు బలహీన వర్గాల పిల్లల పెడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో గురుకులాల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మంచి పేరు తీసుకురావటంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కానీ ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస గుర్తింపు ఇవ్వకుండా విద్యార్థులకు సరిపడా కార్మికుల సంఖ్యను పాఠశాలల్లో పెంచకుండా కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకుండా, మెనూ ప్రకారం చార్జీలు పెంచకుండా కార్మికుల శ్రమను దోచుకోవటంతో పాటు ఆర్థికంగా అప్పుల పాలు చేసే పద్ధతుల్లో వ్యవహరిస్తున్నారన్నరు. రాష్ట్రంలో ఎక్కడో ఒక ప్రాంతంలో ప్రభుత్వం పంపిన నాణ్యత లేని బియ్యం వల్ల పిల్లలు అనారోగ్యం పాలో అవుతే దానిపై విచారణ జరపకుండా మధ్యాహ్న భోజన ఏజెన్సీలను తొలగించడానికి పాల్పడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఒకటి తాగాలంటే 10 రూపాయల ఖర్చు అవుతున్న పరిస్థితుల్లో ఆరు రూపాయలకు నాణ్యమైన భోజనాన్ని ఏరకంగా వండి పెడతారని ప్రశ్నించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయల మెనూ చార్జి పెంచడంతోపాటు ఎన్నికల హామీలో భాగంగా 10,000 రూపాయల వేతనాన్ని అమలు చేయాలని ఆశ ,అంగన్వాడి కార్మికుల వలె మధ్యాహ్న భోజన కార్మికులకు యూనిఫారాలు ఇవ్వాలని, గుర్తింపు




కార్డులు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.మహాసభలో ఏఐటీయూసీ రాష్ట్రకార్యదర్శి వై .ఓమయ్య .సి పి ఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, ధన భోజనం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి, లు ఈ మహాసభలో నాయకులు హనుమాన్లు, నాగలక్ష్మి, రూప, గంగామణి, రమ్య ,గంగాధర్, సవిత, కవిత, గౌస్ 24 మండలాల మధ్యాహ్న భోజన నాయకులు కార్మికులు పాల్గొన్నారులి.

## చిలుక నగర్ (చిలికేశ్వర) హరి హర క్షేత్రంలో ఉప ఆలయాలకు శంకు పూజ,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్డిసెంబర్ 7( తెలంగాణ పత్రిక)చిలుక నగర్ హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర గాయత్రి అంజనేయు స్వామి దేవాలయం పున్నరునిర్మాణంలో భాగంగా శనివారం ఉప ఆలయములకు శంకు పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గాయత్రి దేవి అమ్మవారి ఆలయం, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ అయ్యప్ప స్వామి గర్భఆలయములకు శంకుస్థాపన చేసి శంకులను స్థాపించడం జరిగింది. ఆలయకమిటీ చిల్కానగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోమకర్ రెడ్డి దంపతులు అయ్యప్ప సేవా సమితి చిల్కానగర్ స్వాములవారు చేతుల మీదుగా ఆలయ ప్రధాన అర్చకులు పూజరి ఉదయ్ కుమార్ శర్మ సమక్షంలో శంకులను స్థాపించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ , కోశాధికారి అమృత్ రావు, ఉపా కోశాధికారి ఆడెపు అంజయ్య, గోనె అంజయ్య , కావాలి నర్సింహ్మా, పి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ అడవిలో మహిళపై గొంతు కోసి హత్యాయత్నం

### -చాకచక్యంగా నిందితుడి నుంచి తప్పించుకుని
### -ప్రాణాలతో బయటపడ్డ మహిళ.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 8 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం. నవాబుపేట నుండి తీగలపల్లి గేటు కు వెళుతున్న మహిళకు లిఫ్టు ఇస్తానని చెప్పి అడవిలోకి తీసుకెళ్లి బంగారు ఆభరణాల అపహరించి ఆపై మహిళను గొంతు కోసిన ఘటన మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామ పంచాయతీలోని ఫతేపూర్ మైసమ్మ అడవిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నవాబుపేట మండల పరిధికి చెందిన ఒక మహిళను నవాబుపేటలోని కళ్ళు దుకాణంలో కల్లు తాగుతుండగా కూచూరు గ్రామానికి చెందిన కరుణాకర్ రెడ్డి వ్యక్తి తనను గమనించి బయటికి వెళ్లి మహిళ ఉదండాపూర్ కు వెళ్లాలని బస్సు కోసం వేచి చూడగా తనను గమనించిన కరుణాకర్ రెడ్డి నేను అటువైపే వెళుతున్నాను తీగలపల్లి గేటు దగ్గర దించుతానని నమ్మబలికి తన ప్లాటినా ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని తీగలపల్లి గేటు దగ్గర మహిళ దిగాల్సి ఉండగా ఆమె ఆపినా కూడా ఆపకుండా దర్గా కంటే కొంచెం ముందుకు వెళ్ళగా పొదల్లోకి తీసుకెళ్లి మహిళను కిందపడేసి తన ఒంటిపై ఉన్న బంగారు అభరణాలు మెడలో ఉన్న బంగారు ఆభరణాలు తీసుకోబోగ మహిళ అడ్డుకోవడంతో కరుణాకర్ దగ్గర ఉన్న మారణాయుధం కత్తితో ఆమె మెడలో ఉన్న చైను కట్ చేసి మహిళను గొంతు కోశాడు. భయాందోళనకు గురైన మహిళ మెడ గాయంతో రక్తం కారుతున్న గానే మహిళను ఇబ్బంది పెట్టడంతో మహిళా చాకచక్యంగా అతని నెట్టివేసి పారిపోతుండగా అక్కడే ఉన్న బీరు సీసాతో ఆమె తలపై కొట్టగా తలకు కూడా దెబ్బ తగిలి రక్తస్రావం జరిగింది. కరుణాకర్ రెడ్డి తాగిన మైకంలో ఉన్నందున చాకచక్యంతో తప్పించుకొని తీవ్రత రక్తస్రావంతో రోడ్డుపైకి వచ్చిన మహిళ బాటసారిలను ఆపి సమాచారం చెప్పగా బాటసారులు నిందితునికి దేహశుద్ధి చేసి పోలీసులకు ఫోన్ చేసి అప్పగించారు.నవాబుపేట పోలీసులు వచ్చి నిందితున్ని అదుపులోకి తీసుకొని మహిళ చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మహిళలకు గొంతుకు తలకు గాయాలయ్యాయని మహిళ ప్రాణానికి ప్రమాదం లేదని వైద్యులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా కరుణాకర్ రెడ్డికి గతంలో రెండు మహిళల హత్య కేసులు మానభంగం చేసి చంపేసిన కేసులు దొంగతనం కేసులు కూడా ఉన్నాయని పలువురు చెబుతున్నారు. కరుణాకర్ రెడ్డి ఎన్ని రోజులు జైల్లో ఉన్న చిప్పకూడు తిన్న అతని ప్రవర్తన మాత్రం మార్పు లేదని జైల్లోనే ఉంచాలని అతడు బెయిల్ పై వచ్చి ఒంటరిగా కనిపించే మహిళలను టార్గెట్ చేస్తాడని పరిసర గ్రామాల మహిళలకు ప్రాణహాని ఉంటుందని చెబుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం వివరాలను నమోదు చేయడం కీలకం

### -ఎలాంటి పొరపాట్లు తావివ్వద్దు.
### -జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు తెలంగాణ పత్రికదిశంబర్ 7,( ములుగు జిల్లా ప్రతినిధి )రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులను గుర్తించడానికి ఇండ్ల స్థలాల వివరాల నమోదు కీలకమని, నమోదు సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఇంచార్జ్ సంపత్ రావు తో కలిసి జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, గ్రామ కార్యదర్శులకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వెళ్లి ఇంటి స్థలాన్ని పరిశీలించి ధ్రువీకరణ పత్రాలను, లబ్ధిదారుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వివరాలను సేకరించాలని సూచించారు. లబ్ధిదారులు ఇండ్ల వద్ద లేని పక్షంలో వలస వెళ్లిన వారికి సెల్ ఫోన్ ద్వారా వివరాలను సేకరించాలని, వివరాల సేకరణను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన గడువు లోగా వివరాలను సేకరించాలని, ఎలాంటి తప్పులు లేకుండా పూర్తిచేయాలని అన్నారు. సేకరించిన వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని, ఆన్లైన్లో నమోదు చేసే సమయం లో ఎలాంటి సమస్య తలెత్తిన సంబంధిత ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. గ్రామాలలో చేపట్టిన వివరాల సేకరణ పూర్తి సమాచారాన్ని ఎప్పటికి అప్పుడు జిల్లా అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామ కార్యదర్శులు ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ లో నిలిచిన బీఎస్ఎన్ఎల్ సేవలు

%-% నిజామాబాద్ లో నిలిచిన బీఎస్ఎన్ఎల్ సేవలు సర్వర్ - సమస్యతో నిలిచిన ఇంటర్నెట్, ఫోన్ సేవలు ఆఫీస్ కి వచ్చి ఆవేదన వ్యక్తం చేస్తున్న వినియోగదారులు..

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 07నిజామాబాద్ లో బిఎస్ఎన్ఎల్ సేవలు శనివారం మధ్యాహ్నం నుండి నిలిచిపోయాయి. సర్వర్, నెట్వర్క్ సమస్యలతో ఇంటర్నెట్ సేవలతో పాటు ఫోన్ మాట్లాడే పరిస్థితి లేకుండా కలవకుండా ఇన్కమింగ్ అవుట్ గోయింగ్ సేవలు లేకుండా సమస్య ఏర్పడింది. దీంతో బిఎస్ఎన్ఎల్ ను ఉపయోగించిన వినియోగదారులకు మధ్యాహ్నం నుండి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంతమంది స్థానికంగా ఉన్న బిఎస్ఎన్ఎల్ ఆఫీసులకు వెళ్లగా మరి కొంతమంది నిజామాబాద్ ప్రధాన బిఎస్ఎన్ఎల్ కార్యాలయం గాంధీ చౌక్ కి వెళ్లారు. అక్కడున్న సిబ్బందిని ప్రజలు అడగగా సరైన సమాధానం చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ అర్ధగంట పాటు వాగ్వాదానికి దిగారు. ఫోన్లు కలవక మేము ఇబ్బందులు పడుతుంటే మీరు ఏం చేస్తున్నారని సంబంధిత అధికారులను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అయితే అక్కడికి వచ్చిన బాధితులను అడగగా సుమారు మధ్యాహ్నం 12 గంటల 40 నిమిషాల తర్వాత నెట్వర్క్ సమస్య రావడంతో ఫోన్లు కలవడం లేదని వినియోగదారులు తెలిపారు. ఈ విషయమై సంబంధిత బిఎస్ఎన్ఎల్ అధికారులను సంప్రదించగా%%



%వైర్లు కట్ అవడం తో సమస్య..డిచ్పల్లి నుండి సదాశివ్ నగర్ వరకు జరుగుతున్న మిషన్ భగీరథ పైప్ లైన్ పనులలో భాగంగా డిస్పల్లి లో బిఎస్ఎన్ఎల్ వైర్ కట్టడం జరిగిందని, అలాగే బోధన్ టు మెదక్ వరకు జరిగే మిషన్ భగీరథ పనులలో భాగంగా వర్ణివద్ద అలాగే బాన్సువాడ వద్ద బిఎస్ఎన్ఎల్ వైర్లు కట్ అవ్వడంతో సుమారు రెండు గంటలపాటు బిఎస్ఎన్ఎల్ సేవలు నిలిచిపోయాయని సంబంధిత బిఎస్ఎన్ఎల్ అధికారులు సిబ్బంది తెలుపుతున్నారు. ఏదేమైనాప్పటికీ సాయంత్రం ఐదు గంటల లోపు పనులు పూర్తయి యధావిధిగా బిఎస్ఎన్ఎల్ సేవలు ప్రారంభమవుతాయని అధికారులు తెలియజేశారు.

## నిరాహారదీక్షనురెండవరోజుప్రారంభించిన ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్,

ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్మ సమాజ్ పార్టీ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక దిశంబర్ 7,(ములుగు జిల్లా ప్రతినిధి )ములుగు జిల్లా కేంద్రం లో నిరాహార దీక్షలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజు ఆదేశానుసారంగా జిల్లా కేంద్రంలో ప్రధాన సమస్యలపై దీక్షలు కొనసాగించడం చాలా గర్వించదగ్గ విషయమని ముంజల అన్నారు కనీసం మనిషి ఉండడానికి సొంత ఇల్లు నీటి సౌకర్యం విద్య వైద్య సామాన్య ప్రజలకు అందుబాటులోకి ఉండాలని ఆయన అన్నారు కుటుంబానికి ఒక ఎకరంభూమి కేటాయించాలని నీటి సౌకర్యం కల్పించాలని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించాలని ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ముంజల అన్నారు ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మనోహర్ రాజ్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు,

## షాద్నగర్ ఎమ్మెల్యే పై మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7:మాచారెడ్డి మండలంలోని శ్రీ పద్మనాయక వెల్మ సంఘం సభ్యులు షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య పై మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగాశ్రీ పద్మనాయక వెలమ సంఘం సభ్యులు మాట్లాడుతూ ( శుక్రవారం ) రోజున వెలమ సామాజిక వర్గం మీద అనుచిత పదజాలంతో దూషించిన షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య పైన కఠిన చర్యలు తీసుకోవాలని మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, వేల్పుగొండ, ఘనపూర్ (ఎం) ఎల్లంపేట, వెలమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## నాగన్న మెట్ల బావిని సందర్శించిన మంత్రి జూపల్లి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7:లింగంపేటలోని పురాతన నాగన్న మెట్ల బావిని పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే మదనమోహన్ రావు, ఎంపీ సురేష్ శెట్కర్, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు. ప్రాచీన కట్టడాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి జూపల్లి అన్నారు. ఈ మెట్ల బావి కళా నైపుణ్యం అబ్బురపరుస్తుందని, నాగన్న మెట్ల బావిని మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని అన్నారు



## చంద్రుగొండ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా యాకూబ్ పాషా.

చంద్రుగొండ మండలం డిసెంబర్ 07 ( తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రగొండ మండల కేంద్రంలోని కొత్తగూడెం ఆటో స్టాండ్ యూనియన్ అధ్యక్షుడిగా యాకూబ్ పాషా ఎన్నికయ్యారు. శనివారం స్థానికంగా నిర్వహించిన ఆటోవాలా సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్రుగొండ నుండి కొత్తగూడెం అడ్డ ఆటో యూనియన్ బాడీ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికయింది.ప్రెసిడెంట్ గా షేక్.యాకుబ్ పాషాచంద్రుగొండ),వైస్ ప్రెసిడెంట్ గా సయ్యద్.యాకుబ్ పాషా (తిప్పన పల్లి ),క్యాషియర్ గషక్.చోటు,ప్రధానకార్యదర్శిగాజీ.నాగరాజు,సహాయకార్యదర్శిగాజీ. లక్ష్మినారాయణ,షేక్.ఖలీల్.గౌరవఅధ్యక్షులు గా జీ.రాధాకృష్ణ ,



## ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన భరతనాట్యం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 7 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం గీత రెడ్డి శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, అలరిపు, మూషిక వాహన, ముద్దుగారే యశోద, నటేశ కౌతం, భైరవి శతకం, ఆనంద నర్తన గణపతిమ్, భో శంభో, కాళీ కౌత్వం, నాగ స్తుతి, గజాననయుతం, త్రిమాత కౌత్వం, చక్కని తల్లికి మొదలైన అంశాలను అనేక రెడ్డి, ఇషితా, శ్రీలక్ష్మి, శ్రీలత, ఆమోద, రిత్విజ, వంశ శ్లోక, సాన్విక, నక్షత్ర, అదితి, గాయత్రీ, ప్రవస్తి కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

## పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం. ఫిజికల్ గా ఫిట్ ఉన్నప్పుడే ఎలాంటి విధులనైన సమర్ధవంతంగా చేయగలం





### -ప్రజలలో పోలీసు ఇమేజ్ పెంచే విధంగా విధులు నిర్వహించాలి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్

సంగారెడ్డి జిల్లా బ్యూరో డిసెంబర్. 07 తెలంగాణ పత్రిక ఈ రోజు శనివారం తేది: 07.12.2024 నాడు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్ నందు నూతనంగా నియమించబడిన ఎ.ఆర్ మరియు సివిల్ కానిస్టేబుల్స్ కు ఫిజికల్ ఫిట్నెస్/ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పరేడ్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్ పేర్కొన్నారు. 9 నెలల ట్రైనింగ్ అనంతరం పూర్తి స్థాయిలో ఫిట్ గా ఉన్న మీరు ఈ ఫిట్నెస్ ను కాపాడుకోవాలని సూచించారు. శారీరకంగా, మానసికంగా ఫిట్ గా ఉన్నప్పుడే ఎలాంటి విపత్కర పరిస్థితులలోనైనా విధులను సమర్ధవంతంగా నిర్వర్తించగలం అని అన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, ఆపదలో స్టేషన్ కు వచ్చిన వారికి మీ మాటతీరు వారిలో ఒక భరోసాను కల్పించాలని అన్నారు. మీ యొక్క ప్రవర్తన.. ప్రజలలో పోలీస్ యొక్క ఇమేజ్ పెంచే విధంగా ఉండాలని, ప్రతి పనిని పూర్తి నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. వీక్లీ ప్రతిపాదికన నిర్వహిస్తున్న ట్రైనింగ్ కార్యక్రమంలో పోలీస్ శాఖ పని తీరు, వివిధ సెక్షన్స్, వర్టికల్స్ మరియు నూతన చట్టాల గురించి వివరించడం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు అన్ని విభాగాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రోజు నిర్వహించే విధులను డైరీలో రాయని సూచించారు. అన్ని రకాల విధుల గురించి అవగాహన కలిగి ఎలాంటి విధులనైనా సమర్ధవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ నందు సీనియర్స్ తో మరియు అధికారులతో మర్యాదగా నడుచుకోవాలని, అధికారులు చెప్పిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరు కూడా తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ హెడ్ క్వార్టర్స్ నందు నివాసం ఉండాలని 24ఌ7 అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఇతర దూర ప్రాంతాల నుండి ప్రయాణాలు ప్రమాదలకు దారితీసే అవకాశం ఉందని పోలీస్ స్టేషన్ హెడ్ క్వార్టర్స్ నందు నివాసం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, యస్.బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, ఆర్.ఐ.లు రామ రావ్, మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ ఇన్స్పెక్టర్స్, ప్లటూన్ ఇంచార్జ్ లు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అకాల వర్షాల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-07 (తెలంగాణ పత్రిక): మూడు రోజుల పాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ అందించే సమాచారం ప్రకారం 3 రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద, కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడ వాహనాల కోరత ఉండవద్దని కలెక్టర్ అధికారులకు సూచించారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగరేణి యాజమాన్యం జీవో నెంబర్ 22 ను వెంటనే అమలు చేయాలి

### -కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 7 తెలంగాణ పత్రిక కొత్తగూడెం : కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు శ్రీ ఇంక్లైన్ సివిల్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. రాసూరి శంకర్ అధ్యక్షులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం 22 జీవో అమలు చేయుటకు యాజమాన్యం సుముఖంగా ఉన్న, రాష్ట్ర ప్రభుత్వం కానీ, గుర్తింపు సంఘం ఏఐటియుసి యూనియన్ చొరవ తీసుకోకపోవడం దురదృష్టకరం. 28.11.2024 నాడు యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ మీటింగ్ లో గుర్తింపు సంఘం మరియు బెల్లంపల్లిలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెరుగుదల గురించి ఒక మాట కూడా మాట్లాడకపోవడం విచారకరమని అన్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల లేకపోతే మనుగడే లేదు.వెంటనే వారికి 22 జీవోను అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ ఆన్లైన్ కొరకు మాస్టర్ డేటాను యాజమాన్యం సీఎం పిఎఫ్ ఆఫీసుకు పంపాలని, సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు అనేక సమస్యలు ఉన్నాయి వారి సమస్యల పరిష్కారం కోసం కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమ అధికారిని ( కాంట్రాక్ట్ వర్కర్స్ వెల్ఫేర్ వింగ్) నియమించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్నవారు బడిపల్లి కరుణాకర్ ప్రధాన కార్యదర్శి ,సాజిత్ పాషా కార్యదర్శి, అనిల్ కోశాధికారి మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మిస్తా రైతు కష్టాలు తీర్చుతా : జారే



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 7 తెలంగాణ పత్రిక వాగుకు వంతెన లేక ఎన్నో దశాబ్దాల కాలం నుండి రాజపురం,మర్రిగూడెం గ్రామరైతులుఎదురుచూస్తున్నారు.గతంలో అనేక సార్లు రైతులు ఎంతో మంది ప్రజాప్రతినిధులకు వంతెన బాధలను చెప్పిన పట్టించుకున్నవారే లేరు గత పది రోజులు క్రితం నర్సాపురం పంచాయితీ కార్యదర్శి ద్విచక్ర వాహనంపై జారి పడటం గతంలో వర్షాకాలం సీజన్ లో ఎగువ ప్రాంతం నుండి వచ్చిన వరదకు ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోవడం జరగడం గత పది రోజులు నుండి వాగు దారి అంత గంటలు పడి మహిళలు ద్విచక్ర వాహన దారులు అనేక ప్రయాణ కష్టాలు ఎదుర్కొనడటంతో రాజపురం గ్రామ ప్రజలు శనివారం అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ నీ నేరుగా వాగు దగ్గరకు తీసుకుపోవడంతో వాగును చూసిన జారే వెంటనే రైతులు,ఇరు గ్రామాల ప్రజలు ప్రయాణ కష్టాలు ఎదుర్కుంటున్నారు అని సంబంధిత అధికారులుకు వాగు దగ్గర నుండే చరవాణీలో సోమవారం నాటికి వంతెన ఖర్చు అంచనా వేసి వంతనే మంజూరు చేవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా రాజపురం గ్రామ రైతులు జారే ఆదినారాయణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిషేక్పాషా,భీమిరెడ్డివెంకటరామిరెడ్డి,శ్రీనివాసరెడ్డి,రాము,గణ పతి రెడ్డి,ప్రసాద్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ పొందిన బోదనపు నటరాజ్



డిసెంబర్7(తెలంగాణ పత్రిక):రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజ్ కు హర్యానా రాష్ట్రానికి చెందిన ఎం.బి.ఆర్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ సతీష్ కుమార్, సినీ యాక్టర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ మనోజ్ కుమార్ భాగ్య, సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ పూనం గోయల్, సెనెట్ మెంబర్ డాక్టర్ గణగళ్ల విజయ్ కుమార్ గారి చేతులమీదుగా అందజేశారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నటరాజ్ విద్యతో పాటు కళారంగంలో విశిష్ట కృషి సల్పినందుకు ఈ డాక్టరేట్ ను అందించడం జరిగింది. చిన్నతనం నుండే పాటలంటే మక్కువతో, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, గురువుల దీవెనలతో, విద్యలోనూ ఎం.ఎస్.సి.జంతు శాస్త్రం,ఎం.ఏ. తెలుగు,ఎం.ఏ.సమాజ శాస్త్రం, బి.ఇడి.,ఎం.ఇడి.,ఆహారం మరియు పోషణ కోర్సులు పూర్తి చేసి ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తూ,అటు కళలోను,ఇటు కులవృత్తిలోనూ ఆరితేరాడు. నటరాజ్ కళారంగంలో జానపద గేయాలు సామాజిక చైతన్య గీతాలు,ఉద్యమ గీతాలు రాస్తూ రచయితగా,పాటలు ఆలపిస్తూ గాయకుడిగా,లఘు చిత్రాలలో నటిస్తూ నటుడిగా,కళాశాలలో ఉపన్యాసకులుగా,వృత్తి కళాకారునిగా,చిత్రకారునిగా,బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించిన నటరాజ్ కు ఈ అరుదైన గౌరవం లభించింది. డాక్టరేట్ అందుకున్న నటరాజ్ తన జీవితంలో మరెన్నో పురస్కారాలను అందుకోవాలని ౧, గురువులు,ఉపన్యాసకులు,మేధావులు,గ్రామప్రజలుఆకాంక్షిస్తూ,అభిన ందనలు తెలియజేశారు

## నష్టపోయిన రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.



చంద్రుగొండ మండలం డిసెంబర్ 07 (తెలంగాణ పత్రిక). చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలోని మిర్చి తోటలో ఈర్ష స్వభావంతో కలుపు మందు స్ప్రే చేయడం వలన సుమారుగా 10 లక్షల రూపాయలు నష్టపోయాన రైతు కుటుంబం ఇమ్మడి శ్రీను, లక్ష్మి లను ప్రభుత్వం ఆదుకోవాలని మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని పోలీస్ శాఖ కఠినంగా శిక్షించి, మరొక రైతుకి ఇలా జరగకుండా ప్రభుత్వం, అధికారులు బాధ్యత తీసుకొవలని కోరారు . అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, స్థానిక మంత్రులు, చొరవ చూపి పేదరైతుని ఆదుకొని న్యాయం చేయాలని మండల టిఆర్ఎస్ పార్టీ మరియు స్థానిక రైతులు కలిసి విజ్ఞప్తి చేశారు .మరియు చంద్రుగొండ మండల రైతు సంఘం నాయకులు అందరూ కలిసి స్థానిక ఎమ్మెల్యే ద్వారా జిల్లా మంత్రులు లను కలిసి రైతుకు న్యాయం చేయడానికి కృషి చేస్తామని రైతుకు హామీ ఇచ్చి మనో ధైర్యాన్ని నింపినారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మాజీ జడ్పిటిసి వెంకటరెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధారా బాబు, గుప్పెన సహకార సంఘం వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ,మాజీ సహకార సంఘం అధ్యక్షులు మేడ మోహనరావు, బిఆర్ఎస్ నాయకులు కుంచపు కన్నయ్య, మల్లెం వెంకటేశ్వర్లు స్థానిక రైతులు గాలం రవి ఇనుముల స్వామి ఇమ్మడి జగన్ రామరావు , జవ్వాజి నరసింహరావు కుశల నరేష్,భూక్యా రంగా, పెండ్యాల సైదులు, మద్దిరాల చిన్న పిచ్చయ్య, మెంతుల ముత్తయ్య, రామకృష్ణ,వేముల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయం వద్ద ఉద్రిక్తత



వేములవాడ, డిసెంబర్ 07తెలంగాణ దినపత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. ఆలయం ఈఓ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆలయ సిబ్బంది 48 కోడెలను అక్రమంగా విక్రయించారని వారు ఆరోపించారు. ఆలయ గోశాల కోడెలను పక్కదారి పట్టిస్తూ అక్రమ రవాణా చేస్తున్నారని మండిపడ్డారు.

## వేములవాడలో భారీ వర్షం...



వేములవాడ, డిసెంబర్ 07తెలంగాణ దినపత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై దర్శనమిచ్చింది. ఒక్కసారిగా వర్షం ప్రారంభం కావడంతో.. వేములవాడ రాజన్న ఆలయ భక్తులతో పాటు ప్రయాణికులు ఎక్కడికక్కడ నిలిచిపోయారు. గత రెండు రోజులుగా వర్షాకాలం వాతావరణం తలపిస్తోంది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్..

డిసెంబర్ 7(తెలంగాణ పత్రిక):మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యలయంలో మల్లాపూర్ మండలానికి సంబంధించిన 39,45,500 ముప్పై తొమ్మిది లక్షల నలపై ఐదువేల ఐదు వందల రూపాయల విలువ గల 93 సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

## ప్రజా పాలన విజయోత్సవాలపైన తెలంగాణ సారధి కళాకారుల కళా యాత్ర ప్రదర్శనలు..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి.డిసెంబర్07
మోర్తాడ్.మండలంలో పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమం.జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ,సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో .తెలంగాణా సాంస్కృతిక సారథి బృందం.. ప్రజా పాలన కళా యాత్ర బృందం. మరియు ప్రజా ప్రధినిథులు.మహిళ సంఘాలు, ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కళాకారులు ఆరు గ్యారంటీల పైన పాటల ద్వారా ప్రజలను గ్రామ గ్రామానా తిరుగుతూ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్నారు..ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను ప్రజలు వినియోగించు కోవాలని సారధి కళాకారులు కోరారు..ఈ కార్యక్రమంలో... క్రాంతి కుమార్.రాంపూర్ సాయి. సాయి లవోల.రాజు ఆకట్టుకుంటున్నారు

## గ్రీన్ ఇండియా చాలెంజ్...



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 07)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో పర్యావరణ పరిరక్షణ కోసం పరిపడే పకృతి ప్రేమికులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త మా ప్రియతమ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్, పుట్టినరోజు సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకేల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల భాస్కర్ రెడ్డి, గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, ఐరెడ్డి మల్లారెడ్డి, ముద్దం రవి, భీమీనాతుని రమేష్, మాజీ సర్పంచ్ చిందం రమేష్, వర్ధవెల్లి మాజీ సర్పంచ్ అరేపల్లి రాజు,కట్ట లింగయ్య, అమ్మద్ హుస్సేన్, రాజు,జగన్, మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని మొక్కలు నాటి కేక్ కటింగ్ చేయడం జరిగింది..

# చదువుతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యతు- జిల్లా కలెక్టర్ రాహుల్







మెదక్ జిల్లా ప్రతినిధిని డిసెంబర్ 07: తెలంగాణ పత్రిక:నారాయణఖేడ్ నియోజకవర్గం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలో శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విస్తృతంగా పర్యటించి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్టాక్ రిజిస్టర్లను, వంట గదిలోని కూరగాయలు, ఆకుకూరలు, వంట సరుకులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, వండే పదార్థాలలో సరుకుల పరిమాణాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలని సిబ్బంది కి సూచించారు. ప్రతిరోజూ విద్యార్థులకు మెనూ ప్రకారం, సమయానుగుణంగా రుచికరమైన భోజనం అందించాలని, ఎక్కువ కాలం వరకు నిల్వ చేయకుండా, నాసిరకం లేకుండా సరిచూసుకోవాలని, వంట గది, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సిబ్బందిని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. తమ విధుల పట్ల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. అలాగే విద్యార్థుల విద్యాబోధన నైపుణ్యాలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా పదవ తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వారి ప్రతిభా సామర్థ్యాలను పరీక్షించి, విద్యకు ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తోందని, తదనుగుణంగా విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని, పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పర్యవేక్షణలో తహసీల్దార్ గ్రేసీ బాయ్, ఎంపీడీవో రఫిక్, ఎంఈవో వెంకటేశం, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా అనిల్ కుమార్ ఎన్నిక



బోయినిపల్లి (తెలంగాణ పత్రిక, డిసెంబర్,07)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన ఏనుగుల అనిల్ కుమార్, పోటీ చేసి విజయం సాధించి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్, మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటు వేసి నా గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అనిల్ కుమార్, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, సహాయ సహకారాలతో మండల యువత అన్ని రంగాల్లో రాణించేందుకు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**-మొదటి ఫేజులో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు**

**-రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇండ్లు మంజూరి -వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, -పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.**

**-పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి.**

**-క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**





మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07: తెలంగాణ పత్రిక:మొబైల్ యాప్ సర్వే విధానంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మొదటి ఫేజులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు చేశామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇండ్లు మంజూరి మొబైల్ యాప్.వర్చువల్ గా ప్రారంభించినట్లు దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. అనంతరం ఈసందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పారదర్శకత జవాబుదారి తనంతో ఇండ్ల నిర్మిస్తామన్నారు. పేదవారి కలలు నిజం చేసేందుకే ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తు%శీ%దన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట (ఏ )మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో సజావుగా నమోదు చేయాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై శనివారం అన్ని మండలాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఇదివరకు తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో చోటుచేసుకున్న పరిణామాల గురించి ఈ సందర్భంగా ఉటంకించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, తహసిల్దార్ గ్రేసీబాయి, ఎంఈఓ వెంకటేశం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ టాస్క్‌ఫోర్స్ సీఐకి ఆటో ఢీ-కొని తీవ్ర గాయాలు




నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 07 నిజామాబాద్ నగరంలో టాస్క్‌ఫోర్స్ సీఐ అంజయ్య ప్రమాదానికి గురయ్యారు. శనివారం ఆయన మార్నింగ్ వాక్‌కు వెళ్తుండగా.. బోర్గాం(పి) కమాన్ సమీపంలో వెనుక నుంచి ఆటో వచ్చి ఆటో ఢీకొట్టింది. దీంతో ఆయన తలకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



డిసెంబర్ 7(తెలంగాణ పత్రిక):మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యలయంలో మల్లాపూర్ మండలానికి సంబంధించిన 39,45,500 ముప్పై తొమ్మిది లక్షల నలపై ఐదువేల ఐదు వందల రూపాయల విలువ గల 93 సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

# క్షయ వ్యాధిని పారద్రోలేందుకు100 రోజుల కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 07 అంబులెన్స్ తో పాటు మొబైల్ ఎక్సరే మిషన్ ను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి 2025 మార్చి, 24 నాటికి క్షయ వ్యాధిని దేశం నుండి పారద్రోలడనికి భారత ఆరోగ్య శాఖ చేపట్టిన 100 రోజుల కార్యక్రమం శనివారం ఐ .డి ఒ.సి. సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ స్థానిక శాసన సభ్యులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అంబులెన్స్ తో పాటు మొబైల్ ఎక్సరే మిషన్, తెమడ పరీక్షలు చేసే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలక్టర్ మాట్లాడుతూ దేశంలోని 700 పైచిలుకు జిల్లాలు ఉండగా అందులో కేంద్ర ఆరోగ్య శాఖ 200 జిల్లాలను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాలుగా గుర్తించిందని, అందులో వనపర్తి జిల్లాలో పరీక్షలు లక్ష్యం మేరకు చేయనందువల్ల భారత వైద్య ఆరోగ్య శాఖ వనపర్తి జిల్లాను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాగా గుర్తించిందన్నారు. నిక్షయ్ కార్యక్రమంలో భాగంగా 2025 మార్చి, 24 నాటికి దేశంలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా పారద్రోలడనికి వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని , ఈ కార్యక్రమం డిసెంబర్ 7 నుండి ప్రారంభం అయినట్లు తెలియజేశారు. ఆశా వర్కర్లు,ఏ.ఎన్.యం లు మనసు పెట్టి పనిచేస్తే జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చవచ్చు అన్నారు. ఈరోజు నుండి జిల్లాలో ఉన్న ప్రతి ఒక క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్యం చేయాల్సి ఉంటుందన్నారు. ఆశా, ఏ ఎన్.యం లు ఇంటింటికి తిరిగి కుటుంబంలో ఎవరికైనా 2 వారాలకు పైగా తెమడతో కూడిన దగ్గు రావడం,జ్వరం,నీరసం, అకస్మాత్తుగా బరువు తగ్గడం, పొగ త్రాగే వారిని, తరచూ మద్యపానం చేసేవారిని గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ వైద్య పరీక్షల కొరకు జిల్లాలో ఒక మొబైల్ ఎక్సరే మిషన్ కొనుగోలు చేసి ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే మరో కొత్త ఎక్సరే మిషన్ రాబోతున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధి పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే వైద్యం ప్రారంభించాలని సూచించారు. వనపర్తి జిల్లాలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు వైద్య సిబ్బంది మనుసు పెట్టి కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో జిల్లా వైద్య సిబ్బంది చాలా బాగా పనిచేశారని, అదే స్ఫూర్తి తో మనుసు పెట్టీ జిల్లాలో క్షయ వ్యాధి పూర్తిగా లేకుండా చేయాలని సూచించారు. వైద్య సిబ్బందికి అవసరమైన నిధులు, సహాయ సహకారాలు చేసే బాధ్యత తాను తీసుకుంటాననీ జిల్లా ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచే బాధ్యతను వైద్య సిబ్బంది తీసుకోవాలని అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వెంటనే వైద్యం ప్రారంభించాలని వారు త్వరగా బాగు కావడానికి పౌష్టికాహారం అవసరం ఉంటుందని అందుకు ప్రతి నెల కేంద్ర ప్రభుత్వం ద్వారా 1000 రూపాయలు ఇస్తుందని, తనవంతుగా ఒక్కొక్కరికి నెలకు 3 కి బియ్యం, 30 గుడ్లు, ఒక కిలో మంచి నూనె, ఒక కిలో పప్పు (6)నెలల పాటు అందిస్తానని హామి ఇచ్చారు. జిల్లా కు మెడికల్ స్టోర్ సైతం వచ్చిందని, రూ. 20 లక్షల వ్యయంతో మరో మొబైల్ ఎక్సరే మిషన్ రాబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎ శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ పి. మహేష్ , క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డా.సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు,మెడికల్ ఆఫీసర్లు,కౌన్సిలర్ నక్క రాములు, సూపర్వైజర్లు,ఏ.ఎన్.యం లు ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదికి కృతజ్ఞత ర్యాలీ ...



డిసెంబర్7(తెలంగాణ పత్రిక):జగిత్యాల కు జవహర్ నవోదయ స్కూల్ ప్రకటించిన ప్రధాని. నిజామాబాద్ జిల్లాకి మరియు జగిత్యాల్ జిల్లా కు జవహర్ నవోదయ స్కూల్ ప్రకటించిన సందర్భంగా జగిత్యాల్ నియోజకవర్గం రాయికల్ పట్టణంలోని స్థానిక అంగడి బజార్లో లో రాయికల్ పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మరియు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి వారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ %ణతీ%.బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు మరియు కల్లెడ ధర్మపురి, రాయికల్ మండల అధ్యక్షులు మరియు పట్టణ మరియు మండల పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.